TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక

మంగళవారం జనవరి 20, 2026 | సంపుటి :01 | సంచిక :05 | రంగారెడ్డి | గున్నాల లావణ్య | పేజీలు -12 | వెల-5

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,




## మేడారంలో గద్దెల పునఃప్రారంభం

### కటుఉంబంతో కలసి పాల్గొన్న సిఎం రేవంత్



ములుగు,జనవరి19(ఆర్ఎన్ఎ): మేడారంలో గద్దెలు, ఆలయ ప్రాంగణాన్ని సీఎం రేవంత్‌రెడ్డి పునఃప్రారంభించారు. అనంతరం తన కుటుంబంతో కలిసి వనదేవతలు సమ్మక్క, సారలమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మనవడితో కలిసి నిలువెత్తు బంగారాన్ని సీఎం సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా గద్దెల ప్రాంగణంలో పైలాన్‌ను రేవంత్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు కోమటిరెడ్డి, సీతక్క, కొండా సురేఖ, వరంగల్ మేయర్ సుధారాణి ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సిఎం మేడారం రాక సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## భారత్‌కు యూఏఈ అధ్యక్షుడు..

### స్వయంగా స్వాగతం పలికిన మోదీ



- **ఘన స్వాగతం:** యూఏఈ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ ఢిల్లీ పర్యటనకు రాగా, ప్రధాని మోదీ స్వయంగా విమానాశ్రయానికి వెళ్లి ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు.
- **స్వల్పకాలిక పర్యటన:** విదేశాంగ శాఖ సమాచారం ప్రకారం, అల్ నహ్యాన్ ఢిల్లీలో కేవలం రెండు గంటలు మాత్రమే గడపనున్నారు.
- **చర్చాంశాలు:** ఇరు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ మరియు ఇంధన రంగాల్లో పరస్పర సహకారంపై నేతలు చర్చలు జరపనున్నారు.
- **వ్యూహాత్మక ప్రాధాన్యత:** పశ్చిమ ఆసియాలో (ఇరాన్-అమెరికా ఉద్రిక్తతలు, గాజా సంక్షభం, యెమెన్ అంశం) అస్థిర పరిస్థితులు నెలకొన్న వేళ ఈ పర్యటన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.

ఢిల్లీ: యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ భారత్ పర్యటనకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు ప్రధాని మోదీ స్వయంగా స్వాగతం పలికారు. కరచాలనం చేసి, ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ఇద్దరూ ఒకే కారులో ప్రయాణించారు. అయితే, విదేశాంగ శాఖ ఇచ్చిన సమాచారం ప్రకారం.. అల్ నహ్యాన్ కేవలం రెండు గంటలే ఢిల్లీలో ఉండనున్నట్లు తెలుస్తోంది.

"సోదరుడు, యూఏఈ అధ్యక్షుడు అల్ నహ్యాన్‌కు స్వాగతం పలికేందుకు విమానాశ్రయానికి వెళ్లాను. ఇరుదేశాల మధ్య స్నేహానికి ఆయన ఇస్తున్న ప్రాధాన్యాన్ని ఈ పర్యటన చాటుతోంది" అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. పేజి 2లో

## సిరిసిల్ల పవర్‌లూమ్‌పై కేంద్రం వివక్ష

- పదేళ్లుగా కోరుతున్నా పట్టించుకోని కేంద్రం
- 8మంది ఎంపిలు ఉన్నా అన్యాయమే
- కేంద్రమంత్రులకు అనేక లేఖలు రాసినా శూన్యం
- మరోమారు కేంద్రమంత్రి గిరిరాజ్‌కు కెటిఆర్ లేఖ



సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరు విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్దేశపూర్వక జాప్యం , వివక్షాపూరిత వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కె. తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ రాశారు. సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు డిమాండ్ నిన్న మొన్నటిది కాదని, పేజి 2లో ▶

## జ్యూరిక్‌లో మంత్రి నారా లోకేశ్‌కు ప్రవాసాంధ్రుల ఘనస్వాగతం




2లో

## ఏడాదిన్నరలో రూ.23.5లక్షల కోట్ల పెట్టుబడులొచ్చాయి: లోకేశ



జ్యూరిక్: తెలుగువారు అన్ని రంగాల్లో నంబర్‌వన్‌గా ఉండాలని ఏపీ మంత్రి లోకేశ్ ఆకాంక్షంచారు. స్విట్జర్లాండ్‌లో పర్యటిస్తున్న ఆయన జ్యూరిక్‌లో తెలుగు డయాస్పోరాతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడారు. "సముద్రాలు దాటి వచ్చినా మన సంప్రదాయాలు కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమానికి 20 దేశాల నుంచి ప్రతినిధులు వచ్చారు. ఈ సమావేశం కూటమి ప్రభుత్వానికి అదృష్టం లాంటిది. ఏడాదిన్నరలో ఏపీకి రూ.23.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. వీటి ద్వారా 16 లక్షల మంది యువతకు ఉద్యోగాలు వస్తాయి. అభివృద్ధి, ఐటీ, క్వాంటమ్ అంటూ ఏపీని సీఎం చంద్రబాబు ముందుకు నడిపిస్తున్నారు" అని లోకేశ్ అన్నారు.

## భారత్ కోకింగ్ కోల్ బంపర్ లిస్టింగ్..

## ఇన్వెస్టర్లకు డబుల్ బొనాంజా




- **బంపర్ లిస్టింగ్:** ఐపీఓ (xగూ) ఇష్యూ ధర రూ. 23 కాగా, స్టాక్ మార్కెట్‌లో దాదాపు 96.5% ప్రీమియంతో (సుమారు రూ. 45 వద్ద) లిస్ట్ అయ్యింది.
- **రెట్టింపు లాభం:** షేర్లు అలాట్ అయిన ఇన్వెస్టర్లకు మొదటి రోజే దాదాపు రెట్టింపు లాభం లభించింది.

ఢిల్లీ: ప్రభుత్వరంగ సంస్థ కోల్ ఇండియా అనుబంధ సంస్థ భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ స్టాక్ మార్కెట్‌లోకి బంపర్ ఎంట్రీ ఇచ్చింది. ఇష్యూ ధర రూ.23 కాగా.. 96.5 శాతం ప్రీమియంతో లిస్టయ్యింది. బీఎస్ఈలో 96.56 శాతం ప్రీమియంతో రూ.45.21 వద్ద లిస్ట్ కాగా.. ఎన్ఎస్ఈలో 95.65 శాతం ప్రీమియంతో రూ.45 వద్ద లిస్టింగ్‌కు వచ్చింది. అంటే ఐపీఓలో షేర్లు అలాట్ అయినవారు దాదాపు రెట్టింపు ప్రతిఫలం పొందారన్నమాట. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.19,456.965 కోట్లుగా తేలింది.

భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ రూ.1,071 కోట్ల ఐపీఓలో భాగంగా ధరల శ్రేణిని రూ.21-23గా కంపెనీ నిర్ణయించింది. 2026లో మెయిన్‌బోర్డు కేటగిరీలో ఐపీఓకు వచ్చిన తొలి కంపెనీ కాగా.. ఆరంభమైన కొన్ని నిమిషాల్లోనే పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. చివరిరోజు నాటికి రూ.1.17 లక్షల కోట్ల విలువైన బిడ్లు దాఖలయ్యాయి. మొత్తంగా 146.81 రెట్ల స్పందన అందుకుంది. పేజి 2లో

## డ్రైవర్‌కు ఫిట్స్.. ఆర్టీసీ బస్సు బోల్తా



గరివిడి: విజయనగరం జిల్లా గరివిడి మండలం అప్పన్నవలస వద్ద సోమవారం ఓ ఆర్టీసీ బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. రాజాం నుంచి పల్లెవెలుగు బస్సు విజయనగరం వస్తోంది. ఈ క్రమంలో డ్రైవర్‌కు ఫిట్స్ రావడంతో బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న పొలాల్లోకి వెళ్లి బోల్తా పడింది.

ఈ ప్రమాదంలో ఏడుగురు ప్రయాణికులకు తీవ్రగాయాలు, మరికొందరికి స్వల్పగాయాలు అయ్యాయి. ప్రమాద సమయంలో బస్సులో డ్రైవరు కండక్టర్‌తో కలిపి 87 మంది ఉన్నారు. డ్రైవర్ అప్పల గురువులు ఇప్పటికీ అపస్మారక స్థితిలో ఉన్నారు. ప్రమాద స్థలాన్ని చీపురుపల్లి డీఎస్పీ రాఘువులు, సీఐ శంకరరావు, గరివిడి ఎస్సై లోకేశ్వరరావులు పరిశీలించారు. క్షతగాత్రులను అంబులెన్స్‌లో చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ప్రియుడితో కలిసి భర్త హత్య.. భార్య సహా ముగ్గురు నిందితులు అరెస్టు



2లో

## ప్రయాణికుల ఫిర్యాదుపై స్పందించిన మంత్రి మండిపల్లి



2లో

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
మంగళవారం జనవరి 20, 2026

# సంపాదకీయం

## జాషువా అడుగుజాడల్లో మధురకవి మల్లవరపు

కవి హృదయానికి అనివార్యంగా అమ్మతనం ఉండాలి. అమ్మ బలవర్ధకమూ జీర్ణయోగ్యమైన ఆహారాన్ని మాత్రమే బిడ్డకు అందించినట్లుగా కవి కూడా సమాజానికి అవసరమైన తాత్త్వికస్ఫూర్తిని పాఠకవిధేయంగా కవిత్వంలో ప్రబోధించాలి. వేమన నుండి గద్దర్ వరకూ అనేకమంది మహాకవులు ఈ కర్తవ్యాన్ని నిర్వర్తించి సాహిత్యానికి సమున్నత విలువనూ విస్తృతినీ సమకూర్చారు. ఇదే ఎరుకతో జాషువా లాంటి కవులు పద్యకవిత్వాన్ని మరోమలుపు తిప్పారు. ఆధునిక తెలుగు సాహిత్యంలో జాషువా మార్గంలో మడమ తిప్పకుండా పయనించిన సాహితీమూర్తుల్లో విశిష్టకవి మల్లవరపు జాన్.

జాన్ పేరు ఈ తరం వచన కవులకు పరిచయం లేకపోవచ్చు. దివాకర్ల వెంకటావధాని, విశ్వనాథ సత్యనారాయణ, ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, కరుణశ్రీ, సినారె, బోయి భీమన్న, కొలకలూరి ఇనాక్, నాగభైరవ కోటేశ్వరరావు, బేతవోలు రామబ్రహ్మం వంటి సుప్రసిద్ధ కవి పండితులకు మాత్రం నులివెచ్చని రాగిముద్ద లాంటి ఆయన పద్యకవిత్వం పరమ ఇష్టం. "తేనెలూరు తెల్గు తీరు గనుంగొన కోర్కె వొడమువారు" మల్లవరపు జాన్ కావ్యాలను పరిశీలించమని తుమ్మల సీతారామమూర్తి రసహృదయులకు పిలుపునిచ్చాడు. "జాన్ పద్యం మాధుర్యగుణ భూయిష్ఠమైన"దని 'అతుకుల బ్రతుకులు' కావ్య పీఠికలో దాశరథి కితాబిచ్చాడు.

'మధురకవి'గా ప్రఖ్యాతిగాంచిన మల్లవరపు జాన్ 1927 జనవరి 22న ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో ఒంగోలు తాలూకా చీమకుర్తిలో దావీదు, రత్నమ్మ దంపతులకు జన్మించాడు. "చెప్పులు కుట్టి జీవనము సేయు కుటుంబము నందు బుట్టి, చిన్నప్పటి నుండి శారద పదార్చన జేసితి" అని ఈ కవి చెప్పుకున్నట్లుగానే-- అనేక ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని, కఠోర కృషితో జ్ఞానార్జన చేసి, ఉద్దండ పండితులను ఢీకొని, ప్రభావశీలమైన పద్యకవిగా జాన్ రాణించాడు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన జాన్ తర్వాత ప్రథమశ్రేణి తెలుగు పండితుడై వందలాదిమంది శిష్యులకు భాషా సాహిత్యాను బోధించి, ఉత్తమ గురువుగా ప్రకాశంజిల్లాలో పేరు గాంచాడు.

ప్రారంభ దశలో ముత్యాల సరాల శైలిలో గేయ కవిత్వం రాశాడు. ఒంగోలులోని శఠగోపనాచార్యుని సహకారంతో సంస్కృతాంధ్ర భాషా సాహిత్యాలను, పంచకావ్యాలను అధ్యయనం చేసి, పద్యకవిత్వం వైపు కలం సారించాడు. పౌరాణిక పద్య నాటకాల ప్రభావంతో క్రైస్తవ ఇతివృత్తం నేపథ్యంలో జాన్ రాసిన 'సాంసన్ డెలీల' (1967) పద్యనాటకం ఆయనకు ఎంతగానో పేరు తెచ్చింది. 'విశ్వప్రకాశం' (1973), 'అతుకుల బ్రతుకులు' (1981), 'కాంతిరేఖలు' (1987), 'సూక్తిశతకం', 'సరసవినోదిని' (1991), 'చిరస్మరణీయులు' (1993), 'భావ విపంచి' (1996), 'పుణ్య పురుషుడు' (2005) వంటి ఖండకావ్యాలతో, కృతులతో మల్లవరపు జాన్ ఆధునిక పద్య కవిత్వంలో సుస్థిరస్థానాన్ని సంపాదించుకున్నాడు. మైసూరు తదితర విశ్వవిద్యాలయాల్లో జాన్ రచనలు పాఠ్య గ్రంథలుగా ఉండటం అరుదైన విషయం. అవిద్య, పేదరికం, మద్యపానం, అధిక జనాభా, కుటుంబ నియంత్రణ, అవినీతి, లంచగొండితనం, వరకట్నం, మహిళాభ్యుదయం, దళితుల సంక్షమం, కులనిర్మూలన, దేశభక్తి లాంటి అంశాలపట్ల ప్రజల్లో సదావగాహన కల్పించడానికి కవిత్వం ద్వారా జాన్ కృషి చేశాడు. అభ్యుదయ కవితా ప్రభంజనం తీరం దాటుతున్న సాహిత్య సందర్భంలో కవిగా రంగప్రవేశం చేసిన మల్లవరపు జాన్, అస్తిత్వ ఉద్యమాలు సాహిత్యాన్ని సుసంపన్నం చేస్తున్న సందర్భంలో కన్ను మూశాడు (2006 ఆగస్ట్ 12).

ఈ నాలుగు దశాబ్దాల్లో సాగిన సామాజిక ఉద్యమాల మౌలిక ఆశయాలను ప్రతిభావంతంగా జాన్ అక్షరబద్ధం చేశాడు. "పనులు జేయకుండ పంచభక్ష్యములను/ తేరగా భుజించి తిరుగువారు/ కష్టజీవి సొమ్ము కాజేయు గజదొంగల"ని అభ్యుదయ కవిలా గర్జించాడు. "సామ్రాజ్యవాదుల సాహచర్యంబున, స్వార్థ జీవనుల హస్తములజిక్కి" మాతృదేశం

విలవిలలాడుతుందని జాతీయోద్యమ కవిలా ఆవేదన చెందాడు. సంప్రదాయ ఛందోబంధోబస్తుల రహదారుల్లో ప్రయాణం చేస్తూనే, ఆధునిక దృష్టితో నిరాడంబరమైన శిల్పచాతుర్యంతో ప్రజాకవిత్వాన్ని సృజించి, జాన్ సమకాలీన పద్యకవులకు ఆదర్శంగా నిలిచాడు

అస్తిత్వ ఉద్యమాల నేపథ్యంతో వెలువడే వర్తమాన సాహిత్యానికి జాన్ కవిత్వం సరికొత్త ఉత్తేజాన్ని అందిస్తుంది. అసమ సమాజ దుర్నీతిని, మతరాజకీయాల పెనుప్రమాదాలను మల్లవరపు జాన్ తీవ్రంగా వ్యతిరేకించాడు. రామ జన్మభూమి, బాబ్రీ మసీదు గొడవల నెత్తురు మడుగుల్లో బ్రతుకు దుంపతెగుతుందని" బాధపడుతూనే "ఓమన్న, ఆమెన్ నన్న, రహీమన్న పదాలు సన్నిహిత తుల్యార్థ/ స్తోమము" లని ('భావ విపంచి') మతసామరస్యాన్ని ప్రబోధించాడు. "హరిపదాల బుట్టి అరుగుదెంచిన గంగ/ పాప జనుల శుద్ధి పరచుచుండ/ అజుని పాదజనితు లస్పృశ్యులెట్లైరి?" అని పౌరాణిక దృష్టితోనే కులవ్యవస్థ కుటిలత్వాన్ని ప్రశ్నించాడు. విష్ణుపాదాల నుండి పుట్టిన గంగ పవిత్రమైనదైతే, బ్రహ్మ పాదాల నుండి జనించినట్లు చెప్పబడుతున్న అతిశూద్రులైన దళితులు అంటరానివారు ఎందుకయ్యారని తర్కబద్ధంగా జాన్ వాదించాడు. "పురుషులతో సమానంగా సర్వకార్యములు నెరపిడి శక్తియుక్తులు నేర్చిన" ఆధునిక స్త్రీలను అణచివేయడం సభ్యసమాజానికి సిగ్గుచేటు అన్నాడు.

పద్యకవుల్లో మృగ్యమైన అంతర్జాతీయ రాజకీయస్పృహ జాన్ కవిత్వంలో దర్శనమిస్తుంది. కువైట్‌ను కబళించిన అమెరికా ఆధిపత్యం, గల్ఫ్ యుద్ధాల దుష్ప్రభావం లాంటి అంశాలను తన పద్యాల్లో అక్షరబద్ధం చేశాడు. అమెరికా యుద్ధోన్మాదాన్ని నిరసిస్తూ "ఒక సద్దాము పట్టగా సకలోర్వీ నాశనముసల్పుట తగునా? ఐక్య రాజ్యపున్ సమితి ప్రపంచ శాంతికై సత్వరయత్నము చేయదేలకో?" అని ఆక్షేపించాడు. "సాకు మోపి గర్వమున 'నిరాకు' ప్రజల/ అసువులను దీయు నమెరికానడ్డగించు/ పరమ ధీరులు లేరా ప్రపంచమందు?" ('పైశాచిక ప్రవృత్తి') అంటూ జాన్ కవి వేసిన సూటి ప్రశ్నలకు నేటికీ ప్రాసంగికత ఉంది. విశ్వమానవాళికి సమతా సందేశాన్నందించిన గౌతమ బుద్ధుని "లోకపరివర్తన దృక్పథమున్న గొప్ప సన్యాసి" అని, "మానవాభ్యుదయద్రష్ట" అని ప్రస్తు తించాడు. అంబేద్కర్ స్ఫూర్తిదాయక ప్రస్థానాన్ని 'భారత రత్న' పద్య ఖండికలో చిత్రించాడు. "జాతి భవిష్యదభీప్సుతుండు" అని రాజ్యాంగ నిర్మాతకు జేజేలు పలికాడు."లలితకళా విలాస విపులార్థ పరిస్ఫుట భక్తిభావనోజ్వలతర కౌముది విభవ సారము"లాంటి సంస్కృత సమాసభూయిష్ట రచనాసంవిధానంతో పద్యాలు రాసినప్పటికీ,

# ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదు

**పోలండ్ విదేశాంగ మంత్రితో భేటీలో జైశంకర్**

**ఉగ్రవాద నిర్మలనకు కలసి పనిచేస్తామని పోలండ్ హామీ**



ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ భారత్ సమర్థించదని, ప్రపంచ దేశాలను కూడా ఇదే కోరుతోందని విదేశాంగ మంత్రి జై శంకర్ స్పష్టం చేశారు. పోలండ్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి అయిన రాడోస్లావ్ సికోర్స్కి బజీలి తో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ దిల్లీలో సమావేశమ య్యారు. ఈసందర్భంగా ఇరుదేశాల మధ్య సంబంధాలపై చర్చలు జరిపారు. కాగా గతేడాది అక్టోబర్‌లో పాక్ పర్యటనకు వెళ్లిన సమయంలో పోలండ్ విదేశాంగ మంత్రి జమ్మూకశ్మీర్‌పై చేసిన సూచనలపై జైశంకర్ ఆయనకు చురకలు అంటించారు. ఉగ్రవాదాన్ని భారత్ ఎప్పుడూ వ్యతిరేకిస్తూనే ఉంటుందని.. భారత్‌తో స్నేహాన్ని కోరుకునే దేశాలు కూడా ఉగ్రవాదంపై మెతక వైఖరి వీడాలన్నారు. ఉగ్రవాదులు ఎప్పటికైనా ప్రపంచ దేశాలకు ముప్పుగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. సరిహద్దు ఉగ్రవాదం వల్ల భారత్ ఎన్ని సమస్యలు ఎదుర్కొంటుందో రాడోస్లావ్‌కు తెలుసని జైశంకర్ అన్నారు. దానిని తగ్గించడానికి చర్యలు తీసుకోవాలే గానీ సరిహద్దుల్లో ఉగ్రవాదానికి ఆజ్యం పోయకూడదని చురకలు అంటించారు. ప్రపంచం ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్న సమయంలో ప్రత్యేకంగా భారత్‌ను మాత్రమే లక్ష్యం చేసుకోవడం అన్యాయమన్నారు. భారత్-పోలండ్ ద్వైపాక్షిక సంబంధాలపై మాట్లాడుతూ.. ఇరుదేశాల మధ్య సంబంధాలు స్థిరంగా ముందుకు సాగుతున్నాయన్నారు. అయినప్పటికీ వాటిని కాపాడుకోవడానికి నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉందన్నారు. జైశంకర్ వ్యాఖ్యలపై రాడోస్లావ్ సికోర్స్కి స్పందిస్తూ.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్‌తో కలిసి పని చేస్తామన్నారు. పోలండ్ కూడా ఉగ్ర సమస్యలను ఎదుర్కొంటుందని తెలిపారు. కాగా గతేడాది పోలండ్ విదేశాంగ మంత్రి రాడోస్లావ్ పాకిస్థాన్ పర్యటనకు వెళ్లిన సమయంలో అక్కడ మాట్లాడుతూ.. జమ్మూకశ్మీర్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని ఆ దేశ నేతలతో కలిసి ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు.

# వందేభారత్‌లో బిన్నంగా టిక్కెట్ క్యాన్సిలేషన్ రూల్

**నాలుగు గంల ముందు వరకు నో రిటర్న్**

దేశంలో వందేభారత్ స్లీపర్ రైలు ఎట్టకేలకు పట్టాలెక్కింది. ఈ నేపథ్యంలో ఈ రైలు టికెట్లకు సంబంధించి రైల్వే మంత్రిత్వశాఖ కీలక ప్రకటన చేసింది. టికెట్ క్యాన్సిలేషన్ నిబంధనలను కఠినతరం చేసింది. సాధారణ రైళ్లతో పోలిస్తే ఈ రైలు టికెట్ క్యాన్సిలేషన్ ఛార్జీలు భిన్నంగా ఉంటాయి. సాధారణ రైళ్లలో చివరి 4 గంటల వరకు టికెట్ రద్దు చేసినా పాక్షికంగా టికెట్ డబ్బులు వెనక్కి వస్తాయి. వందేభారత్ స్లీపర్ రైలులో మాత్రం అలా కాదు. ప్రయాణానికి 8 గంటల కంటే తక్కువ సమయం ఉంటే టికెట్ రద్దు చేసినా ఒక్క రూపాయి కూడా వెనక్కి ఇవ్వరు. ఈ మేరకు రైల్వే పాసింజర్స్ రూల్స్, 2015ను సవరించారు. 72 గంటల కంటే ముందు రద్దు చేస్తే టికెట్ ధరలో 25శాతం కోత విధిస్తారు.

# సిరిసిల్ల పవర్‌లూమ్‌పై కేంద్రం వివక్ష

మొదటి పేజీ తరువాయి

గత పదేళ్లుగా తాము నిరంతరాయంగా పోరాడుతున్నామని గుర్తు చేశారు. గతంలో మంత్రిగా, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, సిరిసిల్లా శాసన సభ్యుడిగా పూర్వపు టెక్స్ టైల్ శాఖా మంత్రులకు రాసిన అనేక లేఖలు, అనేక వ్యక్తిగత సమావేశాలు , అధికారిక విజ్ఞప్తులు ఇప్పటివరకు కేంద్రం నుండి ఎటువంటి సానుకూల నిర్ణయానికి నోచుకోకపోవడం అన్యాయమన్నారు. అరుణ్ జైట్లీ , స్మృతి ఇరానీ మొదలుకొని నేటి మంత్రి వరకు ప్రతి ఒక్కరినీ బతిమిలాడాం. రాష్ట్రం నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు, కేంద్ర కేంద్రం వివక్షకేవలం ఉత్సవ విగ్రహాల్లా మారారన్నారు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్నా, కేంద్ర మంత్రివర్గంలో చోటు ఉన్నా, సిరిసిల్ల నేతన్నల గోడును వినిపించడంలో వారు విఫలమయ్యారని కేటీఆర్ ఆరోపించారు. వచ్చే కేంద్ర బ్జడెట్‌లోనైనా సిరిసిల్ల ' మెగా పవర్ లూమ్ క్లస్టర్ 'ను అధికారికంగా ప్రకటించి, ఈ పదేళ్ల అన్యాయానికి ముగింపు పలకాలని డిమాండ్ చేశారు.సీపీసీడీఎస్ నిబంధనల ప్రకారం సిరిసిల్లకు అన్ని అర్హతలు ఉన్నాయని కేంద్ర బృందాలే ధ్రువీకరించినా, ౹÷ల్లను పక్కన పెట్టడం వెనుక ఉన్న మర్మమేమిటి? అని ప్రశ్నించారు.తెలంగాణ అంటే కేంద్రానికి ఎందుకంత కక్ష? అని ప్రశ్నించారు. ఇది కేవలం నిర్లక్ష్యం కాదు. తెలంగాణ అభివృద్ధిని, ముఖ్యంగా ఇక్కడి నేతన్నల పట్ల కేంద్రం చూపుతున్న వివక్ష అని కేటీఆర్ ధ్వజమెత్తారు. సిరిసిల్ల తెలంగాణ వస్త్ర పరిశ్రమకు గుండెకాయలాంటిదని పేర్కొన్నారు. సిరిసిల్ల లో 30 వేలకు పైగా పవర్ లూమ్స్ కలిగి ఉండి, వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. సిరిసిల్ల కంటే తక్కువ సామర్థ్యం, తక్కువ కార్మిక శక్తి ఉన్న ఇతర రాష్ట్రాలలోని ప్రాంతాలకు మెగా క్లస్టర్లను మంజూరు చేసిన కేంద్రం, అన్ని అర్హతలు ఉన్న సిరిసిల్లను పక్కన పెట్టడం ప్రాంతీయ వివక్షకు పరాకాష్ట అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం మెగా క్లస్టర్ ఏర్పాటుకు అవసరమైన భూమి కేటాయింపు, నిరంతర విద్యుత్, నీరు, సింగిల్ విండో అనుమతులు , రాష్ట్ర స్థాయి ప్రోత్సాహకాలు.. ఇలా ప్రతి ఒక్క అర్హతను పూర్తి చేసిందని కేటీఆర్ వివరించారు. ఇవన్నీ సిద్ధంగా ఉన్నాయని పదేపదే చెబుతున్నా, ఎటువంటి సాంకేతిక లేదా ఆర్థిక కారణాలు చూపకుండా కేంద్ర మంత్రిత్వ శాఖ ఈ ప్రతిపాదనను పెండింగ్‌లో పెట్టడం సిగ్గుచేటు అని ఎండగట్టారు. ఒకవైపు ' మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' అని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్రం, తెలంగాణ విషయంలో ద్వంద నీతికి, చిత్తశుద్ధిలేమికి అద్దంపడుతుందన్నారు. ఃూష్ట్రంలో కాంగ్రెస్ పాలన వచ్చిన నాటి నుంచి చేనేత రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. మళ్లీ ఆత్మహత్యల వార్తలు వినాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నేతన్నలకు అండగా నిలిచింది. కానీ నేడు పరిస్థితులు మారుతున్నాయి. ఇటువంటి కీలక సమయంలో కేంద్రం జోక్యం చేసుకుని మెగా క్లస్టర్‌ను మంజూరు చేయాల్సి ఉండగా, తీవ్రమైన జాప్యం చేయడం నేతన్నల

# ప్రియుడితో కలిసి భర్త హత్య.. భార్య సహా ముగ్గురు నిందితులు అరెస్టు

మొదటి పేజీ తరువాయి

అనకాపల్లి పట్టణం: ప్రియుడితో అక్రమ సంబంధం కొనసాగించేందుకు అడ్డుగా ఉన్న భర్తను హత్య చేయించింది భార్య. ఈ ఘటన అనకాపల్లి జిల్లా చీడికాడ మండలం తురువోలు గ్రామంలో జరిగింది. ఈ కేసుకు సంబంధించి మృతుడి భార్య సహా ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనకాపల్లి డీఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ శ్రావణి వివరాలు వెల్లడించారు.

డీఎస్పీ మాట్లాడుతూ.. "తురువోలుకి చెందిన దేగల చిన్న, కొండమ్మకు 15 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి 12 ఏళ్ల కుమారుడు ఉన్నాడు. చిన్న, అతని భార్య కొండమ్మ 2024లో వాకపల్లి గ్రామస్థులతో కలిసి తెనాలిలో కూలీ పనికి వెళ్లారు. ఇక్కడ కొండమ్మకు మేస్త్రీ గణేశ్‌తో పరిచయం ఏర్పడింది. అది కాస్త వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఈ విషయం తెలుసుకున్న భర్త చిన్న.. కొండమ్మను తీసుకొని స్వగ్రామానికి వచ్చేశాడు. అయినా తరచూ కొండమ్మ.. గణేశ్‌తో ఫోన్లో మాట్లాడుతుండడంతో భార్యాభర్తల మధ్య గొడవలు జరిగేవి.

ఈ నేపథ్యంలో చిన్నను అడ్డుతప్పించుకోవాలని భార్య కొండమ్మ భావించింది. విషయాన్ని ప్రియుడికి చెప్పడంతో ఈనెల 14న తెనాలి నుంచి గణేశ్, అతడి బంధువు శివకుమార్ చోడవరం వచ్చారు. చిన్న.. ద్విచక్ర వాహనంపై తురువోలు వస్తుండగా దారిలో గణేశ్, శివకుమార్ దాడి చేసి తలపై తీవ్రంగా గాయపరిచి హత్య చేశారు. హత్యను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించాలని ప్రయత్నించారు. పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేయడంతో అసలు విషయం బయటపడింది" అని డీఎస్పీ వివరించారు. ఈ కేసులో ప్రధాన నిందితురాలైన భార్య కొండమ్మ, ప్రియుడు గణేశ్‌తో పాటు హత్యకు సహకరించిన శివకుమార్‌ను అరెస్టు చేసినట్లు డీఎస్పీ శ్రావణి తెలిపారు.

# భారత్‌కు యూఏఈ అధ్యక్షుడు..

మొదటి పేజీ తరువాయి

ఇరు దేశాధినేతలూ చర్చలు జరపనున్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఇంధన రంగాల్లో సహకారం తదితర అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

కశ్మీర్‌పై సూచనలు.. పోలండ్ మంత్రికి జైశంకర్ చురకలు

ఇరాన్- అమెరికా మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతినడం, యెమెన్ విషయంలో సౌదీ అరేబియా, యూఏఈల మధ్య ఉద్రిక్తతలు, గాజాలో రాజకీయ అస్థిరతలు నెలకొన్నవేళ ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. యూఏఈ అధ్యక్ష హోదాలో అల్ నహ్యాన్ భారత్‌లో అధికారికంగా పర్యటించడం ఇది మూడోసారి. 2022లో ఇరుదేశాల మధ్య సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం అనంతరం సంబంధాల్లో గణనీయమైన పురోగతి కనిపిస్తోంది.

# జ్యూరిక్‌లో మంత్రి నారా లోకేశ్‌కు ప్రవాసాంధ్రుల ఘనస్వాగతం

మొదటి పేజీ తరువాయి

అమరావతి: ఏపీ మంత్రి నారా లోకేశ్ స్విట్జర్లాండ్‌లోని జ్యూరిక్ చేరుకున్నారు. విమానాశ్రయం వద్ద ఆయనకు ఎన్ఆర్ఐ తెదేపా నేతలు, ప్రవాసాంధ్రులు ఘనస్వాగతం పలికారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు లోకేశ్ అక్కడి నుంచి దావోస్‌కు వెళ్లనున్నారు. ఏపీని నమ్మకమైన గ్లోబల్ గమ్యంగా నిలపడమే తమ ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్ అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. 90వ దశకంలోనే భారత్‌కు తొలి గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్లలో సీఎం చంద్రబాబు ఒకరని పేర్కొన్నారు.

# ప్రయాణికుల ఫిర్యాదుపై స్పందించిన మంత్రి మండిపల్లి

మొదటి పేజీ తరువాయి

అమరావతి: రాజమహేంద్రవరం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో విజయవాడ, విశాఖ వైపు బస్సులు లేవంటూ ప్రయాణికులు ఫిర్యాదు చేశారు. దీనిపై ఈటీవీలో వచ్చిన స్క్రోలింగ్‌పై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెంటనే స్పందించారు. డీపీటీఓతో ఫోన్‌లో మాట్లాడారు. విజయవాడ, విశాఖకు అదనపు బస్సులు ఏర్పాటు చేశామని అధికారులు వివరణ ఇచ్చారు. అదేవిధంగా నిన్న రాత్రి హైదరాబాద్‌కు వెళ్లిన బస్సులు తిరుగు ప్రయాణంలో ఉన్నట్లు తెలిపారు. ఇవాళ సాయంత్రం 10 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రికి అధికారులు వెల్లడించారు. చుట్టుపక్కల డిపోల నుంచి బస్సులు తరలించి సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. విజయవాడ, విశాఖ, హైదరాబాద్ వెళ్లే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

# భారత్ కోకింగ్ కోల్ బంపర్ లిస్టింగ్..

మొదటి పేజీ తరువాయి

దీంతో బంపర్ లిస్టింగ్‌ను ముందే ఊహించారు. అందుకు తగ్గట్టే లిస్టింగ్‌లో అదరగొట్టింది.

రికార్డు పరుగులు.. రూ.3 లక్షలు దాటిన కిలో వెండి

1972లో భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ కంపెనీ ఏర్పాటైంది. జారియా (ఝార?ండ్), రాణిగంజ్ (పశ్చిమ బెంగాల్)లోని కోల్ మైన్స్ నుంచి కోకింగ్ కోల్‌ను సరఫరా చేస్తోంది. కోల్ ఇండియా వాల్యూ అన్‌లాక్‌లో భాగంగా అనుబంధ సంస్థలో వాటాలను ప్రభుత్వం విక్రయించింది. పబ్లిక్ ఇష్యూ ద్వారా పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ (ాఖీూ) ద్వారా కోల్ ఇండియా 46.57 కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయించింది. మరోవైపు దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో కొనసాగుతున్నాయి. మధ్యాహ్నం ఒంటి గంటకు సెన్సెక్స్ 500 పాయింట్లకు పైగా నష్టంతో 83,039.21 వద్ద ట్రేడవుతుండగా.. నిఫ్టీ 165 పాయింట్ల నష్టంతో 25,529.25 వద్ద కొనసాగుతోంది.

# విధ్వంస పాలన క్రెడిట్ జగన్‌ది.. విజనరీ క్రెడిట్ చంద్రబాబుది: నిమ్మల

పాలకొల్లు: ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను జగన్ దారి మళ్లిస్తే.. దళితులు, క్రైస్తవులు, మైనార్టీల సంక్షమమే ప్రధాన అజెండాగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో రూ.కోటి 80 లక్షలతో క్రైస్తవ శ్మశాన




వాటిక సుందరీకరణ, అభివృద్ధి పనులకు మంత్రి నిమ్మల శంకుస్థాపన చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

"అధికారం దక్కలేదనే పగతో వైకాపా నాయకులు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారు. విధ్వంస పాలన క్రెడిట్ జగన్‌ది.. విజనరీ క్రెడిట్ చంద్రబాబుది" అని నిమ్మల పేర్కొన్నారు.

# పాత తరం తప్పుకుని.. కొత్త తరానికి అవకాశం ఇవ్వాలి: నితిన్ గడ్కరీ

» పాత తరం తప్పుకోవాల్సిన సమయం ఆసన్నమయిందన్న గడ్కరీ
» కొత్త తరానికి బాధ్యతలను అప్పగించాలని సూచన



వాహనం బాగా నడుస్తున్నప్పుడే బాధ్యతలను ఇవ్వాలని వ్యాఖ్య పాత తరం క్రమంగా తప్పుకోవాలని, కొత్త తరం బాధ్యతలను స్వీకరించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. నాగపూర్ లో జరిగిన 'అడ్వాంటేజ్ విదర్భ ఆధ్యోగిక్ మహోత్సవ్' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... అడ్వాంటేజ్ విదర్భ ఇనిషియేటివ్ లో ఆశిష్ కాలే కీలక పాత్రను పోషిస్తున్నారని కొనియాడారు. ఆశిష్ తండ్రి తన స్నేహితుడని... కొత్త తరానికి అవకాశం కల్పిస్తూ తాము క్రమంగా బాధ్యతల నుంచి తప్పుకోవాల్సిన సమయం ఆసన్నమయిందని చెప్పారు. వాహనం బాగా నడుస్తున్నప్పుడే కొత్త తరానికి బాధ్యతలను అప్పగించాలని అన్నారు. బాధ్యతల నుంచి పాత తరం తప్పుకుని కొత్త పనుల్లో నిమగ్నమవ్వాలని చెప్పారు.విదర్భ ప్రాంతంలో ఎంతో మంది గొప్ప వ్యాపారవేత్తలు ఉన్నారని గడ్కరీ తెలిపారు. మన దేశ పారిశ్రామిక పటంలో విదర్భకు గొప్ప స్థానం కల్పించడమే తమ లక్ష్యమని చెప్పారు. ఇండస్ట్రీ, అగ్రికల్చర్, అలైడ్ సెక్టార్లు, సర్వీస్ సెక్టార్? ల మధ్య సమతుల్యత ఉన్నప్పుడే ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందుతుందని అన్నారు.

# చంద్రబాబు స్టైల్: ప్రచారం కాదు .. ప్రజలు ఫీల్ అవ్వాలి !.

ఆంధ్రప్రదేశ్?లో సంక్షేమ పథకాల అమలు తీరులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతి చిన్న లబ్ధికి భారీ స్థాయిలో ప్రచారం కల్పించడం, ఫుల్ పేజీ ప్రకటనలు, ముఖ్యమంత్రి ఫోటోలతో కూడిన పత్రాలను ఇంటింటికీ పంచడం వంటి ఆర్భాటాలకు భిన్నంగా, ప్రస్తుతం నిశ్శబ్ద విప్లవంలా పథకాలు లబ్ధిదారులకు చేరుతున్నాయి. ప్రచారం కంటే ఫలితం ముఖ్యమనే సూత్రాన్ని పాటిస్తూ, లబ్ధిదారుల మనసు గెలుచుకునే వ్యూహంతో ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

### చడీచప్పుడు లేకుండా అందరికీ సంక్రాంతి డబ్బులు జమ

ముఖ్యంగా ఈ సంక్రాంతి పండుగ వేళ ప్రభుత్వం అనుసరించిన విధానం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఉద్యోగులు, పెన్షనర్లు, కాంట్రాక్టర్లకు సంబంధించి సుమారు రూ.2,653వి కోట్ల రూపాయల బకాయిలను ఎలాంటి ఆర్భాటం లేకుండా విడుదల చేసింది. గతంలో ఏ చిన్న మొత్తం ఇచ్చినా వేల కోట్లు ఖర్చు చేసినట్లుగా పెద్ద ఎత్తున ప్రకటనలు ఇచ్చేవారు. కానీ



ఇప్పుడు, లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు పడటం, వారు ఆ ఆర్థిక వెసులుబాటును స్వయంగా అనుభవించడం ద్వారా ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంచుకునేలా చంద్రబాబు ప్లాన్ చేశారు. తమకూ కూడా సమాచారం ఇవ్వలేదని ఉద్యోగ సంఘ నేతలు ఫీల్ అయ్యారటయ

### తమకు మంచి జరిగిందని ప్రజలు గుర్తించడమే అసలు లక్ష్యం

కేవలం నగదు బదిలీలే కాకుండా, దీపం' పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, పెంచిన పెన్షన్ల పంపిణీ వంటి కార్యక్రమాల్లో కూడా ఇదే పంథా కనిపిస్తోంది. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, టెక్నాలజీని వాడుకుని నేరుగా సేవలు అందించడం ద్వారా ప్రజల్లో ఒక సానుకూల దృక్పథాన్ని కలిగిస్తున్నారు. చెప్పడం కంటే చేయడం మిన్న అనే రీతిలో, ప్రజలే స్వయంగా ప్రభుత్వ సాయాన్ని గుర్తించి గుర్తుంచుకునేలా చేయడం ఈ వ్యూహంలోని ప్రధాన ఉద్దేశం.

### అతి ప్రచారం అనర్థదాయకమే !

అతిగా ప్రచారం చేసుకుంటే అది కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమేనని ప్రజలు భావించే అవకాశం ఉందని, అలా కాకుండా లబ్ధిదారుడికి ఆ సాయం సకాలంలో అందితే అది వారి గుండెల్లో నిలిచిపోతుందని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. అందుకే, ఫోటోలు, ఫ్లెక్సీల కంటే క్వాలిటీ ఆఫ్ గవర్నెన్స్ పైనే ఆయన దృష్టి పెట్టారు. ఈ రకమైన లో-ప్రొఫైల్ అమలు విధానం భవిష్యత్తులో ఓటర్లపై మరింత లోతైన ప్రభావాన్ని చూపుతుందని అనుకోవచ్చు..

# రేవంత్ ప్రసంగాలు విని ఆవేశపడుతున్న హరీష్ రావు !

హరీష్ రావు ప్రశాంతంగా ఉండలేకపోతున్నారు. రోజూ రేవంత్ రెడ్డి అనే మాటలు ఆయనను ప్రశాంతంగా ఉండనీయడం లేదు. గట్టిగా స్పందిస్తున్నారు. ఆదివారం కూడా ఖమ్మంలో రేవంత్ చేసిన ప్రసంగం ఆయనకు పట్టరాని కోపం తెప్పించింది. రాష్ట్రంలో బీఆరచవతీచస్ పార్టీ జెండా దిమ్మెలను కూల్చాలని ఖమ్మంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగంగా పిలుపునివ్వడం అరాచకత్వానికి నిదర్శనమని బీఆరచవతీచస్ నేత హరీష్ రావు మండిపడ్డారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన హోం మంత్రి హోదాలో ఉండి, హింసను ప్రేరేపించడం నేరాన్ని



ప్రోత్సహించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయంగా ఎదుర్కోలేక భౌతిక దాడులకు, ఆస్తుల ధ్వంసానికి సీఎం దిగజారడం తెలంగాణ సంస్కృతి కాదన్నారు. బీఆరచవతీచస్ దిమ్మెలపై చేయి వేస్తే రేవంత్ రెడ్డికి దిమ్మతిరిగేలా సమాధానం చెబుతామని, ప్రజాక్షేత్రంలో ప్రజలే కాంగ్రెస్‌కు గుణపాఠం నేర్పుతారని హెచ్చరించారు.

రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానమంతా ద్రోహాల పుట్ట అని, ఆయన డీఎనచవతీచలోనే వెన్నుపోటు రాజకీయాలు ఉన్నాయని మండిపడ్డారు. సమైక్యవాదుల కొమ్ముకాస్తూ ఉద్యమకారులపై తుపాకీ ఎక్కుపెట్టిన చరిత్ర రేవంత్‌దని, ఓటుకు నోటు కేసులో రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన ఆయనొక ప్రజాస్వామ్య ద్రోహి అని హరీష్ రావు ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూనే బీజేపీ, టీడీపీ కూటమితో చీకటి ఒప్పందాలు చేసుకుంటున్నారని, పగలు రాహుల్ గాంధీ జపం చేస్తూ రాత్రి వేళ చంద్రబాబు కనుసన్నల్లో పనిచేస్తున్నారని ఆరోపించారు.

ముఖ్యమంత్రి హింసను ప్రేరేపించేలా మాట్లాడుతున్నా రాష్ట్ర డీజీపీ ఎందుకు మౌనంగా ఉన్నారని హరీష్ రావు ప్రశ్నించారు. రాష్ట్రంలో రాజ్యాంగం అమలవుతోందా లేక రేవంత్ రెడ్డి సొంత రాజ్యాంగం నడుస్తోందా అని ప్రశ్నించారు. చట్టం అందరికీ ఒక్కటేనని నిరూపించే ధైర్యం పోలీస్ శాఖకు ఉందా అని సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టి పొరుగు రాష్ట్రాలకు మేలు చేసేలా రేవంత్ వ్యవహరిస్తున్నారని, ఇలాంటి విద్వేష పూరిత రాజకీయాలను తెలంగాణ సమాజం సహించబోదని ఆయన స్పష్టం చేశారు.

# వైసీపీ అధికారంలోకి రాగానే నారా లోకేశ్ ను అరెస్ట్ చేస్తాం: లక్ష్మీపార్వతి..

- ఎన్టీఆర్ పై చంద్రబాబుకు గౌరవం లేదన్న లక్ష్మీపార్వతి
- ఎన్టీఆర్ కు భారతరత్న ఇప్పించడంలో వెనకడుగు వేస్తున్నారని మండిపాటు
- తమ ప్రభుత్వం రాగానే లోకేశ్ పై ఎంక్వైరీ కమిషన్ వేస్తామని వ్యాఖ్య



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ నేత లక్ష్మీపార్వతి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మోసాలు, వెన్నుపోటు రాజకీయాలు చంద్రబాబుకు కొత్తకాదని, ఇవన్నీ ఆయనకు అలవాటేనని వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ పేరుతో రాజకీయాలు చేయడం తప్ప, నిజంగా ఆయనపై ప్రేమ, గౌరవం చంద్రబాబుకు లేవని ఆరోపించారు.

ఎన్టీఆర్ భారీ విగ్రహం ఏర్పాటు చేస్తామని ఇస్తున్న హామీలు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకేనని లక్ష్మీపార్వతి అన్నారు. ఇతర రాష్ట్రాల నాయకులు తమ రాష్ట్రానికి చెందిన మహనీయులకు భారతరత్న ఇప్పించేందుకు కేంద్రంపై పోరాటం చేస్తుంటే... ఎన్టీఆర్ లాంటి మహానాయకుడి విషయంలో చంద్రబాబు ఎందుకు వెనకడుగు వేస్తున్నారని ప్రశ్నించారు. నిజంగా ఎన్టీఆర్?పై గౌరవం ఉంటే, కేంద్రంపై ఒత్తిడి చేసి భారతరత్న ఇప్పించాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో హత్యలు, దౌర్జన్యాలు జరుగుతున్నాయని, దీనికి కూటమి ప్రభుత్వమే కారణమని అన్నారు. మంత్రి నారా లోకేశ్ పై కూడా తీవ్ర వ్యాఖ్యలు చేస్తూ, వైసీపీ అధికారంలోకి రాగానే ఆయనపై ఎంక్వైరీ కమిషన్ వేసి అరెస్టు చేస్తామని హెచ్చరించారు. లోకేశ్ ను జైల్లో పెడతామని అన్నారు. కూటమి ప్రభుత్వ అరాచకాలపై ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాస్తానని చెప్పారు. దుర్మార్గులకు అండగా నిలవడం అన్యాయమని, ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారని లక్ష్మీపార్వతి పేర్కొన్నారు.

# ఏపీ సమాచార కమిషనర్లుగా జర్నలిస్టులు పనికి రారా?..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్ల నియామకం పూర్తయింది. కానీ టీడీపీ వర్గాల్లో భిన్నమైన ప్రచారం జరుగుతోంది. ప్రధాన సమాచార కమిషనర్ గా వజ్జా శ్రీనివాసరావుతో పాటు, మరో నలుగురు కమిషనర్లను ప్రభుత్వం నియమించింది. అయితే, ఈ ఎంపిక ప్రక్రియలో ప్రభుత్వం అనుసరించిన విధానం గత ప్రభుత్వ తీరుకు పూర్తి భిన్నంగా ఉండటం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ కమిటీలో మెజారిటీ స్థానాలను న్యాయవాదులకే కేటాయించడం ద్వారా సమాచార కమిషన్ నిబద్ధతను, నిష్పాక్షికతను కాపాడాలని ప్రభుత్వం భావించినట్లు స్పష్టమవుతోంది. కానీ రాజకీయంగా మాత్రం అనేక ప్రశ్నలు వస్తున్నాయి.

### లాయర్లకే అవకాశం కల్పించిన ప్రభుత్వం

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో సమాచార కమిషనర్ల ఎంపికపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. ఆ సమయంలో తమ పార్టీకి అనుకూలంగా వ్యవహరించే జర్నలిస్టులకు, రాజకీయ విధేయులకు ఈ పదవులను కట్టబెట్టారు. దీనివల్ల సమాచార కమిషన్ ఒక రాజకీయ పునరావాస కేంద్రంగా మారిందని, పారదర్శకత లోపించిందని అప్పట్లో ప్రతిపక్షాలు మండిపడ్డాయి. కానీ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం నియామకాల్లో రాజకీయ జోక్యం కంటే, చట్టబద్ధమైన పరిజ్ఞానానికి పెద్దపీట వేసింది.



నియామకాల్లో నలుగురు న్యాయవాదులకు చోటు కల్పించడం వెనుక ఒక బలమైన ఉద్దేశం కనిపిస్తోంది. సమాచార హక్కు చట్టం వినియోగంలో న్యాయపరమైన చిక్కులు, తీర్పుల విషయంలో లాయర్ల అనుభవం కమిషన్ పనితీరును మెరుగుపరుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

### టీడీపీకి సన్నిహితంగా ఉన్న జర్నలిస్టులకు నిరాశ

ఐదుగురిలో కేవలం ఒక్కరికి మాత్రమే జర్నలిజం నేపథ్యం ఉంది. జనసేన మద్దతుదారుడిగా గుర్తింపు పొందిన చక్రవర్తి మాత్రమే జర్నలిస్టు కోటాలో ఎంపికయ్యారు. మిగిలిన వారంతా న్యాయవాదులు కావడంతో, కమిషన్ నిబద్ధతపై ప్రజల్లో నమ్మకం పెరిగే అవకాశం ఉంది. అదే సమయంలో, ఈ నియామకాలు తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న జర్నలిస్ట్ వర్గాల్లో కొంత అసంతృప్తికి దారితీసే అవకాశం కనిపిస్తోంది. గత ఎన్నికల్లో పార్టీ విజయం కోసం, ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాడిన పలువురు సీనియర్ జర్నలిస్టులు తమకు ఈ పదవుల్లో అవకాశం దక్కుతుందని ఆశించారు. కానీ, ప్రభుత్వం మాత్రం రాజకీయాలకు అతీతంగా నిబద్ధత కలిగిన వ్యక్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించుకోవడం చర్చనీయాంశమైంది. ఇది పరిపాలనా పరంగా మంచి నిర్ణయమే అయినప్పటికీ, పార్టీ శ్రేణుల్లో జర్నలిస్ట్ మిత్రుల్లో ఒకింత నిరాశను మిగిల్చింది....

### రెండు కమిషనర్ పదవులైనా జర్నలిస్టులకు ఇవ్వాల్సింది !

ఆంధ్రప్రదేశ్ సమాచార కమిషన్ నియామకాలు రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలను తెలియజేస్తున్నాయి. రాజకీయ అవకాశవాదానికి తావు లేకుండా, వ్యవస్థలను ప్రక్షాళన చేయాలనే దిశగా అడుగులు వేస్తున్నట్లు ఈ ఎంపికలు సంకేతాలిస్తున్నాయి. కానీ రాజకీయ పరంగా మాత్రం ఈ నియామకాలు అసంతృప్తిని కలిగిస్తున్నాయి. రెండు పదవులు అయినా జర్నలిస్టులకు ఇచ్చి ఉండాల్సిందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# డీజీపీకి లేఖ రాసిన వైసీపీ.

- డీజీపీ అపాయింట్‌మెంట్ కోసం లేఖ రాశామన్న వైసీపీ ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి



భార్యను కలిసేందుకు పిన్నెల్లికి వచ్చిన వైసీపీ కార్యకర్త మంద సాల్మన్‌ను దారుణంగా కొట్టి హత్య చేశారని వెల్లడి టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో దళితులకు రక్షణ కరువైందన్న లేళ్ల అప్పిరెడ్డి పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిన్నెల్లిలో వైసీపీకి చెందిన దళిత కార్యకర్త మంద సాల్మన్ ఇటీవల హత్యకు గురైన విషయం విదితమే. ఈ ఘటనపై రాష్ట్ర డీజీపీకి వినతిపత్రం సమర్పించాలని వైసీపీ నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం (19వ తేదీ) తమకు అపాయింట్‌మెంట్ ఇవ్వాలని కోరుతూ ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి డీజీపీకి లేఖ పంపారు.

ఊరు విడిచి బయట తలదాచుకుంటూ జీవిస్తున్న సమయంలో, భార్యను కలిసేందుకు పిన్నెల్లికి వచ్చిన మంద సాల్మన్‌ను ఇనుప రాడ్లతో దారుణంగా కొట్టి హత్య చేశారని లేళ్ల అప్పిరెడ్డి తెలిపారు. ఈ ఘటన రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎంతగా దిగజారాయో చెప్పడానికి నిదర్శనంగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు.

టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో దళితులకు రక్షణ కరువైందని, ముఖ్యంగా వైసీపీకి చెందిన దళిత కార్యకర్తలు ప్రాణభయంతో బిక్కుబిక్కుమంటున్నారని ఆయన తెలిపారు. సాల్మన్ హత్య కేసులో దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి బాధ్యులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరనున్నట్లు లేళ్ల అప్పిరెడ్డి తెలిపారు.

# అగ్రనేతపై దాడి చేస్తే యుద్ధమే.. అమెరికాకు ఇరాన్ స్ట్రాంగ్ వార్నింగ్

- ట్రంప్ వ్యాఖ్యలకు ప్రతిస్పందనగా ఇరాన్ అధ్యక్షుడి ప్రకటన
- ఇరాన్‌లో కొనసాగుతున్న నిరసనలు
- 5000 దాటిన మృతుల సంఖ్య
- ఇరు దేశాల నేతల మధ్య తీవ్రస్థాయికి చేరిన మాటల యుద్ధం

అమెరికాకు ఇరాన్ తీవ్ర హెచ్చరిక జారీ చేసింది. తమ దేశ అత్యున్నత నేత అయతొల్లా అలీ ఖమేనీపై ఎలాంటి దాడి జరిగినా దానిని ఇరాన్ జాతిపై సంపూర్ణ యుద్ధంగా పరిగణిస్తామని స్పష్టం చేసింది. ఇరు దేశాల మధ్య మాటల యుద్ధం తీవ్రరూపం దాల్చుతున్న నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు



ప్రతిస్పందనగా ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ఆదివారం 'ఠ' వేదికగా ఓ ప్రకటన విడుదల చేశారు. ఇరాన్‌లో కొత్త నాయకత్వం రావాల్సిన సమయం వచ్చిందని ట్రంప్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు. దీనిపై స్పందించిన పెజెష్కియాన్, తమపై ఎలాంటి దురాక్రమణకు పాల్పడినా తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. "మా దేశ గొప్ప నాయకుడిపై దాడి చేయడం అంటే ఇరాన్ జాతితో సంపూర్ణ యుద్ధానికి దిగడమే" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు.

మరోవైపు, ఇరాన్‌లో ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ ఆందోళనల్లో ఇప్పటివరకు 5000 మందికి పైగా మరణించినట్లు ఇరాన్ అధికారి ఒకరు ధ్రువీకరించారు. మృతుల్లో సుమారు 500 మంది భద్రతా సిబ్బంది కూడా ఉన్నారు. ఈ మరణాలకు అమెరికానే కారణమని ఖమేనీ ఆరోపించగా, ట్రంప్ మాత్రం ఇరాన్ నాయకత్వాన్ని తప్పుబడుతున్నారు. తాజా పరిణామాలతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి.

# కేరళ విశ్వకర్మ అసోసియేన ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం...

**భారతీయ వెలుగు ప్రతినిధి**
**కూకట్పల్లి**



కేరళ విశ్వ ఖర్మ అసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ గార్డెన్స్ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంప్రదాయం కళారూపాల ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా అయ్యప్ప స్వామి కళారూపం విశేషంగా ఆకట్టుకుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బాలానగర్ డివిజన్ మాజీ కార్పోరేటర్ కాండూరి నరేందర్ ఆచార్య కళారూపాలు ప్రదర్శించిన చిన్నారులను, నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాజేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి అజ్జి మాధవన్ తో పాటుగా కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరి తప్పు చేశానన్న పటాన్‌చెరు ఎమ్మెల్యే.

- **అనుచరులతో సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి**
- **కాంగ్రెస్ లో చేరడం వల్ల ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని ఆవేదన**
- **మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఉందన్న మహిపాల్‌రెడ్డి**

పటాన్‌చెరు శాసనసభ్యుడు మహిపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను కాంగ్రెస్ పార్టీలో చేరడం తప్పిదమని ఆయన పేర్కొన్నారు. పటాన్‌చెరులోని జీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం.



ఆనాటి పరిస్థితుల ప్రభావంతో కాంగ్రెస్ పార్టీలో చేరి ఒక తప్పుడు నిర్ణయం తీసుకున్నానని, దానివల్ల నియోజకవర్గానికి, ప్రజలకు, తనకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని ఆయన అన్నారు. భారత రాష్ట్ర సమితి నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని, ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో బీఆరచవతీచస్ అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నట్లు తెలుస్తోంది.పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో ఉన్న 104 మంది కౌన్సిలర్లను గెలిపించేందుకు విభాగాల వారీగా పనిచేయాలని కార్యకర్తలకు ఆయన సూచించినట్లు సమాచారం. ఈ సమావేశానికి మీడియాను అనుమతించలేదు, కేవలం అనుచరులతో మాత్రమే ఎమ్మెల్యే సమావేశమయ్యారు. అయితే, సమావేశంలో ఆయన చేసిన వ్యాఖ్యలు వెలుగులోకి రావడంతో రాష్ట్ర రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# ఎజెండా సెట్ చేస్తున్న రేవంత్ -- ఫాలో అవుతున్న

బీఆరచవతీతీచస్..తెలంగాణ రాజకీయాల్లో రేవంత్ డామినేషన్ చాలా స్పష్టంగా కనిపిస్తోంది. ఒకప్పుడు రాజకీయ ఎజెండాను సెట్ చేయడంలో దిట్టగా పేరుగాంచిన బీఆరచవతీతీచస్ అధినేత కేసీఆర్ స్థానాన్ని, నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆక్రమిస్తున్నట్లు స్పష్టమవుతోంది. రాజకీయాల్లో ఎజెండా సెట్ చేసే వారికే ఎప్పుడూ పైచేయి ఉంటుంది. గత పదేళ్లలో కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు, లేవనెత్తిన అంశాల చుట్టూనే రాష్ట్ర రాజకీయాలు తిరిగేవి. కానీ, అధికార మార్పిడి తర్వాత రేవంత్ రెడ్డి ప్రతి అడుగులోనూ దూకుడు ప్రదర్శిస్తూ, ప్రతిపక్షాలను డిఫెన్స్‌లోకి నెట్టి తానే ఎజెండాను నిర్దేశిస్తున్నారు.



### రేవంత్ ఎజెండానే ఫాలో అయిపోతున్న బీఆరచవతీతీచస్

బీఆరచవతీతీచస్ పార్టీ పదేళ్ల అధికార అనుభవం ఉన్నా, ప్రస్తుతం రేవంత్ రెడ్డి వేగాన్ని అందుకోవడంలో తడబడుతోంది. కృష్ణా జలాల వివాదం వంటి అంశాలను లేవనెత్తి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ఎజెండాను తమ వైపు తిప్పుకోవాలని గులాబీ దళం ప్రయత్నించినప్పటికీ, అందులో కన్సిస్టెన్సీ లోపించడం ఆ పార్టీకి మైనస్‌గా మారుతోంది. ఒక అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే లోపే, రేవంత్ రెడ్డి మరో కొత్త నిర్ణయం లేదా విమర్శతో వార్తల్లో నిలుస్తూ ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారు. దీనివల్ల బీఆరచవతీతీచస్ కేవలం రేవంత్ రెడ్డి తీసుకునే నిర్ణయాలకు స్పందించే పార్టీగా మారిపోయింది తప్ప, సొంతంగా ఎజెండాను నడిపించే స్థితిలో లేదు.

### మున్సిపల్ ఎన్నికలలోనూ రేవంత్ దారిలోనే !

రాబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పట్టణ ప్రాంత ఓటర్లను ఆకర్షించేలా రేవంత్ రెడ్డి వ్యూహాలు రచిస్తున్నారు. హైడ్రా వంటి వినూత్న నిర్ణయాలు, మూసీ పునరుజ్జీవనం, మెట్రో రైల్ విస్తరణ వంటి ప్రాజెక్టుల ద్వారా పట్టణ ప్రజల్లో ఒక చర్చను లేవనెత్తారు. ఇప్పటికే మున్సిపాలిటీల్లో బహిరంగసభలు నిర్వహిస్తూ దూసుకెళ్తున్నారు. అక్కడ రాజకీయం చేసే కామెంట్లతో బీఆరచవతీతీచస్ నేతలకు ఆవేశం తెప్పిస్తున్నారు. ఈ అంశాలపై ప్రతిపక్షాలు ఎంత విమర్శలు చేసినా, చర్చ అంతా రేవంత్ రెడ్డి ఎంచుకున్న అంశాల చుట్టూనే తిరుగుతోంది. ప్రజలు కూడా ప్రభుత్వం ఏం చేస్తోందనే దానిపైనే ఆసక్తి చూపుతుండటం రేవంత్ రెడ్డికి లభిస్తున్న భారీ అడ్వాంటేజ్.

### సమాధానం చెప్పుకోవడానికే పరిమితమవుతున్న బీఆరచవతీతీచస్

రాజకీయ ఎజెండాలో రేవంత్ రెడ్డి నిర్ణయాలు ఇప్పుడు బీఆరచవతీతీచస్ పార్టీకి పెద్ద సవాలుగా మారాయి. రేవంత్ రెడ్డి వేసే ప్రతి అడుగుకు సమాధానం చెప్పుకోవడానికే బీఆరచవతీతీచస్ నేతలు తమ సమయాన్ని వెచ్చిస్తున్నారు. తాము ఏం చేశామో చెప్పడం కంటే రేవంత్ ఏం చేస్తున్నారో విమర్శించడం మీదే ప్రతిపక్షం దృష్టి పెట్టాల్సి రావడం రేవంత్ రెడ్డి సృష్టించిన పొలిటికల్ ట్రాప్ అని చెప్పవచ్చు. ఈ క్రమంలో బీఆరచవతీతీచస్ తన పాత దూకుడును ప్రదర్శించి ఎజెండాను మార్చలేకపోతే, మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ఓటర్లు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.
తెలంగాణ రాజకీయ క్షేత్రంలో ఎజెండా సెట్టర్‌గా రేవంత్ రెడ్డి సాధిస్తున్న విజయం ఆయన నాయకత్వాన్ని మరింత బలపరుస్తోంది. ఒక ముఖ్యమంత్రిగా పాలన సాగిస్తూనే, రాజకీయ వ్యూహకర్తగా ప్రత్యర్థులకు అవకాశం ఇవ్వకుండా ఎజెండాను తన గుప్పిట్లో పెట్టుకోవడం రేవంత్ రెడ్డి చాణక్యం అనుకోవచ్చు.

# ఏపీకి పెట్టుబడులే లక్ష్యంగా.. దావోస్‌కు సీఎం చంద్రబాబు.

**- సీఎంతో పాటు మంత్రులు లోకేశ్, టీజీ భరత్, ఉన్నతాధికారులు**
**- జ్యూరిచ్‌లో ప్రవాస తెలుగువారి సమావేశంలో పాల్గొననున్న సీఎం**
**- తొలిరోజే యూఏఈ మంత్రి, టాటా సన్స్ చైర్మన్‌తో కీలక భేటీలు**

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్విట్జర్లాండ్‌లోని దావోస్ పర్యటనకు బయలుదేరారు. ఆదివారం రాత్రి ఆయన గన్నవరం విమానాశ్రయం నుంచి ఢిల్లీకి పయనమయ్యారు. సీఎం వెంట మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, ఉన్నతాధికారుల బృందం ఉంది. ప్రపంచ ఆర్థిక సదస్సు (ఔజుఖీ)లో ఈ బృందం పాల్గొననుంది.
జ్యూరిచ్ చేరుకున్న అనంతరం అక్కడ తొలుత స్విట్జర్లాండ్‌లో భారత రాయబారి మృదుల్ కుమార్‌తో, అనంతరం ఎరోస్ ఇన్నోవేషన్ వ్యవస్థాపక చైర్మన్ కిషోర్ లుల్లా బృందంతో సమావేశమవుతారు. ఆ తర్వాత భారత ఎంబసీ ఆధ్వర్యంలో నిర్వహించే తెలుగు డయాస్పోరా



సమావేశంలో పాల్గొని ప్రసంగిస్తారు.
జ్యూరిచ్ కార్యక్రమాల అనంతరం సీఎం రోడ్డు మార్గంలో దావోస్ చేరుకుంటారు. పర్యటన తొలిరోజే యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రి, టాటా సన్స్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్‌తో చంద్రబాబు భేటీ అవుతారు.
నేటి నుంచి 22 వరకు నాలుగు రోజుల పాటు సాగే ఈ పర్యటనలో చంద్రబాబు మొత్తం 36 సమావేశాల్లో పాల్గొంటారు. గ్రీన్ ఎనర్జీ, ఐటీ, మాన్యుఫ్యాక్చరింగ్ వంటి రంగాల్లో ఏపీకి ఉన్న అవకాశాలను ప్రపంచ వేదికపై వివరించి, పెట్టుబడులను ఆకర్షించడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం. పర్యటన ముగించుకుని ఈ నెల 23న ఆయన హైదరాబాద్ చేరుకుంటారు.

# స్పెయిన్‌లో రెండు హై-స్పీడ్ రైళ్ల ఢీ.. 21 మంది మృతి.

**- పట్టాలు తప్పిన రైలును మరో రైలు ఢీకొనడంతో దుర్ఘటన**
**- ప్రమాదంలో రెన్ఫే రైలు డ్రైవర్ కూడా మృతి**
**- ప్రమాద కారణాలపై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశం**

స్పెయిన్‌లో ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. రెండు హై-స్పీడ్ రైళ్లు ఒకదానినొకటి ఢీకొన్న దుర్ఘటనలో 21 మంది ప్రాణాలు కోల్పోగా, సుమారు 100 మంది గాయపడ్డారు. దేశ దక్షిణ ప్రాంతంలోని కొర్డోబా ప్రావిన్స్‌లో ఆదివారం సాయంత్రం ఈ విషాదం జరిగింది. మాలాగా నుంచి రాజధాని మాడ్రిడ్ వెళ్తున్న 'ఇర్యో' అనే ప్రైవేట్ హై-స్పీడ్ రైలు అదుపుతప్పి పట్టాలు తప్పింది. దాని వెనుక బోగీలు పక్కనే ఉన్న మరో ట్రాక్‌పైకి దూసుకెళ్లాయి. అదే సమయంలో ఆ ట్రాక్‌పై మాడ్రిడ్ నుంచి హుయెల్వా వెళ్తున్న ప్రభుత్వ రంగ 'రెన్ఫే' రైలు వేగంగా వచ్చి పట్టాలు తప్పిన ఇర్యో రైలు బోగీలను



బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రెన్ఫే రైలు డ్రైవర్ కూడా మృతి చెందాడు.
కొర్డోబా ప్రావిన్స్‌లోని అడముజ్ గ్రామం సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ఇటీవలే ఆధునికీకరించిన ట్రాక్‌పై ఈ దుర్ఘటన జరగడం "చాలా వింతగా ఉంది" అని స్పెయిన్ రవాణా శాఖ మంత్రి ఆస్కార్ పుయెంటె వ్యాఖ్యానించారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే అత్యవసర సేవల బృందాలు, సైన్యం ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. ఈ ఘటనపై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించారు. ప్రమాదం కారణంగా మాడ్రిడ్-అండలూసియా మార్గంలో రైళ్ల రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు.

# హార్వర్డ్ విద్యార్థిగా సీఎం రేవంత్ రెడ్డి...

- ప్రత్యేక కోర్సులో చేరిక.హార్వర్డ్ యూనివర్సిటీలో ప్రత్యేక కోర్సులో చేరిన సీఎం రేవంత్
- 5 రోజుల పాటు కొనసాగనున్న 'లీడర్‌షిప్ ఫర్ ట్వంటీ ఫస్ట్ సెంచరీ' కోర్సు
- భారతదేశంలో ఇలాంటి కోర్సులో చేరుతున్న తొలి సిట్టింగ్ సీఎంగా గుర్తింపు
- కోర్సు పూర్తయ్యాక హార్వర్డ్ నుంచి సర్టిఫికెట్ అందుకోనున్న రేవంత్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాలోని ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ యూనివర్సిటీలో విద్యార్థిగా చేరనున్నారు. ఆయన 5 రోజుల పాటు జరిగే ఎగ్జిక్యూటివ్ లీడర్‌షిప్ ప్రోగ్రామ్‌లో పాల్గొనేందుకు తన పేరును నమోదు చేసుకున్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో పదవిలో ఉండగా ఒక ముఖ్యమంత్రి ఇలాంటి ఐవీ లీగ్ యూనివర్సిటీలో నాయకత్వ కోర్సు చేయడం ఇదే తొలిసారి



కావడం విశేషం.
హార్వర్డ్ కెనెడీ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌లో ఈ నెల 25 నుంచి 30 వరకు ఈ కోర్సు జరగనుంది. 'లీడర్‌షిప్ ఫర్ ది ట్వంటీ ఫస్ట్ సెంచరీ: కేయాస్, కాన్‌ఫ్లిక్ట్, అండ్ కరేజ్' (21వ శతాబ్దపు నాయకత్వం: అరాజకం, సంఘర్షణ, ధైర్యం) పేరుతో ఈ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తున్నారు. ఈ కోర్సులో భాగంగా తరగతులకు హాజరవడం, అసైన్‌మెంట్లు పూర్తి చేయడం, హోంవర్క్ సమర్పించడం, గ్రూప్ ప్రాజెక్టులలో పాల్గొనడం వంటివి ఉంటాయి.
వాస్తవ ప్రపంచంలోని సమస్యలను కేస్ స్టడీస్‌గా తీసుకుని, వాటికి పరిష్కారాలు కనుగొనడంపై ఈ కోర్సులో ప్రధానంగా దృష్టి సారిస్తారు. ఐదు ఖండాలకు చెందిన 20కి పైగా దేశాల నుంచి సీనియర్ నాయకులు, నిపుణులు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొంటారు. కోర్సు విజయవంతంగా పూర్తి చేసిన తర్వాత రేవంత్ రెడ్డికి హార్వర్డ్ యూనివర్సిటీ నుంచి సర్టిఫికేషన్ లభిస్తుంది.
పదవిలో ఉండగా హార్వర్డ్ సర్టిఫికెట్ అందుకోనున్న తొలి భారత ముఖ్యమంత్రిగా కూడా ఆయన నిలవనున్నారు. ఆధునిక నాయకత్వ విధానాలను అధ్యయనం చేసి, వాటిని తెలంగాణ పాలనలో అమలు చేయాలనే ఉద్దేశంతో రేవంత్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని తెలుస్తోంది.

# ఫతేనగర్‌లో కార్పొరేటర్ వైఫల్యాలపై నిరసన, దిష్టి బొమ్మ దహనం...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ఎలా ఉందో ఫతేనగర్, అలానే ఉంది ఫతేనగర్" అనే నినాదంతో ప్రజా సమస్యలపై ముందుకు సాగుతున్న బీజేపీ నాయకుడు కశీచీ మహేందర్ నాయకత్వంలో ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ వైఫల్యాలకు నిరసనగా దిష్టి బొమ్మ దహనం కార్యక్రమం నిర్వహించారు.
ఫతేనగర్‌లో నెలకొన్న మౌలిక సదుపాయాల లోపాలు, అభివృద్ధి పనులలో నిర్లక్ష్యం, ప్రజా సమస్యలపై కార్పొరేటర్ స్పందించకపోవడాన్ని నిరసిస్తూ ఈ



కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కంచి మహేందర్ మాట్లాడుతూ ఫతేనగర్ అభివృద్ధి విషయంలో పాలకుల వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని విమర్శించారు. ప్రజల సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా తాము నిరంతరం పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు బాలేష్, శివ, ప్రమోద్, సురేష్, ఉష, రేవప, అరవింద్, రవి, రమేష్, గుప్తా, నాగేష్, దుర్గాప్రసాద్, వినీత్, దినేష్, రాకేష్, రఘు, శ్రీనివాస్, దశరథ్‌తో పాటు పలువురు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# కవిత కోసం రంగంలోకి పీకే!



**భారతీయ వెలుగు హైదరాబాద్ బ్యూరో**
బీఆరచవతీతీచస్ నుంచి బయటకు వచ్చిన కవిత వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా కవిత కొత్త పార్టీ కోసం రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ రంగంలోకి దిగినట్లు సమాచారం. పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పీకేతో కవిత సమావేశాలు నిర్వహిస్తున్నట్టు తెలుస్తోంది. సంక్రాంతికి కూడా వీరిద్దరు సమావేశం అయినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ విషయంపై కవిత, జాగృతి ప్రతినిధులు కానీ ప్రకటించలేదు

# ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు.. స్పీకర్కు సుప్రీంకోర్టు నోటీసులు



ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసులో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఎమ్మెల్యేలకు క్లీన్చిట్ ఇవ్వడాన్ని బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సవాల్ చేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారని పిటిషన్లో పేర్కొన్నారు. దీనిని విచారించిన కోర్టు కౌంటర్ దాఖలు చేయాలని నోటీసుల్లో పేర్కొంది. తదుపరి విచారణ ఫిబ్రవరి 6కు వాయిదా వేసింది.

## దావోస్ పర్యటనకు తెలుగు రాష్ట్రాల సీఎంలు

దావోస్లో నేటి నుంచి ఈ నెల 23 వరకు వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమ్మిట్ జరగనుంది. ఈ సమ్మిట్లో 130 దేశాల నుంచి 3వేల మంది నేతలు పాల్గొంటారని భావిస్తున్నారు. కాగా తెలుగురాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు ఈ సమావేశంలో భాగం కానున్నారు. వీరి వెంట మంత్రులు, అధికారులు వెళ్లారు. రాష్ట్రాలకు భారీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఏపీ, తెలంగాణలో ఉన్న అవకాశాలపై చర్చించనున్నారు.




## జ్యూరిక్ చేరుకున్న సీఎం చంద్రబాబు


ఏపీ సీఎం చంద్రబాబు స్విటర్లాండ్ చేరుకున్నారు. జ్యూరిక్ విమానాశ్రయానికి చేరుకున్న చంద్రబాబుకు భారత రాయబారి మృదుల్కుమార్ ఘనస్వాగతం పలికారు. స్పిరిట్ ఆఫ్ డైలాగ్ థీమ్తో జరుగుతున్న ఈ సదస్సులో ఏపీ అభివృద్ధి విజను ప్రపంచ దేశాలకు వివరించనున్నట్టు చంద్రబాబు ట్వీట్ చేశారు. సింగపూర్ అధ్యక్షుడు షణ్ముగరత్నంతో భేటీ అయ్యి రాష్ట్రంలో పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పనపై చర్చించారు.



# బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసు..

**- బీజేపీ పిటిషన్ పై - సుప్రీం కోర్టులో కీలక పరిణామం**

**భారతీయ వెలుగు న్యూఢిల్లీ, జనవరి 19:**
తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్?కు సుప్రీం కోర్టు మరోసారి నోటీసులు జారీ చేసింది. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో రాష్ట్ర బీజేపీ దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీం న్యాయస్థానంలో విచారణ జరిగింది. తెలంగాణలో బీఆరచవతీతీచస్ పార్టీ ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో సుప్రీం కోర్టులో కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు సుప్రీం ధర్మాసనం మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో రాష్ట్ర బీజేపీ సుప్రీం న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. జస్టిస్ సంజయ్ కరోల్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. గతంలో పెండింగ్ లో ఉన్న కేసుతో బీజేపీ పిటిషన్ ను కూడా జత చేసిన ధర్మాసనం.. తదుపరి విచారణను ఫిబ్రవరి 6కు వాయిదా వేసింది.




# మిథున్ రెడ్డికే ఈడీ పిలుపు -- మ్యాటర్ సీరియస్సే!

ఏపీ లిక్కర్ స్కాంలో వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డికి ఈడీ నోటీసులు జారీ చేసింది. 22న విజయసాయిరెడ్డి హాజరు కావాల్సి ఉండగా.. మిథున్‌రెడ్డిని 23వ తేదీన రావాలని ఈడీ కబురు చేసింది. జగన్ హయాంలో అటు విజయసాయిరెడ్డి, ఇటు మిథున్‌రెడ్డి లిక్కర్ వ్యవహారంలో అత్యంత కీలకంగా వ్యవహరించారు. మధ్యలో విజయసాయిరెడ్డిని పక్కన పెట్టినా మిథున్‌రెడ్డి మాత్రం చివరి వరకూ ఆ వ్యవహారాల్లో అత్యంత కీలకంగా వ్యవహరించారు.



ఇప్పటికే లిక్కర్ స్కాంలో విజయసాయిరెడ్డి ఏ5గా ఉన్నారు. కానీ ఆయన తనను తాను విజిల్ బ్లోయర్ గా ప్రకటించుకుని ఏపీ ప్రభుత్వం నియమించిన సిట్‌కు అన్ని వివరాలు చెబుతూ సహకరిస్తున్నందున అరెస్టు చేయలేదు. కానీ మిథున్‌రెడ్డి మాత్రం సుప్రీంకోర్టు వరకూ వెళ్లినా రిలీఫ్ దొరకక తప్పనిసరిగా అరెస్టయ్యారు. అనూహ్యంగా ఏసీబీ కోర్టు బెయిల్ ఇవ్వడంతో బయటకు వచ్చారు. అయితే ఇప్పుడు ఆయనపై ఈడీ గురి పెట్టింది. లిక్కర్ స్కాం డబ్బులు లాండరింగ్ చేయడంలో మిథున్‌రెడ్డి అత్యంత కీలకమైన వ్యక్తి అని సిట్ గుర్తించింది. స్కాం డబ్బుల్ని సేకరించడరౌరూటింగ్ చేయడం.. వారం వారం వచ్చి జగన్ కు లెక్కలు చెప్పడం అన్నీ ఆయనచేసే వారన్న ప్రచారం ఉంది. ఈ లెక్కలన్నీ ఈడీ బయటకు తీసి ఆయనను ప్రశ్నించే అవకాశాలు ఉన్నాయి. విజయసాయిరెడ్డి తాను బలి కాకూడదని అనుకుంటున్నారు కాబట్టొ మొత్తం వెల్లడించే అవకాశాలు ఉన్నాయి. అదే జరిగితే ఈడీకి వీరంతా దొరికిపోతారు.

## నేడు తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన బి ఆర్ ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
నేడు తెలుగు దినపత్రిక నూతన క్యాలెండర్‌ను శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆరచవతీతీచస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు సోమవారం ఆల్విన్ కాలనీ డివిజన్ లో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాష సంస్కృతి పరిరక్షణలో తెలుగు దినపత్రికల పాత్ర ఎంతో కీలకమన్నారు. ప్రజలకు నిత్యం తాజా సమాచారం అందించడంలో మీడియా కీలకమైన భూమిక పోషిస్తోందని, ప్రభుత్వం ప్రజల మధ్య వారధిలా ఉంటూ పత్రికలు ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందేలా చూస్తుందని పేర్కొన్నారు. తమ పార్టీ పత్రికలకు చాలా ప్రాధాన్యత సరైన గౌరవం ఇస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు నాగన్న, ఉమామహేశ్, వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు రామకృష్ణ, కృష్ణ, రాజు, సాయిగౌడ్, మాధవరెడ్డి ప్రభృతులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి నేత మందుమూల సంతోష్ గుప్త పుట్టినరోజు వేడుకలు...

– శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన వడ్డేపల్లి...





**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్ పల్లి డివిజన్ భాజపా బూత్ అధ్యక్షులు మందుమూల సంతోష్ గుప్తా పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. జన్మదినం సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని మర్యాదపూర్వకంగా వారి కార్యాలయంలో కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు సంతోష్ గుప్తాను శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓ.బి.సి మోర్చా నాయకులు చెదురుపల్లి శ్రీనివాస్ గౌడ్, డివిజన్ నాయకులు శంకర్ రెడ్డి, కృష్ణప్రియ, ఫణీంద్ర శర్మ ,మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలకు మంచి నీరు రావడం లేదు మాధవరం రంగారావు





**భారతీయ వెలుగు కూకట్పల్లి**
హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సేవరేజ్ బోర్డ్ జనరల్ మేనేజర్ కార్యాలయం లో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రామకృష్ణ నగర్ రిక్షా పుల్లర్స్ కాలనీకి సంబంధించిన స్థానిక నాయకులతో కలిసి డీజీఎం శివ మేనేజర్ ప్రియాంక ను కలిసి రామకృష్ణ నగర్, రిక్షా పుల్లర్స్ కాలనీలో గత 25 రోజుల నుంచి వాటర్ సప్లై సరిగా రావట్లేదని వినతి పత్రం ఇచ్చిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు రంగారావు మాట్లాడుతూ గత 25 రోజుల నుంచి రిక్షా పుల్లర్స్ కాలనీ, రామకృష్ణ నగర్, హనుమాన్ నగర్, ప్రగతి నగర్, లలో వాటర్ సప్లై సరిగా రావడం లేదని ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని వీలైనంత తొందరగా సమస్యను పరిష్కరించకపోతే ప్రజలందరిని కలుపుకొని వాటర్ వర్క్సచవతీతీచఫీస్ దగ్గర ధర్నా చేస్తామని హెచ్చరించడం జరిగింది.
పాల్గొన్న వారి లో మాచర్ల భద్రయ్య, మధు, యూసఫ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వివి డివిజన్ లోని పలు ప్రాంతాలలో మంచినీరు సక్రమంగా సరఫరా కావడంలేదని వాటర్ అధికారులకు వినతిపత్రం అందజేత...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సేవరేజ్ బోర్డ్ జనరల్ మేనేజర్ కార్యాలయం లో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రామకృష్ణ నగర్, రిక్షా పుల్లర్స్ కాలనీకి సంబంధించిన స్థానిక నాయకులతో కలిసి డీజీఎం శివ మేనేజర్ ప్రియాంక లను కలిసి రామకృష్ణ నగర్, రిక్షా పుల్లర్స్ కాలనీలో గత 25 రోజుల నుంచి వాటర్ సప్లై సరిగా రావట్లేదని వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు వినతి పత్రం అందజేశారు.
ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ గత 25 రోజుల నుంచి రిక్షా పుల్లర్స్ కాలనీ, రామకృష్ణ నగర్, హనుమాన్ నగర్, ప్రగతి నగర్, లలో వాటర్ సప్లై సరిగా రావడం లేదని ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని వీలైనంత తొందరగా సమస్యను పరిష్కరించకపోతే ప్రజలందరిని కలుపుకొని వాటర్ వర్క్సచవతీతీచఫీస్ దగ్గర ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల భద్రయ్య, మధు, యూసఫ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కేబినెట్ నిర్ణయాలు ఇవే!

**– సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మేడారంలో కేబినెట్ భేటీ నిర్వహించిన వైనం**
**– 14 ప్రాంతాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలకు భూముల కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్న మంత్రి పొంగులేటి**
**– మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వెల్లడి**



తెలంగాణ కేబినెట్ సమావేశం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ములుగు జిల్లా మేడారంలోని హరిత హోటల్‌లో నిన్న జరిగింది. కేబినెట్ సమావేశం అనంతరం తీసుకున్న నిర్ణయాలను మంత్రులు సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు.
చరిత్రలో తొలిసారిగా మేడారంలో 27వ కేబినెట్ భేటీ నిర్వహించామని, మంత్రి సీతక్క చొరవతో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల ఏకాభిప్రాయంతో సమావేశం విజయవంతంగా సాగిందని పొంగులేటి చెప్పారు. ఈ సమావేశంలో ప్రభుత్వానికి సంబంధించిన 14 ప్రాంతాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలకు భూముల కేటాయింపునకు ఆమోదం తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు.
రాష్ట్రవ్యాప్తంగా గడువు పూర్తయిన 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు, 2,996 వార్డులు, డివిజన్లలో వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇప్పటికే డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఇచ్చిందని, దాని ఆధారంగా రెండు రోజుల క్రితమే రిజర్వేషన్లు ఖరారయ్యాయని చెప్పారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికలకు త్వరలోనే షెడ్యూల్ విడుదల చేసే దిశగా ముందుకెళ్లాలని నిర్ణయించామని స్పష్టం చేశారు.
అలాగే 2027 జులై 27 నుంచి ఆగస్టు 3 వరకు గోదావరి పుష్కరాలు జరగనున్న నేపథ్యంలో, వాటిని శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి చేయాలని కేబినెట్ నిర్ణయించినట్లు తెలిపారు. బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ సర్క్యూట్ ఏర్పాటు చేయనున్నట్లు, దీనికి సంబంధించిన కన్సల్టెన్సీ నివేదికను ఫిబ్రవరి 15లోపు సమర్పించనున్నట్లు చెప్పారు.
హైదరాబాద్ మెట్రో ఫేజ్ – 2 ఏ, బీ దశలపై కూడా కేబినెట్‌లో చర్చ జరిగిందని, భూసేకరణ కోసం రూ.2,787 కోట్ల కేటాయింపునకు ఆమోదం తెలిపినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. అలాగే ములుగు జిల్లాలో సాగునీరు అందించేందుకు పొట్లపూర్ ఎత్తిపోతల పథకానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపిందని వెల్లడించారు.

# వైకుంఠపురాలను అభివృద్ధి చేయండి...

– వి.ఎస్.ఎస్.ఎస్ ఫౌండర్, చైర్మన్ డా, సురభి శ్రీధర్





**భారతీయ వెలుగు గోదావరిఖని ప్రతినిధి**
ఎంత సంపాదించినా... ఎంత కూడా పెట్టినా... చివరకు పోయేది అక్కడికే... పోయిన రోజు... వెంటఏదీ రాదు... మంచి చెడు రెండు మాత్రమే వస్తాయి... ఇది మరిచిపోయి అది నాది ఇది నాది అంటూ డబ్బు వ్యామోహంలో పడి పరుగులు తీస్తున్నారు... పాలకులు తాను ఇంత సంపాదించాను ఇన్ని వేల కోట్లు.. వందల కోట్లు.. వేల ఎకరాలు.. సంపాదించాము అని చెప్పుకునే నేతలు... ఒక్కసారి వెనక్కి తిరిగి చూడండి ఆలోచించండి...
ప్రభుత్వాలు మారిన. హిందూ స్మశాన వాటికలో అభివృద్ధి కరువు. అంతిమయాత్రకు వచ్చేవారికోసం మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వాలు మారిన గోదావరిఖని, గోదావరి సమీపంలోని. హిందు స్మశాన వాటికలలో అభివృద్ధి లేకపోవడం వల్ల అంతిమ యాత్ర కు వచ్చేవారు, 11 రోజులపాటు కార్యక్రమాలు నిర్వహించేందుకు వచ్చే వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సరైన రోడ్డులు సరిగా లేకపోవడం, రోడ్డు మార్గంలో కంకర్ రాళ్లతో రోడ్డు ఏర్పాటు చేయడం వల్ల చనిపోయిన వ్యక్తి సంబంధించిన కుటుంబ సభ్యులు చెప్పులు లేకుండా ఆ కంకరపై నడవడం వల్ల గాయాలు ఏర్పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. విద్యుత్, నీటి సౌకర్యాలు లేకపోవడం, చెత్తాచెదారంతో నిండిపోవడం, మౌలిక సదుపాయాలు కొరవడటం వంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు అని, దహన సంస్కారాలు నిర్వహించడంలో తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు అని.వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మెన్ డాక్టర్ సురభి శ్రీధర్ ఆవేదన వ్యక్తం చేశారు. పాలకవర్గం పట్టించకపోక పోవడంతో ఏండ్లు గడుస్తున్న అభివృద్ధి నోచకపోవడనికి నిదర్శనం స్మశాన వాటిక ప్రాంతాలను చూస్తే తెలిసిపోతుంది అన్నారు. గత ప్రభుత్వం లో స్మశాన వాటిక అభివృద్ధి నోచుకోపోగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లో కూడా అభివృద్ధి నోచుకోవడం లేదని సురభి శ్రీధర్ విమర్శించారు. పేరుకే కార్పొరేషన్ తప్ప అభివృద్ధి లో శూన్యమని అన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపాలని పాలకవర్గం అధికారులు స్మశాన వాటిక అభివృద్ధి చర్యలు చేపట్టాలని స్మశాన వాటిక ఆవరణంలో మహిళలకు, పురుషులకు వేర్వేరుగా స్నానపు గదులు ఏర్పాటు చేయాలని. చుట్టు ప్రహరీ గోడ నిర్మించాలని. సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని. తాగునీరు, టాయిలెట్స్, ఎలచవతీతీచడి లైట్స్, స్మశాన వాటిక శుభ్రంగా ఉంచడం, భద్రత సిబ్బందిని ఏర్పాటు చేయడం. స్మశాన వాటిక ఆవరణంలో పూల మొక్కలు పెంచడం. చేయాలని. దాన సంస్కారాల కోసం ఉచితంగా కట్టెలు అందించాలని సంబంధిత అధికారులను శ్రీధర్ కోరారు.

# అధికారం చేపట్టిన తర్వాత ప్రతి విభాగంలో అనేక సంస్కరణలు: ఎమ్మెల్యే నల్లమిల్లి

– జన్మభూమి రైలు హాల్ట్ కు కృషి చేసిన ఎమ్మెల్యే కి సత్కారం

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి, అనపర్తి):**
కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ప్రతి విభాగంలో అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగిందని ధాన్యం కొనుగోలులో సీఎంఆర్ అమ్మకం విషయంలో రైతులకు మేలు జరిగే విధంగా ధాన్యం సొమ్ము కేవలం నాలుగు గంటల్లో రైతులకు ఖాతాల్లో పడే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం అనపర్తి ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే నల్లమిల్లి పాల్గొని అధికారం చేపట్టిన 16 నెలల కాలంలో అనపర్తి మండలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, వివిధ శాఖలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ అనపర్తి, పరిసర ప్రాంత ప్రజలు 30 ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న జన్మభూమి సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ హాల్ట్ రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి సహకారంతో సహకారం చేసుకోవడం జరిగిందని చెప్పారు. 2014లో ఎమ్మెల్యేగా ఉండగా అప్పటి ఎంపీ మురళీమోహన్ సహకారంతో రత్నాచల్, శేషాద్రి ఎక్స్ప్రెస్ హాల్ట్ రావడం జరిగిందని ఎమ్మెల్యే చెప్పారు. 2024లో





గెలిచిన వెంటనే ఎంపీ, నేను మొదటి నెలలోనే ప్రయత్నం మొదలుపెట్టి అనేక ప్రయత్నాలు అనంతరం జన్మభూమి ఎక్స్ప్రెస్ హాల్ట్ సాధించడం జరిగిందని ఆయన అన్నారు.

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో కూడా కూటమి ప్రభుత్వం అనేక మార్పులు తీసుకొచ్చిందని పేర్కొన్నారు. రహదారుల వ్యవస్థలో కూడా గత ప్రభుత్వానికి కూటమి ప్రభుత్వానికి ఎంత వ్యత్యాసం ఉందో గమనించాలని కోరారు. చేతకాని నాయకులు తన అసమర్ధతను సమర్థించుకోవడం కోసం ఏకంగా రోడ్లు బ్లాక్లిస్టులో పెట్టారంటూ కాలం గడిపారని బ్లాక్ లిస్టులో పెట్టిన రోడ్లకు నేడు నిధులు ఎలా మంజూరు అయ్యాయో వారే సమాధానం చెబితే బాగుంటుందని అన్నారు. ఒక పత్రికలో వచ్చిన ఆర్టికల్లో కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం పంపిన 38 జాతీయ రహదారుల లిస్టులో 12వ రోడ్డుగా అనపర్తి కెనాల్ రోడ్డు ఉందని చెప్పారు. జివిఆర్ కళాశాల ఆక్రమణ ఎలా ఉందో చూసామని ఎమ్మెల్యే చెప్పారు. మాజీ ఎమ్మెల్యే ఒక వీడియో చేస్తూ ఆంజనేయస్వామి గుడి గోడ కట్టించేస్తాను అన్నారని అంటే హోమియో ఆసుపత్రి భవనాన్ని కొట్టేస్తారా, పక్కన ఉన్న సిహెచ్ కొట్టేస్తారా సమాధానం చెప్పాలని అన్నారు. నా మీద చేస్తున్న అవినీతి ఆరోపణలు నిరూపించమని నిరూపిస్తే చేస్తానని పదేపదే చెబుతున్న స్పందన లేదని వీడియోలు మానేసి సవాల్ స్వీకరించాలని కోరుతున్నానని రామకృష్ణారెడ్డి అన్నారు. కాగా అనపర్తికి జన్మభూమి రైల్ హాల్ట్ తీసుకురావడం లో సఫలీకృతులైన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ వైస్ ఎంపీపీ పులగం బుల్లి రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు ఘనంగా సత్కరించారు.

# ముఖ్యమంత్రివా.. ముఠా నాయకుడివా.

**– సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్**
**.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజం**
**– బీఆరచవతీతీచస్ జెండా గద్దెలు కూల్చాలన్నారంటూ తీవ్ర ఆగ్రహం**
**– శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా సీఎం వ్యాఖ్యలున్నాయని ఆరోపణ**
**– సీఎం రేవంత్‌పై చర్యలు తీసుకోవాలని డీజీపీని డిమాండ్ చేసిన కేటీఆర్**
**– పాత బాస్ ఆదేశాలతోనే రేవంత్ పనిచేస్తున్నారని విమర్శ**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆరచవతీతీచస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విరుచుకుపడ్డారు. బీఆరచవతీతీచస్ జెండా గద్దెలను ధ్వంసం చేయాలంటూ సీఎం మాట్లాడడం ఏంటంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన ముఖ్యమంత్రి, హోంమంత్రి పదవుల్లో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. "ముఖ్యమంత్రివా లేక ముఠా నాయకుడివా" అని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధమైన బాధ్యతలను మరిచి, అసాంఘిక చర్యలను ప్రోత్సహించేలా మాట్లాడటం ద్వారా సీఎం తన స్థాయిని దిగజార్చుకున్నారని విమర్శించారు.
తెలంగాణ ప్రజల గుండెల్లో గులాబీ జెండాకు ఉన్న స్థానాన్ని చూసి ముఖ్యమంత్రికి మైండ్ బ్లాక్ అయినట్లుందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రెండేళ్లలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ అయిందని, తీవ్ర ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందని ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే సీఎంకు మతిభ్రమించిందని, ఆయన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని అన్నారు.
సోషల్ మీడియాలో చిన్న పోస్టు పెడితేనే కేసులు పెట్టి అరెస్టులు చేసే పోలీసు శాఖ, ఇప్పుడు నేరుగా హింసను ప్రేరేపించేలా మాట్లాడిన ముఖ్యమంత్రిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలపై రాష్ట్ర డీజీపీ తక్షణమే స్పందించి, సీఎంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆరచవతీతీచస్ పక్షాన డిమాండ్ చేశారు.
కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఉంటూ రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీ పాట పాడటం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని కేటీఆర్ ఆరోపించారు. గత రెండేళ్లుగా తన పాత బాస్ ఆదేశాల మేరకే తెలంగాణ జలహక్కులను కాలరాశారని, నేటి వ్యాఖ్యలతో ఆయన నిజస్వరూపం బట్టబయలైందని అన్నారు. కాంగ్రెస్ మునిగిపోయే నావ అని అర్థం కావడంతోనే, దాని నుంచి బయటకు దూకేందుకు రేవంత్ రంగం సిద్ధం చేసుకుంటున్నారని విమర్శించారు.
ఒకవైపు బీజేపీతో చీకటి ఒప్పందాలు, మరోవైపు టీడీపీని రాష్ట్రంపై రుద్దే ప్రయత్నాలను తెలంగాణ సమాజం తిప్పికొడుతుందని హెచ్చరించారు. నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో తెలంగాణకు ద్రోహం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని కేటీఆర్ స్పష్టం చేశారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
మంగళవారం జనవరి 20, 2026

# జాగో భాగ్యనగర్... ఛలో బాలాపూర్...

**– ధర్మ రక్షణ సభ " విజయవంతం చేయండి...**
**– గణేష్ ఉత్సవ కమిటీ కన్వీనర్ పోరెడ్డి బుచ్చిరెడ్డి**





**భారతీయ వెలుగు శేరిలింగంపల్లి**
గణేష్ సేన ఆధ్వర్యంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సహకారంతో ఈనెల 24వ తారీకు జరగబోయే జాగో భాగ్యనగర్ ఛలో బాలాపూర్ ధర్మ రక్షణ సభ విజయవంతం చేయుటకు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి శేరిలింగంపల్లి నియోజకవర్గం కన్వీనర్ పోరెడ్డి బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో అసెంబ్లీ స్థాయి సమావేశం దీప్తి శ్రీనగర్ ధర్మపురి క్షేత్రంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి రాష్ట్ర అధ్యక్షులు రాఘవ రెడ్డి , భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి బద్దం మహిపాల్ రెడ్డి , సీనియర్ నాయకులు ఆనంద్ గుప్తా పాల్గొన్నారు,వారు మాట్లాడుతూ..... శేరిలింగంపల్లి అసెంబ్లీ నుండి అధిక సంఖ్యలో "జాగో భాగ్యనగర్ ఛలో బాలాపూర్" – "ధర్మ రక్షణ సభ " పాల్గొని విజయవంతం చేయాలి , మన భాగ్యనగరంలో బంగ్లాదేశ్ మరియు రోహింగ్యా ముస్లిం చొరబాటుదారులను అరెస్ట్ చేసి తిప్పిపంపించాలి ,భాగ్యనగరం లో వారి ఆగడాలకు అంతు లేకుండా పోతుంది,హిందువులను ఆర్థికంగా, కులవృత్తులకు వారి వ్యాపారులకు ఇబ్బంది కలిగిస్తూ, లవ్ జిహాద్ , ఆర్థిక జిహాద్ , హిందూ సంస్కృతి మరియు హిందూ పండుగలకు , ధర్మంపై దాడి చేయడంతో , హిందువులు చాలా ఇబ్బందులు పడుతున్నారు,కావున హిందువులు ఒక్కటవ్వండి – ఐక్యత చాటండి , అక్రమ చొరబాటులను అరెస్ట్ చేసి తిప్పిపంపే వరకు పోరాటం చేయాలి,
ఈ కార్యక్రమంలో బి జి యు ఎస్ మాజీ కన్వీనర్ రాచమల్ల నాగేశ్వర్ గౌడ్ , మూల అనిల్ గౌడ్ , మాణిక్ రావు , మహేష్ యాదవ్, డివిజన్ కన్వీనర్లు ఇతర నాయకులు పాల్గొన్నారు, మరియు జరగబోయే కార్యక్రమానికి సంబంధించి ఉత్సవసమితి పెద్దలతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది.

# గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడిగా వాలే శెట్టి క్రాంతి నియామకం





**భారతీయ వెలుగు హైదరాబాద్ బ్యూరో రామచంద్రపురం:**
పటానని కి చెందిన వాలే శెట్టి క్రాంతిని రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఈ మేరకు నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షుడు సంగమేశ్వర్, రాష్ట్ర అధ్యక్షుడు దినేష్ పాటిల్, ప్రధాన కార్యదర్శి రాజప్ప అందజేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ సభ్యులు, క్రమశిక్షణ కమిటీ సభ్యులు శెట్టి శివకుమార్ పాల్గొన్నారు. ఈ బాధ్యతను అప్పగించిన సంఘం నాయకత్వానికి, సమాజ సభ్యులకు వాలే శెట్టి క్రాంతి కృతజ్ఞతలు తెలిపారు. సమాజ అభివృద్ధి, సంఘ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# గాజా శాంతి సంఘంలోకి భారత్‌కు ట్రంప్ ఆహ్వానం!

**– గాజాలో పాలన, పునర్నిర్మాణ ప్రక్రియలను పర్యవేక్షించేందుకు 'బోర్డ్ ఆఫ్ పీస్' ఏర్పాటు చేసిన ట్రంప్**
**–గాజా 'బోర్డ్ ఆఫ్ పీస్'లో చేరేందుకు ట్రంప్ నుంచి తమకూ ఆహ్వానం అందిందన్న పాకిస్థాన్**
**–పాకిస్థాన్ ఎలాంటి పాత్ర పోషించినా అది తమకు ఆమోదయోగ్యం కాదన్న ఇజ్రాయిల్**



ఇజ్రాయిల్ – హమాస్ యుద్ధం కారణంగా తీవ్రంగా నష్టపోయిన గాజా ప్రాంతంలో పాలన, పునర్నిర్మాణ ప్రక్రియలను పర్యవేక్షించేందుకు ఏర్పాటు చేసిన 'బోర్డ్ ఆఫ్ పీస్'లో భాగస్వాములు కావాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత దేశానికి ఆహ్వానం పంపినట్లు సమాచారం. జనవరి 15న ప్రకటించిన 20 అంశాల గాజా శాంతి ప్రణాళికలో భాగంగా ఈ బోర్డును ఏర్పాటు చేశారు. ఈ బోర్డుకు ట్రంప్ స్వయంగా అధ్యక్షత వహిస్తుండగా, గాజా పాలన బాధ్యతలను పాలస్తీనా టెక్నోక్రాట్ కమిటీ నిర్వహించనుంది. పాలసీ సూచనలు, సలహాలు అందించేందుకు ఒక ఎగ్జిక్యూటివ్ బోర్డు కూడా ఇందులో భాగంగా ఉంటుంది.
భారతదేశానికి ఇజ్రాయిల్, పాలస్తీనా రెండింటితోనూ స్నేహ సంబంధాలు ఉండటం, ఇజ్రాయిల్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగుతుండటం ఈ ఆహ్వానానికి ప్రాధాన్యం చేకూరుస్తున్నాయి. గాజా యుద్ధం తరువాత మానవతా సహాయం పంపిన తొలి దేశాల్లో భారత్ ఒకటిగా నిలిచింది.
ఇదే సమయంలో గాజా 'బోర్డ్ ఆఫ్ పీస్'లో చేరేందుకు తమకు కూడా ట్రంప్ నుంచి ఆహ్వానం అందిందని పాకిస్థాన్ ప్రకటించింది. అయితే, భారత్‌లోని ఇజ్రాయిల్ రాయబారి రూవెన్ అజార్ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో స్పందిస్తూ, గాజా భవిష్యత్తు విషయంలో పాకిస్థాన్ ఎలాంటి పాత్ర పోషించినా అది ఇజ్రాయిల్‌కు ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు.
ట్రంప్ ప్రతిపాదనపై ప్రపంచ దేశాలు ఆచితూచి స్పందిస్తున్నాయి. సుమారు 60 దేశాలకు ఆహ్వానాలు పంపినట్లు తెలుస్తుండగా, ఇప్పటివరకు హంగేరి మాత్రమే ఈ బోర్డులో చేరేందుకు అంగీకరించింది. ఈ బోర్డు ఏర్పాటు ఐక్యరాజ్యసమితి పాత్రకు భంగం కలిగించవచ్చని ఐరోపా దేశాల దౌత్యవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
మరోవైపు గాజా ఎగ్జిక్యూటివ్ బోర్డులో టర్కీ విదేశాంగ మంత్రి హకాన్ ఫిదాన్, ఐక్యరాజ్యసమితి మధ్యప్రాచ్య శాంతి సమన్వయకర్త సిగ్రిడ్ కాంగ్, యూఏఈ మంత్రి రీమ్ అల్ హషిమీ, ఖతార్, యూఏఈకి చెందిన ఉన్నతాధికారులు సభ్యులుగా ఉన్నారు. అలాగే ఇజ్రాయిల్–సైప్రస్ వ్యాపారవేత్త యాకిర్ గాబే కూడా బోర్డులో చోటు దక్కించుకున్నారు.
అయితే బోర్డు కూర్పుపై ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. టర్కీ, ఖతార్ ప్రతినిధులు ఉండటాన్ని ఇజ్రాయిల్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలుస్తోంది.

# గత 14 ఏళ్లలో లేనంతగా అవినీతి కేసులు






**భారతీయ వెలుగు హైదరాబాద్ బ్యూరో**
హైదరాబాద్లో ఏసీపీ డీజీ చారు సిన్హా అవినీతి నిరోధక శాఖ కేసుల దర్యాప్తుపై సమీక్ష నిర్వహించారు. 2025 చివరి త్రైమాసికంలో గత 14 ఏళ్లతో పోలిస్తే ఎక్కువ కేసులు నమోదయ్యాయని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా అద్భుత పనితీరు కనబరిచిన అధికారులకు రివార్డులు అందజేశారు. అవినీతి దేశాన్ని గుల్లచేస్తోందని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేందుకు పారదర్శకంగా పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. దర్యాప్తులు వృత్తిపరంగా, న్యాయంగా, సమగ్రంగా జరగడమే లక్ష్యమని, విచారణ నైపుణ్యాలు, సాంకేతికత వినియోగంపై దృష్టి సారించాలని సూచించారు.

# ప్రజా సమస్యలు పట్టించుకోని ప్రజాప్రతినిధులు...

**– హైదర్‌నగర్ చెరువు నిర్లక్ష్యంపై జోనల్, డిప్యూటీ కమిషనర్లకు ఫిర్యాదు...**
**– తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన బీఆర్ఎస్ నాయకుడు సిందం శ్రీకాంత్ యాదవ్...**



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హైదర్‌నగర్ చెరువు తీవ్ర నిర్లక్ష్యానికి గురై చెత్త, మలినాలు, కలుపు మొక్కలతో నిండిపోయి దోమల పెంపక కేంద్రంగా మారిందని దోమల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్న స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని దీనిపై జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోన్ జోనల్ కమిషనర్, ఆల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌లకు సోమవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిందం శ్రీకాంత్ యాదవ్ వినతి పత్రం అందజేశారు.
ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ లేక చెరువు నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం వల్ల హైదర్‌నగర్, రామ్ నరేష్ నగర్, బృందావన్ కాలనీ, పరాంత్ నగర్, నందమూరి నగర్ తదితర ప్రాంతాల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దోమల బెడద కారణంగా ప్రజలు డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధుల భయంతో జీవించాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. సాయంత్రం 5 గంటల తరువాత బయటకు రావడం కూడా కష్టంగా మారిందని, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రజలు పలుమార్లు ఫిర్యాదులు చేసినా జీహెచ్ఎంసీ అధికారుల నుంచి స్పందన లేకపోవడం బాధాకరమని విమర్శించారు.
ఈ సందర్భంగా జోనల్, డిప్యూటీ కమిషనర్లను ఉద్దేశించి హైదర్‌నగర్ చెరువును తక్షణమే శుభ్రం చేయాలని, చెత్త, కలుపు మొక్కలను తొలగించి యాంటీ లార్వా చర్యలు, ఫాగింగ్ కార్యక్రమాలు వెంటనే చేపట్టాలని శ్రీకాంత్ యాదవ్ డిమాండ్ చేశారు. అధికారులు ఇకనైనా బాధ్యతగా స్పందించకపోతే, ప్రజలతో కలిసి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు, నిరసనలు చేపడతామని, అవసరమైతే పై అధికారులను ఆశ్రయించి న్యాయపరమైన చర్యలకు కూడా వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నక్క శ్రీనివాస్, వెంకటేష్ యాదవ్, షేక్ షరీఫ్, సాదా రమేష్, సాధ దానయ్య, సాద రాజు, యాదుళ్ళ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయం



**భారతీయ వెలుగు, హైదరాబాద్, జనవరి 19:**
పర్యావరణ పరిరక్షణ కోసం ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి అన్నారు. దేశంలో ఏ సంస్థ, ఏ వ్యక్తీ చేయలేని విధంగా గత 14 ఏళ్లుగా ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న పర్యావరణ ఉద్యమం గొప్పదని, దీనికి నా సంపూర్ణ మద్దతు ఉంటుందని చెప్పారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసీల పండుగైన మేడారం సమ్మక్క –సారలమ్మ మహా జాతర –2026 (జనవరి 28 నుండి 31 వరకు) ను జాతీయ స్థాయిలో గుర్తించేలా, ప్రపంచవ్యాప్త గుర్తింపు కోసం 22 భారతీయ భాషలలో రూపొందించిన 'స్వచ్ఛ మేడారం' పోస్టర్లు, క్లాత్ బ్యానర్లను సోమవారం హిమాయత్ నగర్ లో
సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సిహెచ్. భద్ర, ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి,ఎండి. రెజ్వాన్, డాక్టర్ ఏ. జోత్స్నారావు, సిహెచ్. సాగర్ సుమెర్ తదితరులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేను ఇండోర్ జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన సమయంలో ప్రజల మద్దతుతో స్వచ్ఛ ఇండోర్ నగరానికి రూపకల్పన చేశానని, వరుసగా ఎనిమిది సార్లు దేశంలోనే అత్యుత్తమ స్వచ్ఛ నగరంగా ఇండోర్ నిలవడం, అనేక అంతర్జాతీయ పురస్కారాలు పొందడం మనందరికీ గర్వకారణ మన్నారు. ఆ స్ఫూర్తితోనే నేడు ప్రపంచ పర్యావరణ సంస్థ పనిచేస్తుండడం సంతోషకర మన్నారు. దేశవ్యాప్తంగా కోట్లాదిమంది భక్తులు తరలివచ్చే మేడారం మహా జాతరను ప్లాస్టిక్, కాలుష్య రహితంగా తీర్చి దిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. దీనికి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ఈ ప్రయత్నానికి సహకరించాలని అయన పిలుపునిచ్చారు. సంస్థ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్. భద్ర,కలయిక ఫౌండేషన్ చైర్మన్ చీరాల నారాయణ మాట్లాడుతూ
ప్రస్తుతం ప్రపంచ మానవాళి ముందున్న అతిపెద్ద సమస్య పర్యావరణ కాలుష్యమని. దీనిని నివారించేందుకు ప్రపంచ పర్యావరణ సంస్థ, స్వచ్ఛ ఇండోర్ రూపశిల్పి పరికిపండ్ల నరహరి స్ఫూర్తితో పనిచేయడం హర్ష నియమన్నారు. స్వచ్ఛ మేడారం లక్ష్యంగా జరుగుతున్న ఈ మంచి కార్యక్రమంలో మనందరం భాగస్వాములం అవుదామని విజ్ఞప్తి చేశారు.

# కాలనీలా అభివృద్ధి దేయం వెంకటేష్ గౌడ్

**– ప్రజా సమస్యలే పరిష్కారంగా అభివృద్దే లక్ష్యంగా**
**– దత్తాత్రయ కాలనీ ప్రజా సమస్యలపై పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్**





**భారతీయ వెలుగు కూకట్పల్లి**
124 అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని దత్తాత్రయ కాలనీ లో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి మరియు చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనుల పై డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ గారు జి.ఎచ్.ఎమ్.సి అధికారులు మరియు కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా కాలనీలో ఉన్న పెండింగ్ అభివృద్ధి పనులకు సంబంధించిన వినతి పత్రాలను కాలనీ వాసులు కార్పొరేటర్ గారికి అందించడం జరిగింది.
ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దత్తాత్రయ కాలనీలో దాదాపు తొంబై శాతం అభివృద్ధి పనులు పూర్తైనట్లు కాలనీ వాసులే చెప్పడం సంతోషించదగ్గ విషయం అని అన్నారు. డివిజన్ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, దశల వారిగా అభివృద్ధి పనులు చేపడుతామని, కాలనీలో పెండింగ్లో ఉండి అసంపూర్తిగా మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కాలనీ వాసులు తన దృష్టికి తీసుకువచ్చిన రోడ్లు, డ్రైనేజీ, త్రాగు నీరు, వీధి దీపాలు, పారిశుద్యం వంటి పెండింగ్ ఉన్న సమస్యలను శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని అన్నారు. అదేవిధంగా కాలనీ వాసులు అందరూ కలిసి కాలనీ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని, కాలనీ వాసులందరి సమిష్టి కృషి తో ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దుతామని కార్పొరేటర్ తెలియచేసారు. కాలనీలోని ఒక గల్లీలో మంజీరా నీటీలో డ్రైనేజీ నీరు కలిసి త్రాగునీరు కలుషితం అవ్వతుందని కాలనీ మహిళలు సమస్యను కార్పొరేటర్ దృష్టికి తీసుకురగా కార్పొరేటర్ వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించి సమస్యను త్వరలో పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా త్రాగునీరు అందించాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, గోపాల్, జగదీష్, సత్యనారాయణ, వెంకటేష్ గౌడ్, వీరేషం, అశోక్, నాగభూషణం, కృపాకర్ గౌడ్, లింగం, సత్తయ్య, ఎమ్.డి మోసిన్, హరి, శ్రీకాంత్, లక్ష్మణ్ రావు, రామకృష్ణ, యాదగిరి.
జి.ఎచ్.ఎమ్.సి అధికారులు వాటర్ వర్క్స్ మేనేజర్ ఝాన్సీ, ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, సూపర్వైజర్ శివ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ కు 'మిస్టర్ టీన్ ఆఫ్ సౌత్ ఇండియా ఫస్ట్ రన్నరప్' అవార్డు




**భారతీయ వెలుగు,హైదరాబాద్, జనవరి 19:**
అరోరా యూనివర్సిటీలో బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్న 19 ఏళ్ల ఈషాన్ గణేష్ యెల్దే ప్రతిష్టాత్మకమైన 'మిస్టర్ టీన్ ఆఫ్ సౌత్ ఇండియా -- ఫస్ట్ రన్నరప్' అవార్డును గెలుచుకున్నాడు. ప్రముఖ ఫ్యాషన్ లుక్స్ పేజెంట్ కౌశల్ మందా మార్గదర్శకత్వంలో నిర్వహించిన 'ది లుక్స్ పేజెంట్'లో పాల్గొని తన వ్యక్తిత్వం, ఆత్మవిశ్వాసం ప్రదర్శనతో న్యాయనిర్ణేతలను, ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. ఈషాన్ గణేష్ సాధించిన ఈ అద్భుత విజయం యువతకు స్ఫూర్తిగా నిలుస్తోందని పలువురు ప్రశంసించారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈషాన్ గణేష్ కు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు, బంధువులతో పాటు తెలంగాణ బజరంగ్ సేన అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు, బజరంగ్ సేన మహిళా అధ్యక్షురాలు వాణి, కృష్ణవేణి, బజరంగ్ సేన రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ప్రభు బిరదార్, బాలాజీ, నరేష్, విజయ్ తదితరులు అభినందనలు తెలియజేశారు.

# మంత్రి వివేక్‌ని అడ్డుకున్న భూ నిర్వాసితులు

**మంచిర్యాల,జనవరి19**
జిల్లాలోని చెన్నూరు పట్టణంలో మంత్రి వివేక్ ను, అధికారులను భూ నిర్వాసితులు నిలదీశారు. నూతన ఏటీసీ అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ భవనానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన భూనిర్వాసితులు మాట్లాడుతూ ఏటీసీ భవన నిర్మిస్తున్న ప్రాంత భూములు తమవని తమకు కనీస సమాచారం లేకుండా భూములను ప్రభుత్వం లాక్కోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక దశలో కలెక్టర్ భూనిర్వాసితులపై మండిపడ్డారు, ఈ భూములన్ని ప్రభుత్వ భూములని, ఎలా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ప్రశ్నించారు. ఎవరికి డబ్బులు ఇచ్చారు. వాళ్లని అడగాలని మండిపడ్డారు. అదేవిధంగా చెన్నూరు పట్టణంలో చెన్నూరు మున్సిపాలిటీలోని పలు వార్డులలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభానికి వచ్చిన మంత్రికి మహిళలు నిలదీశారు. తమకు సంక్షేమ పథకాలు రావడం లేదంటూ మండిపడ్డారు. పట్టణంలో సరైన రోడ్లు, నాళాలు త్రాగునీటి వసతులు లేవని వివరించారు.

# సైబర్ బాధితులకు భరోసా.. తెలంగాణ పోలీసుల

**సి మిత్ర హైదరాబాద్, తెలంగాణ పోలీసులు**




**భారతీయ వెలుగు బ్యూరో హైదరాబాద్, జనవరి19 :** సైబర్ మోసాలు రోజురోజుకు పేచు మీరుతున్నాయి..సైబర్ నేరాల సంఖ్య పుట్ట పెరిగినట్లు పెరుగుతున్న నేపథ్యంలో, బాధితులకు భరోసా కల్పించే విధంగా సీ-మిత్ర కార్యక్రమానికి హైదరాబాద్ పోలీసులు శ్రీకారం చుట్టారు.టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మానవీయ దృక్పథాన్ని మేళవించి రూపొందించిన ఈ కార్యక్రమం ప్రజలకు భరోసాగా నిలుస్తోంది.

**సైబర్ బాధితులకు భరోసా.. పోలీసుల వినూత్న కార్యక్రమం**

సైబర్ నేరాల బాధితులకు భరోసా కల్పించే దిశగా హైదరాబాద్ పోలీసులు మరో కీలక ముందడుగు వేశారు. బాధితులు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, ఇంటి నుంచే ఫిర్యాదు చేసేలా రూపొందించిన వినూత్న కార్యక్రమమే 'సీ-మిత్ర. ఈ కార్యక్రమం ప్రారంభమైన కొద్ది రోజుల్లోనే ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది.

**10 రోజుల్లోనే 1000 మందికి ఫోన్ కాల్స్..**

జనవరి 9వ తేదీన సీ-మిత్ర కార్యక్రమం అధికారికంగా ప్రారంభమైంది. ఇది అమల్లోకి వచ్చిన మొదటి 10 రోజుల్లోనే దాదాపు 1000 మంది సైబర్ బాధితులకు ఫోన్ కాల్స్ చేసినట్లు హైదరాబాద్ పోలీసులు వెల్లడించారు. రోజుకు సగటున 100 మంది బాధితులతో వర్చువల్?గా పోలీసులు సంభాషిస్తున్నారని పేర్కొన్నారు.

**వర్చువల్ పోలీసుల సేవలు**

సీ-మిత్రలో ప్రత్యేకంగా నియమించిన వర్చువల్ పోలీస్ బృందం, సైబర్ బాధితులతో నేరుగా మాట్లాడుతున్నారని హైదరాబాద్ పోలీసులు తెలిపారు. నేరం ఎలా జరిగిందో తెలుసుకోవడం, అవసరమైన వివరాలు సేకరించడం, ఫిర్యాదు ఎలా చేయాలో మార్గనిర్దేశం చేయడం వంటి సేవలు అందిస్తున్నామని అన్నారు. దీంతో బాధితుల్లో భయం తగ్గి, పోలీసులపై నమ్మకం పెరుగుతోందని అధికారులు చెబుతున్నారు. సీ-మిత్ర కార్యక్రమంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ( ఎ ఐ) కీలక పాత్ర పోషిస్తోందని చెప్పుకొచ్చారు. ఇప్పటికే 200కి పైగా ఫిర్యాదు డ్రాఫ్ట్?లు సిద్ధం చేశామని పోలీసులు వెల్లడించారు. బాధితుల సమాచారం ఆధారంగా ఆటోమేటిక్?గా కంప్లైంట్ ముసాయిదా తయారు చేసినట్లు తెలిపారు. ఈ డ్రాఫ్ట్?లు బాధితులకు పంపించి, వారు సంతకం చేసిన తర్వాత తదుపరి చర్యలు చేపడుతున్నామనిపేర్కొన్నారు.

**100కి పైగా ఎఫఛవతీతీచఆర్ల నమోదు**

ఇప్పటివరకు 100కి పైగా ఎఫఛవతీతీచఆర్?లు నమోదు చేశారని పోలీసులు తెలిపారు. సైబర్ నేరాలపై చట్టపరమైన చర్యలు ప్రారంభించారమని, ఇది సీ-మిత్ర కార్యక్రమం విజయానికి నిదర్శనంగా అధికారులు పేర్కొంటున్నారు. సీ-మిత్రలో మరో కీలక అంశం ఏమిటంటే.. బాధితులు 1930 హెల్ప్?లైన్ నంబర్?కు కాల్ చేసి జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్?లో ఫిర్యాదు నమోదు చేస్తే, వెంటనే సీ-మిత్ర బృందం స్పందిస్తోంది. ఎఫఛవతీతీచఆర్ నమోదు అయిన తర్వాత, దాని కాపీని నేరుగా బాధితుల మొబైల్?కు మెసేజ్ రూపంలో పంపిస్తున్నారు. దీంతో పారదర్శకత పెరిగి, బాధితులకు పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుంది.

**పోస్టు లేదా కొరియర్ ద్వారా ఫిర్యాదు**

డిజిటల్ సదుపాయాలు లేని బాధితుల కోసం కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బషీర్?బాగ్ సైబర్ క్రైమ్ స్టేషన్??లో సంతకం చేసిన ఫిర్యాదు పత్రాలను పోస్టు లేదా కొరియర్ ద్వారా పంపే వెసులుబాటు కల్పించారు. సీ-మిత్ర కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు 24 మంది సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. రెండు షిఫ్ట్?ల్లోసేవలు అందిస్తున్నారు. బాధితుల కోసం ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు వర్చువల్ హెల్ప్?డెస్క్ అందుబాటులో ఉంది. ఈ సమయంలో సైబర్ నేరాలకు సంబంధించిన అన్ని సందేహాలకు సీ-మిత్ర బృందం సమాధానాలు ఇస్తోంది.సైబర్ నేరాలపై ఫిర్యాదు చేయడానికి భయపడే వారు చాలా మంది ఉంటారు. అయితే సీ-మిత్ర కార్యక్రమం ద్వారా బాధితుల్లో భరోసా, పోలీసులపై నమ్మకం, ఫిర్యాదు చేయాలనే ధైర్యం పెరిగిందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పంజాబీ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా 'లోహ్రీ సగన వేడుకలు'





**భారతీయ వెలుగు, హైదరాబాద్, జనవరి 19:** పంజాబీ సేవా సమితి 27వ 'లోహ్రీ సగన' వేడుకలు సికింద్రాబాద్ లోని తివోలి గార్డెన్స్ ఘనంగా జరిగాయి. అద్భుతమైన సాంస్కృతిక ప్రదర్శనలు, పంజాబీ సమాజం సభ్యులతో ఉత్సాహభరితంగా ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ హాజరయ్యారు. సాంప్రదాయ భోగి మంటలను ముఖ్యఅతిథితో పాటు పంజాబీ సేవా సమితి ప్యాట్రన్స్ రవి ఓహ్రీ, డి.ఎన్.గౌరీ, ప్రేమ్ కపూర్, రమేష్ పాసి, పంజాబీ సేవా సమితి అధ్యక్షుడు దీపక్ కుమార్ జైరత్, పూర్వ అధ్యక్షులు పాల్ శర్మ, యోగేష్ సర్వాల్, పర్దీప్ లూంబా, సునీల్ పూరి, ఉమేష్ థక్రాల్, ఉపాధ్యక్షులు జగ్మోహన్ సచ్దేవా, నవీన్ పాసి, అనూప్ ఫాకే, రోమి అరోరా, కోశాధికారి యోగేష్ సర్వాల్, జనరల్ సెక్రటరీ రాజ్ కుమార్ గనోత్రా, జాయింట్ సెక్రటరీ అమిత్ ఖర్బందా, అడ్వైజరీ కమిటీ సభ్యుడు ముఖేష్ అరోరా తదితరులు వేడుకలను ప్రారంభించారు. పంజాబీ ఆచారం ప్రకారం నువ్వులు, బెల్లం, మొక్కజొన్నలు, వేరుశెనగలను పవిత్ర అగ్నిలో భక్తితో సమర్పించారు. అనంతరం ప్రజాశ్రేయస్సు, సామరస్యం, ఆశీర్వాదాల కోసం ప్రార్థనలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ మాట్లాడుతూ పంజాబీ సేవా సమితి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు మన సంస్కృతి, వారసత్వాలను భవిష్యత్ తరాలకు తెలియజేసేందుకు దోహదపడతాయన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఉండే ప్రజలు తమ సంస్కృతి సాంప్రదాయాలను ముందుకు తీసుకుపోతూ విలువలతో కూడిన మెరుగైన జీవితాన్ని గడపాలన్నారు. సాయంత్రం పంజాబీ కమ్యూనిటీ యువత ఆకట్టుకునే సాంస్కృతిక ప్రదర్శనలతో పాటు ఉత్సాహభరితమైన సంగీత ప్రదర్శనలు, పంజాబీ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని వారు ప్రదర్శించారు. పంజాబీ కమ్యూనిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ వేడుకకు హాజరయ్యారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ వడ్డించిన పంజాబీ రుచికరమైన వంటకాలను ఆస్వాదించారు. సమాజ ఐక్యత యొక్క బలమైన భావాన్ని పెంపొందించడంతో పాటు కార్యక్రమానికి హాజరైన ప్రతినిధులు ప్రశంసించారు. కార్యక్రమంలో పంజాబీ సేవా సమితి ఎగ్జిక్యూటివ్ సభ్యులు గుల్షన్ పస్రిజా, రమేష్ తనేజా, నితిన్ టాండన్, విశాల్ భాటియా, జైపాల్ ఖురానా, మహిళా విభాగం సభ్యులు ప్రీతా అరోరా, నందా మల్హోత్రా, రష్మి ఖన్నా, మెహ్రా, షైలీ కపూర్, రచిత్ పూరి, సమితిలోని ప్రముఖులు పాల్గొన్నారు.

## నేడు టీడబ్ల్యూజేఎఫ్ హైదరాబాద్ జిల్లా సమావేశం



**భారతీయ వెలుగు, హైదరాబాద్, జనవరి 19:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) హైదరాబాద్ జిల్లాస్థాయి సమావేశం ఈనెల 20 వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు రాంనగర్ లోని రాజ్ ఫంక్షన్ హాల్ లో జరుగుతుందని ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య తెలిపారు. ఈ సమావేశంలో హైదరాబాద్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 32 జిల్లాల్లో మాదిరిగా హైదరాబాద్ జిల్లాలో ఫెడరేషన్ కమిటీ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయని, ఇందులో భాగంగా ఇటీవల హైదరాబాద్ లో పనిచేస్తున్న అనేక మంది ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులతో సమాలోచన చేయడం జరిగిందని తెలిపారు. ఈనెల 20న జరిగే సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు, పలువురు హైదరాబాద్ సీనియర్ జర్నలిస్టులు పాల్గొంటారని,ఈ సందర్భంగా జిల్లా అడ్ హక్ కమిటీ వేయడం జరుగుతుందని తెలిపారు. సభ్యత్వ నమోదు అనంతరం జిల్లా మహాసభ, నూతన కమిటీ ఎన్నిక జరుగుతుందని మామిడి సోమయ్య తెలిపారు. హైదరాబాద్ లో పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఈ సమావేశంలో పాల్గొని టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వం తీసుకోవాలని ఆయన కోరారు.

## ప్రజా సమస్యలే పరిష్కారంగా అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతాం... కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి** ప్రజా సమస్యలే పరిష్కారంగా అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతాం అని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు. దత్తాత్రయ కాలనీలో ప్రజా సమస్యలపై కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ సోమవారం పాదయాత్ర నిర్వహించారు. ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని దత్తాత్రయ కాలనీ లో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనుల పై దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎమ్.సి అధికారులు, కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కాలనీలో ఉన్న పెండింగ్ అభివృద్ధి పనులకు సంబంధించిన వినతి పత్రాలను కాలనీ వాసులు కార్పొరేటర్ కి అందించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దత్తాత్రయ కాలనీలో దాదాపు తొంబై శాతం అభివృద్ధి పనులు పూర్తైనట్లు కాలనీ వాసులే చెప్పడం సంతోషంచదగ్గ విషయం అని అన్నారు. డివిజన్ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, దశల వారిగా అభివృద్ధి పనులు చేపడుతామని, కాలనీలో పెండింగ్లో ఉండి అసంపూర్తిగా మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కాలనీ వాసులు తన దృష్టికి తీసుకువచ్చిన రోడ్లు, డ్రైనేజీ, త్రాగు నీరు, వీధి దీపాలు, పారిశు ద్యం వంటి పెండింగ్ ఉన్న సమస్యలను శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని అన్నారు. అదేవిధంగా కాలనీ వాసులు అందరూ కలిసి కాలనీ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని, కాలనీ వాసులందరి సమిష్టి కృషి తో ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దుతామని కార్పొరేటర్ తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సమ్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, గోపాల్, జగదీష్, సత్యనారాయణ, వెంకటేష్ గౌడ్, వీరేషం, అశోక్, నాగభూషణం, కృపాకర్ గౌడ్, లింగం, సత్తయ్య, ఎమ్.డి మోసిన్, హరి, శ్రీకాంత్, లక్ష్మణ్ రావు, రామకృష్ణ, యాదగిరి.

జి.ఎచ్.ఎమ్.సి అధికారులు వాటర్ వర్క్స్ మేనేజర్ ఝూన్సీ, ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, సూపర్వైజర్ శివ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత: మాజీ ఎమ్మెల్యే "సత్తి"

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**




ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైఎస్సార్సీపీ అనపర్తి నియోజకవర్గం కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఆదివారం అనపర్తి మండలం కుతుకులూరు లో జరిగిన పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ ఎన్ని దాడులు, ఇబ్బందులు పెట్టిన కండువా మార్చేది లేదని ధైర్యంగా నిలబడిన కార్యకర్తల్లో మరింత ఉత్సాహం నింపారు. కుతుకులూరు ఆంజనేయస్వామి ఆలయ నిధుల విషయంలో భారీ అక్రమాలు జరిగాయని మాజీ ఎమ్మెల్యే ఆరోపించారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లో ఏ కేటగిరికి కేటాయించిన కుతుకులూరు లో వైయస్సార్సీపి జెండా ఎగరవేయడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో చేపట్టిన భూ సర్వే పై చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో విష ప్రచారం జరిగిందని కానీ కొత్త పాస్ పుస్తకాలతో సమస్యలు తగ్గక పోగా మరింత పెరిగాయని అన్నారు.ఇంకా కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యే పై మాజీ ఎమ్మెల్యే సత్తి పలు ఆరోపణలు, తీవ్ర విమర్శలు చేశారు.

## స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు

**- మున్సిపల్ పట్టణాలకు ప్రాధాన్యత**

**- ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క**





**భారతీయ వెలుగు: వికారాబాద్, జనవరి:19,** మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక పథకాల ద్వారా చేయూత అందించడం జరుగుతుందని, రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అన్ని జిల్లాల కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశాలు జారిచేశారు. కలెక్టర్ల తో మాట్లాడుతూ వడ్డీ లేని రుణాల పథకంలో భాగంగా పట్టణ మహిళా సంఘాల సభ్యులకు రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ అలియాస్ సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సి ఈ ఓ దివ్య దేవరాజన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, మెప్మా అధికారులు, బ్యాంకు అధికారులతో వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, అర్హులైన స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మహిళ సంఘాలలో సభ్యులుగా లేని వారిని రేషన్ కార్డు ఆధారంగా గుర్తించాలని, పంపిణీ కార్యక్రమంలో రద్దీ లేకుండా చూడాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ చేపడతామని, అధికారుల సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ జెండా కట్టాలు కూలుస్తే

**- కేసులు పెట్టి న్యాయపోరాటం చేస్తాము**

**- బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్**



**భారతీయ వెలుగు: వికారాబాద్, జనవరి:19,** బీఆరచవతీతీచస్ జెండాలను కూల్చాలని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ... సి ఎం రేవంత్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని, సోమవారం వికారాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన డాక్టర్ సురంజన్ ...

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట జనవరి 19**

- ఇంచార్జి ప్రణవ్ నాయకత్వంలో కాంగ్రెస్ మరింత బలపడుతుంది.
- కాంగ్రెస్ అంటే పేదల పార్టీ,ఇలాంటి పార్టీలో చేరడం అదృష్టంగా భావిస్తున్న.



మున్సిపల్ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరికల జోష్ పెరుగుతుంది. ఓ వైపు అభివృద్ధికి తాము పెద్దపీట వేస్తున్నామని,హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యం అవుతుందని ప్రణవ్ అన్నారు.హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో జమ్మికుంట పట్టణ సీనియర్ డాక్టర్ సురంజన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రణవ్.ఈ చేరికతో జమ్మికుంటలో కాంగ్రెస్ మరింత బలపడుతుంది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని,ఇంచార్జిగా ప్రణవ్ ప్రజల్లో మమేకమవుతూ పార్టీని ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందజేస్తున్నారని ఈ సందర్భంగా వారి నాయకత్వంలో పని చేసేందుకే కాంగ్రెస్ పార్టీలో చేరానని డాక్టర్ సురంజన్ అన్నారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జమ్మికుంట,హుజూరాబాద్ మున్సిపల్ పీఠాలపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య. దేశీని కోటీ తదితరులు పాల్గొన్నారు

## ప్రారంభమైన ఫ్రీ ఇసుక సప్లయి



**భారతీయ వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్ (రామగుండం), జనవరి 19:**
రామగుండం నియోజకవర్గంలోని ఇళ్లు నిర్మించుకునే వారికి తక్కువ ధరకే ఇసుక సప్లయి చేయాలని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకుర్ ఆలోచన మేరకు ఫ్రీ ఇసుక సప్లయి సోమవారం ప్రారంభమైంది. ఈమేరకు గోదావరిఖని, ఎన్టీపీసీ, రామగుండంకు చెందిన ట్రాక్టర్ల ఓనర్లు మంత్రులకు, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, గొడుగు శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో ఇళ్లు నిర్మించుకునే వారికి రూ. 1500లకు ఇసుక సప్లయి చేస్తామన్నారు. ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఫ్రీ ఇసుక పాలసి వలన 2000 మంది లేబర్ కుటుంబాలకు జీవనోపాధి దొరుకుతుందన్నారు. ఫ్రీఇసుక పాలసికి సహకరించిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకుర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ ఓనర్లు మేకల పోషం, మంథని శివకుమార్, జొన్నల రమేష్, కుసుమ వేంకటేష్, కుమారస్వామి, యాదవ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## Brs లో చేరిన జైపాల్ నాయక్

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధిజనవరి 19**



మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణానికి చెందిన జిల్లా లంబాడి ఐక్యవేదిక అధ్యక్షుడు జైపాల్ రాథోడ్ నాయక్ బీ ఆరచవతీతీచస్ పార్టీలో చేరారు.ఆదివారం పార్టీ సీనియర్ నాయకుడు శలాక రాజేశ్వర్ శర్మ నివాసంలో జరిగిన సమావేశంలో మాజీ అటవీ అభివృద్ధి శాఖ చైర్మన్ గజ్వేల్ అసెంబ్లీ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ సమక్షంలో వారు బీఆరెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ప్రతాప్ రెడ్డి గులాబీ కండువా కప్పి జైపాల్ నాయక్ ను పార్టీలోకి ఆహ్వానించారు.
ఈకార్యక్రమంలో తూప్రాన్ బీఆరెస్ పార్టీ మున్సిపల్ ఏలక్షన్ ఇంచార్జి వేణుగోపాల్ రెడ్డి ముఖ్య నాయకులు శలాక రాజేశ్వర్ శర్మ,పార్టీ టౌన్ ప్రెసిడెంట్ సతీష్ చారి,మామిండ్ల అనిల్ ముదిరాజ్,గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జైపాల్ నాయక్ మాట్లాడుతూ...తూప్రాన్ మున్సిపల్ లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్దే ఉందని,కేసీఆర్ చేసిన అభివృద్ధికి ఆకర్షితుడనై దీటీం పార్టీలో చేరినట్లు తెలిపారు.మున్సిపల్ లో బిఆరచవతీతీచస్ పార్టీ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని,పార్టీ కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తాననీ జైపాల్ నాయక్ పేర్కొన్నారు.

## కాపర్ చోరీ కేసులో నిందితుని అరెస్ట్

**భారతీయ వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), జనవరి 19:**




ఎన్టిపిసి, అంతర్గాం, కమాన్పూర్, గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో గల ట్రాన్స్ఫార్మర్లలోని రాగిని దొంగతనం చేస్తున్న సంజయ్ గాంధీనగర్ కు చెందిన 10 కేసులలో నిందితుడైన గుర్రాల చంటిని ఎన్టిపిసి ఎసచవతీతీచ ఉదయ్ కిరణ్ అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 100 కిలోల కాపర్ వైర్ ను స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసినట్లు ఎసచవతీతీచ తెలిపారు. అతని అరెస్టులో ముఖ్యమైన పాత్ర పోషించిన ఎన్టిపిసి ఎసచవతీతీచ ఉదయ్ కిరణ్, కానిస్టేబుళ్లు జగ్గు శ్రీను, అంజి, రమేష్?లను ఉన్నతాధికారులు అభినందించి, వారి సేవలను ప్రశంసించారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం
## - మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్







**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట:జనవరి 19**
రాష్ట్రంలోని ప్రతి మహిళ ఆర్థికంగా ఎదిగి, స్వావలంబన సాధించాలనే దిశగా రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగుతోందని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు.
సోమవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన 387 సంఘాలకు మొత్తం రూ.1 కోటి 48 లక్షల వడ్డీ లేని రుణాలకు సంబంధించిన చెక్కులను కమిషనర్ మహమ్మద్ అయాజ్, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ శ్రీవాణి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ రుణాలు మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పడటంతో పాటు చిన్న, మధ్య తరహా ఉపాధి కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు ఉపయోగపడతాయని తెలిపారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, మహిళా సంఘాల సభ్యులు సమిష్టిగా పనిచేస్తూ రెగ్యులర్?గా సమావేశాలు నిర్వహించడం ద్వారా సంఘాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు పట్టణంలో విజయవంతంగా అమలవుతున్నాయంటే అందుకు మహిళా సంఘాల సహకారం కీలకమని పేర్కొన్నారు.
జమ్మికుంట పట్టణంలో ప్రస్తుతం అమలవుతున్న క్లీన్ అండ్ గ్రీన్ సిటీ కార్యక్రమం, ప్లాస్టిక్ నిషేధం, హరితహారం, పారిశుధ్య నిర్వహణ వంటి అనేక కార్యక్రమాల్లో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమైందన్నారు. మహిళల సహకారం లేకుండా ఏ ప్రభుత్వ కార్యక్రమమైనా విజయవంతం కాదని స్పష్టం చేశారు.
ప్రస్తుతం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 691 మహిళా సంఘాలు ఉండగా, వాటిలో సుమారు 7,287 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. ఇది పట్టణంలోని మొత్తం గృహాల సంఖ్యలో దాదాపు 80 శాతం మంది మహిళలు సంఘాల్లో సభ్యత్వం కలిగి ఉన్నారనడానికి నిదర్శనమని చెప్పారు. ఈ స్థాయి భాగస్వామ్యం రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తోందన్నారు.
రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో జమ్మికుంట మున్సిపాలిటీకి పలు అవార్డులు లభించాయంటే దానికి ప్రధాన కారణం మహిళా సంఘాల అంకితభావమేనని గర్వంగా తెలిపారు. భవిష్యత్తులో జమ్మికుంట పట్టణాన్ని రాష్ట్రంలోనే కాదు, దేశవ్యాప్తంగా గుర్తింపు పొందే ఉత్తమ సేవా పట్టణంగా తీర్చిదిద్దాలంటే మెప్మా పరిధిలోని మహిళా సంఘాల సభ్యుల కృషి తప్పనిసరని అన్నారు.
ఎక్కడికెళ్లినా "జమ్మికుంట" అని గర్వంగా చెప్పుకునే పరిస్థితి రావాలంటే ప్రతి మహిళ అభివృద్ధిలో భాగస్వామిగా మారాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి, పట్టణ సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు కవిత, గీత, జ్యోతి, స్వర్ణరేఖ, లావణ్య, సి.ఎల్.ఆర్పిలు జ్యోతి, మంజులతో పాటు పలువురు ఆర్పిలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఆడ్తి దారుల సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఎర్రబెల్లి రాజేశ్వరరావు ఏకగ్రీవ ఎన్నిక




**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట, జనవరి 19:**
జమ్మికుంట పట్టణంలోని స్థానిక ఆడ్తి దారుల భవనంలో ఆడ్తి దారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ గౌరవ అధ్యక్షునిగా పాకాల రవీందర్ రెడ్డి, అధ్యక్షునిగా ఎర్రబెల్లి రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా మర్రి రామ్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా గుత్తి కుమార్, కోశాధికారిగా రావికంటి సత్యనారాయణ, ముఖ్య సలహాదారునిగా కందాల తిరుపతిని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, గత అనేక సంవత్సరాలుగా ఆడ్తి దారుల సమస్యలు, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. ఆడ్తి దారులు ఎదుర్కొంటున్న ఆర్థిక, సామాజిక సమస్యల పరిష్కారానికి సంఘం తరఫున పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఎల్లవేళలా సభ్యుల అందుబాటులో ఉంటూ వారి క్షేమసాధనకు కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు.
తనపై నమ్మకంతో నాలుగోసారి అధ్యక్షునిగా అవకాశం కల్పించినందుకు సంఘ సభ్యులందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఆడ్తి దారుల సంక్షేమానికి సంబంధించి ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. సంఘాన్ని మరింత బలోపేతం చేసి, ప్రతి సభ్యుడికి అండగా నిలబడేలా కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు.
ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, వొళ్ళల బాపుశట్టి, మామిడాల మనోహర్, పోల్సాని సంపత్ రావు, జనార్దన్ రెడ్డి, రాకం రమేష్, కదారి రవి, ఎగితా అశోక్ తదితర ప్రముఖులు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసిన సందర్భంగా సభ్యులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇంద్ర మహిళ స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందజేసిన వోడితల ప్రణవ్

- మహిళల చుట్టే కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు
- ఆర్థికంగా పరిపుష్ఠిత చెందుతేనే కుటుంబం తద్వారా రాష్ట్రం బాగుంటుంది.
- హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్





**భారతీయ వెలుగు ప్రతినిధి హుజురాబాద్ జనవరి 19**
హుజురాబాద్ పట్టణంలో ఇందిరా మహిళా శక్తి సంఘం,పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఇంద్ర మహిళ స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.గత రెండు సంవత్సరాలకు గాను 73,93,823/- రూపాయల చెక్కులు 553 మహిళా సంఘాల బీపీఎల్ కుటుంబాలకు మెప్మా ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని దాంట్లో భాగంగానే ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోపే మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు సౌకర్యాన్ని అందజేశామని,
ఇందిరమ్మ ఇళ్ల ద్వారా సొంతింటి కలను నెరవేరుస్తున్నామని,పదేళ్ల నిరీక్షణ తర్వాత రేషన్ కార్డులు అందజేశామని,ప్రతి పేదవాడికి కడుపునిండా సన్న బియ్యం అందజేస్తున్నామని
కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వమని ప్రజా ప్రభుత్వమని అన్నారు.రాబోయే రోజుల్లో
మరిన్ని సంక్షేమ పథకాలు అమల్లోకి తీసుకువస్తామని,త్వరలోనే హుజురాబాద్ లో డబుల్ బెడ్ రూంలను పంచుతున్నామని
పేదల ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ కమిషనర్ సమ్మయ్య,
మున్సిపల్ అధికారులు,
మెప్మా అధికారులు, హుజురాబాద్ పట్టణ టౌన్ అధ్యక్షుడు మేకల తిరుపతి,మహిళా అధ్యక్షురాలు వేముల పుష్పలత,కాంగ్రెస్ నాయకులు,మైనారిటీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శివంపేటమండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమావేశం

- శివంపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్



**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి జనవరి 19**
మెదక్ జిల్లాశివంపేట మండలంలో ఉన్న గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమావేశం నిర్వహించడం జరిగింది సమావేశానికి మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది కాంగ్రెస్పార్టీ నాయకులు నాయకులు కార్యకర్తలు చురుగ్గా గ్రామ కమిటీ అధ్యక్షులు పాల్గొనాలని చెప్పి శివంపేట మండలంలో పార్టీని బలోపేతం చేయడానికి కలిసికట్టుగా అందరు కృషి చేయాలని తెలియజేశారు కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్ , మన్సూర్ రమేష్ , అల్లిపూర్ శ్రీనివాస్ వెంకటరెడ్డి రాజిరెడ్డి ఇంద్రసేనారెడ్డి పాండియా నాయక్ యాదవ్ నరసింహ చారి కృష్ణ చిన్న వెంకటేష్ లింగోజిగూడ సత్య ప్రవీణ్ రమేష్ నాయక్ మాన్సింగ్ నాయక్ కన్య మహేష్ శ్రీకాంత్ రాజు వెంకటేష్ శంకర్ గౌడ్ అశోక్ కందికొండ అశోక్ రెడ్డి రాజశేఖర్ అంజిరెడ్డి నాగరాజు ప్రభాకర్ రెడ్డి ప్రహ్లాచారి తిమ్మాపూర్ కృష్ణస్వామి నర్సింలు మల్లేష్ జగన్ రాజు నాయక్ సత్యనారాయణ నర్సింలు సత్యనారాయణ నర్సింలు వినోద్ దత్తు రాజు నాయక్ గణ నాయక్ మాన్సింగ్ శ్రీనివాస్ తదితరులు గ్రామ కమిటీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# అభివృద్ధి చేసి చూపించా..

- మరోసారి అవకాశం కల్పించండి
- 36వ డివిజన్ ప్రజలకు సేవే లక్ష్యంగా ముందుకు సాగుతా
- మాజీ కార్పొరేటర్ కల్వల శిరీష సంజీవ్

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 19:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 36వ డివిజన్ లో అభివృద్ధి చేసి చూపించా.. మరోసారి అవకాశం కల్పించి ఆశీర్వదించాలని డివిజన్ మాజీ కార్పొరేటర్ కల్వల శిరీష సంజీవ్ కోరారు. ఇప్పటికీ డివిజన్ గాంధీనగర్, జై భీమ్ నగర్, బస్టాండ్ కాలనీ, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు, 14 ఫైనాన్స్ నిధులు, సీఎసచవతీతీచర్ నిధులతో డివిజన్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లు, సీసీ రోడ్ లు వేయించాలని, డివిజన్ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండడం, విధి లైట్లు, నాలాలలో ప్రతి ఎండాకాలం సిల్ట్ తీపియడం, కరోనా



సమయంలో కూడా డివిజన్ లో అందరికి స్పందించానని తెలిపారు. తనకు డివిజన్ ప్రజలు కుటుంబంలాంటివారని, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉండడమే తన జీవన విధానమని అన్నారు. మాటలకే పరిమితం కాకుండా చూపించే సేవే తన రాజకీయ పునాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ వ్యక్తిగతంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో తనకంటూ గుర్తింపును తెచ్చుకున్నారని తెలిపారు. డివిజన్లో తాగునీటి సమస్యలు, డ్రైనేజీ, రోడ్ల అభివృద్ధి, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. అలాగే మహిళలు, యువతకు అవకాశాలు కల్పించడం, పేదల సమస్యలపై తక్షణ స్పందన తన ప్రధాన ప్రాధాన్యాలని ఆయన స్పష్టం చేశారు. డివిజన్లో ఏ సమస్య తలెత్తినా ప్రజల దగ్గరకే వెళ్లి సమస్యను విని, పరిష్కారం చూపే విధంగా పనిచేస్తానని ఆయన అన్నారు. వృద్ధులు గౌరవంగా జీవించాలి, మహిళలు భద్రంగా ఉండాలి, యువతకు సరైన మార్గదర్శనం ఉండాలి, పేద కుటుంబాలకు అండగా నిలవాలి అనే ఆలోచనతోనే ప్రతి రోజూ ప్రజల మధ్యనే ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో 36వ డివిజన్ నుండి బరిలోకి దిగుతున్నట్లు తెలిపారు. ప్రజల నమ్మకమే తన బలమని, ప్రజల ఆశీస్సులు, సహకారంతో విజయం సాధించి డివిజన్ అభివృద్ధికి నిజాయితీగా పని చేస్తానని వారు మాటిచ్చారు.

# Brs కు భారీ షాక్.

- వెలిచాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరిన ఇద్దరు మాజీ కార్పొరేటర్లు.

**భారతీయ వెలుగు ప్రతినిధి కరీంనగర్ జనవరి 19**
రోజురోజుకు బలపడుతున్న కాంగ్రెస్.
మున్సిపల్ ఎన్నికల వేళ దీటీం కు భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ నుంచి ఇద్దరు మాజీ కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.సోమవారం కొత్తపల్లి ప్రజా కార్యాలయంలో దీటీం మాజీ కార్పొరేటర్లు గూడూరి శారదదిమురళి (56వ డివిజన్) పెద్దపల్లి రజనీది రవీందర్ (45వ డివిజన్) వెలిచాల రాజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. వారికి రాజేందర్ రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజేందర్రావు మాజీ కార్పొరేటర్లు గూడూరి శారదాదిమురళి, పెద్దపెల్లి రజినిది రవీందర్ లకు అభినందనలు తెలిపారు. అనంతరం రాజేందర్రావు మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అఖండ విజయం సాధిస్తుందని తెలిపారు. మేయర్ పీఠాన్ని దక్కించుకొని కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం





చేశారు. Brs పరిస్థితి రోజురోజుకు దిగజారి పోతున్నదని ఆ పార్టీ మున్సిపల్ ఎన్నికలకు ముందే నామారూపాలు లేకుండా పోవడం ఖాయమన్నారు. బిజెపిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలంతా ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై రోజురోజుకు కాంగ్రెస్ పార్టీలో చేరికలు భారీగా సాగుతున్నాయని రాజేందర్ రావు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో అఖండ విజయం ఖాయమని ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపే చూస్తున్నారని పేర్కొన్నారు. కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందని ప్రజలంతా భావిస్తున్నారని రాజేందర్ రావు తెలిపారు. మాజీ కార్పొరేటర్లు గూడూరు శారద మురళి, పెద్దపల్లి రజినీ రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై రాజేందర్రావు నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరామని పేర్కొన్నారు. రాజేందర్ రావ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి నిరంతరం పాటు పడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆర్ష మల్లేశం, నగర కాంగ్రెస్ అధికార ప్రతినిధి నాయకులు పోరండ్ల రమేష్, కాంగ్రెస్ నాయకులు అనంతుల రమేష్, గాలిపల్లి కుమారు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల21వ తేదీ నుండి శ్రీమతి రాయరావు కళాశాల మెమోరియల్ ప్రభుత్వం కళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు

- నిర్వహించడం జరుగుతుంది
తెలిపినకళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి జనవరి 19**
మెదక్ జిల్లా మండల కేంద్రంలోనిశ్రీమతి రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి నెల21 వ తేదీ నుండిరోజు కళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని
ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందనికళాశాలలోతల్లిదండ్రుల సమావేశం 11 గంటలకు



నిర్వహించడం జరుగుతుంది. కావున కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు లందరూ కూడా పరీక్ష సమయానికిహాజరు కావాలని పత్రికాముఖంగా తెలియజేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు కళాశాలలో ప్రథమ సంవత్సరం ద్వితీయ సంవత్సర విద్యార్థులకు23 తేదీ రోజున ప్రీ ఫైనల్ పరీక్ష తెలుగు ఉంటుందనినైతిక మానవీయ విలువలు పరీక్ష రాయనటువంటి విద్యార్థులకు ఉదయం 9:30 కి నిర్వహించడం జరుగుతుంది కావున ఎవరైనా రాయని విద్యార్థులు తప్పకుండా హాజరు కచ్చితంగా పరీక్షలకు హాజరు కావాలి అని ఆయన తెలియజేశారు4. వ తేదీన రోజు ప్రథమ సంవత్సర విద్యార్థులకు పర్యావరణ విద్య పరీక్ష ఉదయం10 :00నుండి 1:00వరకు నిర్వహించడం జరుగుతోంది కావున విద్యార్థులందరూ ఉదయం తొమ్మిది గంటల వరకు హాజరు కావాలి
27తేదీనుండినుండి31 వ తేదీ వరకు ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుంద అని ఆయన తెలియజేశారు విద్యార్థులు సకాలంలో పరీక్షలకు హాజరై వారు చదువుకున్నటువంటి జ్ఞాన విజ్ఞాన చదువులను ఈ పరీక్షల్లో నిరూపించుకొని వారు ఉత్తీర్ణులు ఐమన కళాశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలి అని తాను ఎంతో ఆకర్షిస్తూ నేటి పౌరులే రేపటి భావితరాలకు భారతదేశ పౌరుష తత్వాన్ని నిరూపించే పౌరులుగా ఎదగాలని ఆకాశంలోని నేటి తరుణంలో యువ విద్యార్థుల చేతుల్లోని ఉన్నదని నేటి తరుణంలో ఉన్నటువంటి పరిస్థితులను బట్టి చూస్తే అలనాటి పరిస్థితులు లేవని నేటి పౌరులే రేపటి భావి భారతదేశం గర్వించే విధంగా ప్రతి ఒక్క పౌరుడు మన భారత దేశ చరిత్రఘనతను చాటి చెప్పే విధంగానే ఉండాలని ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థిలను కోరుకోవడం జరుగుతుందని ఆయన తెలియజేశారు

# కేసీఆర్ పరిపాలన లోనే తూప్రాన్ మున్సిపాలిటీ అభివృద్ధి

- గజ్వేల్ దీటీం నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి జనవరి 19**
మెదక్ జిల్లాతూప్రాన్ మున్సిపాలిటీ పది సంవత్సరాలలోకేసీఆర్ నాయకత్వంలోనే అభివృద్ధి జరిగిందని గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా సోమవారం తూప్రాన్ మున్సిపాలిటీ లోని 4వ వార్డులో బిఆరెస్ పార్టీ జెండాను పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎగురవేశారు. ఈ సందర్భంగా తూప్రాన్ మున్సిపాలిటీ 4వ వార్డులో ప్రత్యేకంగా మీడియా సమావేశం ఏర్పాటు చేసి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ పది సంవత్సరాల



పాలనలోనే గ్రామ పంచాయతీ గా ఉన్న తూప్రాన్ ను మున్సిపాలిటీ గా చేసి ప్రత్యేక నిధులను ఇచ్చి తూప్రాన్ ను అభివృద్ధి చేశారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి ఎలాంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. కేసీఆర్ పాలనలోనే సీసీ రోడ్లు, మున్సిపల్ కాంప్లెక్స్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్, రోడ్డు డివైడర్ మరియు ఎల్.ఈ.డి లైటింగ్ సిస్టమ్ తదితర అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని అన్నారు. తూప్రాన్ మున్సిపల్ ప్రజలు బిఆరెస్ పార్టీ కి పట్టం కట్టాలని అన్నారు. మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వం వస్తేనే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రవీందర్ గౌడ్, మున్సిపల్ ఇంచార్జి వేణుగోపాల్ రెడ్డి, సతీష్ చారి, సీనియర్ నాయకులు శలాక రాజేశ్వర శర్మ, జడ్పిటిసి సత్యనారాయణ గౌడ్, బాబుల్ రెడ్డి, వార్డు ఇంచార్జ్ లు శివగౌని శ్రీనివాస్ గౌడ్, కల్లూరి హరికృష్ణ, పొట్టోళ్ల వెంకట్ గౌడ్, మన్నె శ్రీనివాస్, బాయికాడి అంజి, మల్లికార్జున్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు దుర్గరెడ్డి, రఘుపతి, కమ్మరి శ్రీధర్ చారి, కొక్కొండ కాశీ రెడ్డి, జైపాల్ నాయక్, బండ నాగరాజు, మామిండ్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ధూమపానం సేవించి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దు

- వైద్య శాఖ సైకాలజిస్ట్ పి దుర్గా

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి జనవరి 19**
పొగాకు రహిత యువత ప్రచారం లో భాగంగా వైద్యశాఖ మెదక్ నుండి పి. దుర్గ, సైకాలజిస్ట్ సురేష్ కుమార్, సోషల్ వర్కర్ సోమవారం నాడు వెల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. పొగాకు ఉత్పత్తులైన బీడీలు, తంబాకు,సిగరెట్,జార్ద, గుట్కా పాన్ మసాలా గంజాయి లాంటి



పదార్థాలు వాడకం ద్వారా ఎలాంటి రోగాలు సంభవిస్తాయో విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో నికోటిన్ మత్తు పదార్థం ఉంటుందని దీని ద్వారా క్యాన్సర్ సంభవిస్తుందని విద్యార్థులకు పటం ద్వారా శరీర భాగాలకు క్యాన్సర్ ఎలా సంభవిస్తుందో అర్థవంతంగా వివరించడం జరిగింది. శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలో విద్యార్థులకు వివరించారు. ఇంటి వద్ద ఆహారం తీసుకోవాలని, బయట జంక్ ఫుడ్ తినకూడదని తెలియజేశారు. వీటితోపాటుగా విద్యార్థులకు శరీరమే కాకుండా మానసిక రోగాలు ఎలా సంభవిస్తాయో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య, అర్చన, జయసుధ, వెంకటస్వామి, నర్సింహా రెడ్డి, శ్రీనివాసరావు, అమూల్య, సునీత, నవనీత తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వడ్డెర సంఘం మండల అధ్యక్షునిగా బొమ్మిశెట్టి రమేష్

**భారతీయ వెలుగు–**
భీమదేవరపల్లి హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల వడ్డెర సంఘం అధ్యక్షునిగా బొమ్మిశెట్టి రమేష్ ను నియమించినట్లు వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు గండికోట సంపత్, రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలుమల్లు లు తెలిపారు. మండల అధ్యక్షునిగా నియమించినందుకు బొమ్మిశెట్టి రమేష్ వడ్డెర సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



# ఫిబ్రవరి 26- 27 తేదీలలో జాతీయ సదస్సు

**భారతీయ వెలుగు–హనుమకొండ:**
వికసిత్ భారత్ లక్ష్యాలు, సుస్థిరాభివృద్ధి అనే అంశంపై కాకతీయ విశ్వవిద్యాలయంలో రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహణ కోసం ఈరోజు అర్థశాస్త్ర విభాగంలో ఆచార్య బి సురేశ్ లాల్, డీన్ సోషల్ సైన్స్, అండ్ ఆర్ట్స్ అధ్యక్షతన సన్నాహక కమిటీ సమావేశం జరిగింది. సోషల్ సైన్స్, ఆర్ట్స్ శాఖల అధిపతులు మాట్లాడుతూ గోల్డెన్ జూబ్లీలో భాగంగా కాకతీయ విశ్వవిద్యాలయ చరిత్ర తిరిగ రాసేందుకు విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు, అధ్యాపకులు సదస్సులో భాగస్వామ్యం కావాలని కోరారు, ఇప్పటి వరకు సదస్సు కోసం దాదాపు 50 అబ్స్ట్రాక్ట్ పేపర్లు వచ్చినాయని, ఈ సందర్భంగా అబ్స్ట్రాక్ట్ పేపర్ పంపడం కోసం ఈనెల 27 వరకు పెంచిన జాతీయ సదస్సుకు సంబంధించిన బ్రోచర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ ఆర్ మేఘన, డాక్టర్ బి రాధికా రాణి, డాక్టర్ ఎం స్వర్ణలత,డాక్టర్ సంగని మల్లేశ్వర్, డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్, డాక్టర్ సంకినేని వెంకటయ్య, డాక్టర్ టి రాజ్ కుమార్, డాక్టర్ ఎం లింగయ్య, డాక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు



# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో టీబీ పేషెంట్స్ కి

- న్యూట్రిషన్ ఫుడ్ వితరణ

**భారతీయ వెలుగు కరీంనగర్ జనవరి 19**
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా ఆధ్వర్యములో 20 మంది టీ బి పేషెంట్స్ కి న్యూట్రియన్ ఫుడ్ బాస్కెట్ ఆరు రకముల ఫుడ్ ఐటమ్స్ , 30 ఎగ్స్ ను 20 మంది పేషెంట్స్ కి ఇవ్వడము జరిగింది. ఈ కార్యక్రమములో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పెండ్యాల కేశవ రెడ్డి,వాయిస్ చైర్మన్ చిదుర సురేష్,సెక్రటరీ ఊట్కూరి రాధ కృష్ణా రెడ్డి,ట్రెజరర్ పోరెడ్డి శ్రీహరి రెడ్డి,జిల్లా ఎగ్జిక్యూట్ కమిటీ మెంబర్స్ ఇంజనీర్ కోల అన్నా రెడ్డి,ఎలగందుల మున్నిందర్,దోమకొండ కృష్ణ మూర్తి , టీ బి హాస్పిటల్ డాక్టర్ అండ్ ఇంచార్జ్ అశోక్ అండ్ రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు





# ఉన్నతాధికారులకు లంచాలు

తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి కుటుంబానికి చెందిన సుశీ ఇన్ఫ్రా కంపెనీకి సీబీఐ షాకిచ్చింది. కాంట్రాక్టు పనుల కోసం ప్రభుత్వ ఉద్యోగులకు లంచం ఇస్తూ సుశీ ఇన్ఫ్రా కంపెనీ అడ్డంగా దొరికిపోయింది. ఈ సుశీ ఇన్ఫ్రా లంచాల బాగోతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దాంతో సుశీ ఇన్ఫ్రా నేరపూరిత కుట్రకు పాల్పడిందంటూ ఢిల్లీ సీబీఐ అధికారులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.సీబీఐ నమోదు చేసిన ఆ ఎఫ్ఐఆర్లో మంత్రి కోమటిరెడ్డి కుటుంబానికి చెందిన సుశీ ఇన్ఫ్రా కంపెనీ ఎ-15 గా ఉన్నది. సీనియర్ సెక్షన్ ఇంజనీర్ సంతోష్ కుమార్కు భారీగా లంచాలు ఇచ్చినట్టు సీబీఐ విచారణలో బయటపడింది. నార్త్ ఈస్ట్ ఫ్రాంటియర్ రైల్వేలోని పనుల కోసం అధికారులకు సుశీ ఇన్ఫ్రా లంచాలు ఇచ్చినట్లు గుర్తించింది.

భారతీయ వెలుగు
మంగళవారం జనవరి 20, 2026

# సీసీ రోడ్డు నిర్మాణం పనులు

**శేరిలింగంపల్లి జనవరి 19 భారతీయ వెలుగు**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని నవోదయ కాలనీ నుండి గోవిందు హొటల్ చౌరస్తా వరకు రూ. 70 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణం పనులను కార్పొరేటర్లు నార్నె శ్రీనివాస రావు ఉప్పలపాటి శ్రీకాంత్ GHMC EE గోవర్ధన్ గార్లతో కలిసి పరిశీలించిన PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా PAC చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షమం మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గం మరియు కాలనీ ల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం రూ. 70 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణం పనులలో వేగం పెంచాలని, కాలనీ వాసులకు నేటితో ఉపశమనం లభించింది అని, మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని ూూజ చైర్మన్ గాంధీ అన్నారు.

ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారి మార్గదర్శకంలో మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారి సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని ,



శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అగ్రభాగాన నిలబెడుతామని PAC చైర్మన్గాంధీ తెలిపారు. సంక్షమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని ూూజ చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని,అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని PAC చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతినపనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ూూజ చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది , ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని ూూజ చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, ఆల్విన్ కాలనీ డివిజన్ మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాననిPAC చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో GHMC అధికారులు EE గోవర్ధన్ , నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమం --

**హైదరాబాద్ జనవరి 19 భారతీయ వెలుగు**

తెలంగాణ రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ రంగంలో మరో కీలక మైలురాయిగా, దేశంలోనే మొదటిసారిగా, రాష్ట్రంలో తొలి ప్రయత్నంగా చేపట్టిన మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లా బోనకల్ మండలం రావినూతల గ్రామంలో ఘనంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమాన్ని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రారంభించగా, జిల్లా కలెక్టర్ అనుదీప్ జవీణ, చీూణజూ వరుణ్ రెడ్డి VC & MD, Smt. Vavilla Anila garu TGREDCO గారు, GM, TGREDCO జి.ఎస్.వి. ప్రసాద్ గారు, ూజు, చీూణజూ ఖమ్మం శ్రీనివాసాచారి గారు, ణవీ, TGREDCO ఖమ్మం అజయ్ తదితర ఉన్నతాధికారులు, TGREDCO మరియు NPDCL ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ -- 2025 ద్వారా 2030 నాటికి 20,000 మెగావాట్ల పునరుత్పాదక శక్తి సామర్థ్యం సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోందని తెలిపారు.

ఈ మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమం కింద రాష్ట్రవ్యాప్తంగా 81 గ్రామాలను మోడల్ సోలార్ విలేజ్‌లుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా:

38,216 గృహాలపై
16,078 వ్యవసాయ పంపుసెట్లకు
సోలార్ ప్యానెల్ వ్యవస్థలు ఏర్పాటు చేయనున్నారు.





మొత్తం రూ. 1,380 కోట్ల వ్యయంతో అమలవుతున్న ఈ పథకం, దేశంలోనే అతిపెద్ద గ్రామస్థాయి సోలార్ కార్యక్రమాల్లో ఒకటిగా నిలవనుంది. లబ్ధిదారులకు ఒక రూపాయి ఖర్చు లేకుండా, ప్రతి ఇంటిపై 2 కిలోవాట్ల సామర్థ్యం గల సోలార్ ప్యానెల్ ఉచితంగా ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా నెలకు సుమారు 240 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని, గృహ వినియోగం అనంతరం మిగిలిన విద్యుత్‌ను యూనిట్‌కు రూ. 2.57 చొప్పున డిస్కంలు కొనుగోలు చేస్తాయని తెలిపారు. దీనివల్ల ప్రతి ఇల్లు ఒక చిన్న జనరేటింగ్ స్టేషన్‌గా మారనుంది.

అదేవిధంగా, రైతుల సంక్షమాన్ని లక్ష్యంగా చేసుకుని, 7.5 కిలోవాట్ల సామర్థ్యం గల సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయడం ద్వారా, రైతులకు విద్యుత్‌తో పాటు అదనపు ఆదాయం లభించే విధంగా ఈ పథకాన్ని రూపొందించారు.

మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇస్తూ, మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా 1 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్లు ప్రభుత్వ భూములపై ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. దీనివల్ల మహిళలకు స్థిరమైన ఆదాయం లభించడమే కాకుండా, గ్రీన్ ఎనర్జీ రంగంలో మహిళల భాగస్వామ్యం పెరుగుతుందని అధికారులు తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా:
10,000 ప్రభుత్వ పాఠశాలలపై
అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై
సోలార్ ప్యానెల్లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమాల ద్వారా రాష్ట్రానికి రూ. 1.9 లక్షల కోట్ల పెట్టుబడులు, 70 వేల ఉద్యోగ అవకాశాలు కల్పించబడనున్నట్లు తెలిపారు.

కార్యక్రమం విజయవంతంగా జరగడానికి సహకరించిన జిల్లా పరిపాలన, ు+=జుణజూ, చీూణజూ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు లబ్ధిదారులందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమం ద్వారా తెలంగాణ రాష్ట్రం గ్రీన్ ఎనర్జీ రంగంలో దేశానికి మార్గదర్శకంగా నిలుస్తుందని వక్తలు పేర్కొన్నారు.

# ప్రజల సొమ్ముతో సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగత కోరికలు తీర్చుకుంటున్నారా..? -

**ఎన్.వి.సుభాష్.**

**హైదరాబాద్ జనవరి 19 భారతీయ వెలుగు**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి "21వ శతాబ్దం నాయకత్వం" కోర్సులో పాల్గొనడానికి అమెరికాలో హార్వర్డ్ యూనివర్సిటీకి వెళ్తున్నారని వార్తలు వచ్చాయి. అయితే, రేవంత్ రెడ్డి వ్యక్తిగత కోరికలు తీర్చుకునేందుకు ప్రజల సొమ్మును వినియోగించడంపై బీజేపీ తెలంగాణ రాష్ట్రశాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోందని రాష్ట్ర ముఖ్య ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి. సుభాష్ తెలిపారు. హార్వర్డ్ యూనివర్సిటీ, జాన్ ఎఫ్. కెన్నెడీ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌లో "Leadership for the 21st Century: Chaos, Conflict and Courage" అనే కోర్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. ఈ కోర్సు జనవరి 25 నుండి 30 వరకు జరుగనుందని సమాచారం. ముఖ్యమంత్రి దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం హాజరైన తర్వాత నేరుగా అమెరికాకు వెళ్తారు అని తెలియజేశారు. అయితే, "నాయకత్వం వారం రోజుల కోర్సు లేదా సర్టిఫికెట్‌తో రాదు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం, సుపరిపాలనతో వ్యవహరించడం, జవాబుదారీతనాన్ని చూపడం.. ఇవే నిజమైన నాయకత్వమని ఎన్.వి.సుభాష్ సూచించారు. రేవంత్ రెడ్డి ఇలాంటి చదువులు జీవితంలో ముందే పూర్తిచేయాల్సింది. ఈరోజు ముఖ్యమంత్రి గారి అసలు క్లాస్‌రూమ్ హార్వర్డ్ కాదౌ ఆయన పాలిస్తున్న తెలంగాణ రాష్ట్రమే నిజమైన క్లాస్‌రూమ్ అని ఎన్.వి. సుభాష్ ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి ఈ పర్యటన వ్యక్తిగత ఆశల కోసం మాత్రమేనడుస్తున్నట్టుగా ప్రజల మధ్య సందేహం వ్యక్తమవుతుందని పేర్కొన్నారు. ప్రజల పన్ను డబ్బుతో వ్యక్తిగత కోరికలు తీర్చుకోవడం తగదని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇటీవల కూడా ప్రజల డబ్బుతో నిర్వహించిన ఫుట్‌బాల్ ఈవెంట్ ను గుర్తు చేస్తూ.. "ఫుట్‌బాల్ ఆడాలన్న వ్యక్తిగత కోరికను ప్రభుత్వ కార్యక్రమంగా చూపించడం, ఇప్పుడు చదువు పేరుతో విదేశీ పర్యటనలు చేయడరౌ ఇవన్నీ పాలనపై కాకుండా ముఖ్యమంత్రి వ్యక్తిగత ప్రచారంపైనే ధ్యాస పెట్టినట్లు ఎన్.వి.సుభాష్ విమర్శించారు. ఒకవైపు ముఖ్యమంత్రి రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉందని, ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడానికి నిధులు లేవని చెబుతున్నారు. మరోవైపు, అదే ప్రభుత్వాధినేత విదేశీ కోర్సుల కోసం ప్రజల డబ్బును ఖర్చు చేయడం ఏ నైతికత..? అని సుభాష్ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు ఖర్చు చేసే డబ్బు, సమయం రైతుల సమస్యలు, యువతకు ఉద్యోగ అవకాశాలు, మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షమ పథకాల అమలు కోసం ఉపయోగిస్తే తెలంగాణ ప్రజలకు నిజమైన మేలు జరిగేదని సుభాష్ తెలిపారు. ఈ కోర్సు నుంచి తిరిగి వచ్చిన తర్వాత కూడా ముఖ్యమంత్రి పాలనలో గంభీరత, బాధ్యత కనిపించాలి. ప్రతీకాత్మక కార్యక్రమాలు కాదౌ ప్రజలకు స్పష్టంగా కనిపించే ఫలితాలే అవసరమని ఆయన సూచించారు. మొత్తంగా.. తెలంగాణ ప్రజలు విదేశీ సర్టిఫికెట్ల కోసం ఓటు వేయలేదు. పారదర్శకంగా, సమర్థవంతంగా పాలించే నాయకత్వం కోసం ఓటు వేశారని సుభాష్ స్పష్టం చేశారు.

## మేయర్ కు అదనపు కమిషనర్ ల శుభాకాంక్షలు

**హైదరాబాద్ 19, జనవరి భారతీయ వెలుగు**

జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మ గారికి అదనపు కమిషనర్ లు వినయ్ కృష్ణారెడ్డి , సృజనలు సోమవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లో మేయర్ ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.






## ప్రజావాణి ఆర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి: కమీషనర్ ఆర్.వి.కర్ణన్

**హైదరాబాద్, జనవరి 19, భారతీయ వెలుగు**




ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, విన్నపాలను సత్వరమే పరిష్కరించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి నగరంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు కమీషనర్ కు తమ విన్నపాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అందిన ఫిర్యాదులను కమీషనర్ క్షణ్ణంగా పరిశీలించి సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ఆర్.వి కర్ణన్ మాట్లాడుతూ... ప్రజల విన్నపాల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని అధికారులను ఆదేశించారు. అర్జీదారులు ఒకే సమస్య పై పదేపదే రాకుండా హెచ్ఓడి లు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 41 విన్నపాలు ,ఫిర్యాదులు అందాయి. జిహెచ్ఎంసి పరిధిలోని 12 జోన్లలో మొత్తం 168 అర్జీలు వచ్చాయి. అందులో శంషాబాద్ జోన్ వ్యాప్తంగా 53, మల్కాజ్గిరి జోన్ ఆఫీస్ లో 32, కుత్బుల్లాపూర్ జోన్ ఆఫీస్ లో 23, కూకట్ పల్లి జోన్ ఆఫీస్ లో 17, శేరిలింగంపల్లి జోన్ ఆఫీస్ లో 11, ఎల్బీనగర్ జోన్ ఆఫీస్ లో 8, రాజేంద్రనగర్ జోన్ ఆఫీస్ లో 7, సికింద్రాబాద్ జోన్ ఆఫీస్ లో 6, గోల్కొండ జోన్ ఆఫీస్ లో 5, ఉప్పల్ జోన్ ఆఫీస్ లో 4, చార్మినార్ జోన్ ఆఫీస్ లో 2 ఫిర్యాదులు వచ్చాయి. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ లు రఘు ప్రసాద్, సత్యనారాయణ, వేణు గోపాల్, అలివేలు మంగతాయారు, పంకజ, యు.బి.డి డైరెక్టర్ వెంకటేశ్వర్లు, సి సి పి శ్రీనివాస్, చీఫ్ వాల్యుయేషన్ ఆఫీసర్ రజినీకాంత్ రెడ్డి, జాయింట్ కమిషనర్ తిప్పర్తి యాదయ్య, అడిషనల్ సి సి పి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వపు విద్యార్థుల అపూర్వ కలయిక - హోదాలు మరచి ఆప్యాయ పలకరింపులు

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**




అనపర్తి శ్రీ రామారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1969-1972 మధ్య పదో తరగతి చదువుకున్న పూర్వపు విద్యార్థులంతా కలిసి ఆనందం గా గడిపారు. సోమవారం 1969-1972 మధ్య శ్రీ రామారెడ్డి జిల్లా పరిషత్ హై స్కూల్ లో చదువుకుని నేడు వ్యాపార, ఉద్యోగ, పలు రంగాలు, దేశ విదేశాల్లో స్థిరపడిన అప్పటి విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు. ఎక్కడెక్కడో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డ వారంతా స్కూలు ప్రాంగణంలో అడుగు పెడుతూనే తమ హోదాలు మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుని ఒకరి యోగక్షేమాలు మరొకరు అడిగి తెలుసుకున్నారు. అంతేకాక హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పుల్కం వెంకటరెడ్డి కోరిన వెంటనే పూర్వపు విద్యార్థులు స్పందించి ప్రింటర్తో కూడిన స్కానర్ ఉచితంగా అందించేందుకు, మరుగుదొడ్లు మరమ్మతులు చేయించేందుకు ముందుకు రావడం జరిగింది. అగ్ర దేశం అమెరికాలో రాక నివారణ శాస్త్ర విభాగాధిపతి శంభర సూర్యప్రకాష్ సుదీర్ఘ సేవలందించి తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా పూర్వపు విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో సూర్య ప్రకాశను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులైన తేతలి త్రినాధ రెడ్డి, కొవ్వూరి సత్యనారాయణరెడ్డి (కొసారెడ్డి), టీవీ సత్యనారాయణ రెడ్డి, కొవ్వూరి సత్యనారాయణరెడ్డి(కాకినాడ), కర్రి బసివిరెడ్డి, ద్వారంపూడి మంగిరెడ్డి, చాగంటి సుబ్రహ్మణ్యం, ఐ ఆర్ కె ప్రసాద్, సన్యాసిరావు, పి వీరభద్ర రావు, మాచిరాజు పర్యవేక్షణలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు.

## కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్2 లోని శ్రీశ్రీశ్రీ కే పి జి కాలనీలో దివంగత కూచిపూడి సుబ్బారావు దశదినకర్మ...

**- నివాళులు అర్పించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...**



**భారతీయ వెలుగు కూకట్పల్లి**

కెపిహెచ్బి కాలనీలోని శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ వ్యవస్థాపకులు ట్రస్టీ దివంగత కుడిపూడి సుబ్బారావు దశదిన కర్మ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని సుబ్బారావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి మాట్లాడుతూ కుడిపూడి సుబ్బారావు భక్తి, సేవ, నిబద్ధతతో శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఆయన జీవితం సమాజ సేవకు అంకితమైందని ముఖ్యంగా ఆలయ నిర్వహణలో నిజాయితీతో, భక్తిశ్రద్ధలతో పని చేసి అందరి మన్ననలను పొందారని తెలిపారు. సుబ్బారావు ఆకస్మిక మరణం కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా ఆలయ భక్తులు స్థానిక ప్రజలకు తీరని లోటని రాజేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
మంగళవారం జనవరి 20, 2026

## భక్త రామదాసు గారి వారసునిగా భక్తి మార్గంలో ప్రజలను నడిపిస్తున్న కంచర్ల. వెంకటరమణ.

**భారతీయ వెలుగు న్యూస్ జనవరి 19**
**బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**

జనవరి 23 నుండి 27 వరకు భక్త రామదాసు గారి 393 వ జయంతి ఉత్సవాలు జరుగుతున్న ఈ సందర్భంలో
భద్రాచలం లో రామాలయం నిర్మించిన భక్త రామదాసు గారి ప్రస్తుత 11వ తరం వారసులైన శ్రీ కంచర్ల వెంకటరమణ గారు తమ వంశ మూలపురుషులైన భక్త రామదాసు గారి బాటలో నడుస్తూ పరమ భాగవతోత్తముడు, భవిష్యత్తు బ్రహ్మ, పరమ శ్రీరామ భక్తుడైన ఆంజనేయ స్వామివారి హనుమాన్ చాలీసా కార్యక్రమం ఒక దీక్షగా హనుమంతునితో అనుసంధానం అయ్యి, ఆయన ఆశీర్వాదం పొంది ఒక శక్తివంతమైన కార్యక్రమముగా నిత్యము మరియు నిష్టగా దీనిని ఉదయం, సాయంత్రం, ముఖ్యంగా మంగళవారం, శనివారం నాడు భక్తులను, ప్రజలను , భక్తి సమూహంగా ఏర్పాటు చేసి ప్రతినిత్యం శ్రీరామ భజనలు, హనుమాన్ చాలీసా పారాయణ చేస్తూ భక్తులతోచేయిస్తూ భక్త రామదాసు గారి నిజమైన





వారసునిగా ప్రఖ్యాతి చెందుతున్నారు. ఈ కార్యక్రమంలోభాగంగా హైదరాబాద్ తూగుంట హనుమాన్ దేవాలయంలోని గర్భగుడిలో హనుమాన్ చాలీసా తాను చేస్తూ,భక్తుల చేత,ప్రజల చేతచేయిస్తూ ఆధ్యాత్మిక సంపదను భక్తులలో పెంపొందించడండం ద్వారా వారికీ సంకటాలు, కష్టాలు తొలగి, బలం, బుద్ధి, జ్ఞానం, సంపదలను, భక్తులకు అందించి, సర్వేజన సుఖినోభవంతు అనువిధముగాప్రజలందరి శ్రేయస్సును కోరుకునే ఒక శక్తివంతమైన కార్యక్రమమును రూపొందించి భక్తులచే సంకల్పం చేయిస్తూ హనుమాన్ చాలీసా జపించడం ద్వారా హనుమంతుని అనుగ్రహం అందరూ పొందే విధంగా భక్తి మార్గంలో తాను నడుస్తూ అందర్నీ నడిపిస్తూ భద్రాచల రామదాసు వంశ పరంపరలో 11వ తరం వారసునిగా వచ్చిన శ్రీ కంచర్ల వెంకటరమణ గారిజీవితం ధన్యమైందని భక్తులు భావిస్తూ, కంచర్ల వెంకటరమణసంపూర్ణఆరోగ్యంతో ఉండాలని ప్రజలను రామ భక్తి వైపు తీసుకొని వెళ్లడంలో సఫలీకృతుడవ్వాలని భక్తులు కోరుతున్నారు.

## మహామండపం పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





**భారతీయ వెలుగు న్యూస్ జనవరి 19**
**రాజన్న సిరిసిల్ల జిల్లా**

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రాజన్న ఆలయంలో నిర్మాణంలో ఉన్న మహామండపం రాఫ్టింగ్ ఫౌండేషన్ పనులను ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పరిశీలించారు ఈ సందర్భంగా జరుగుతున్న పనుల నాణ్యత పురోగతిపై అధికారులతో చర్చించారు నిర్దేశిత గడువులోపు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు ఆలయ అభివృద్ధి పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణం చేసి ప్రారంభించిన సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా విప్ ను అడిగి తెలుసుకున్నారు.

# ,భవిష్యత్తు అంతా డిజిటల్ మీడియాదే

- మెగా డిజిటల్ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన
- తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు- కందుకూరి యాదగిరి

ప్రస్తుతం కొనసాగుతున్న మొబైల్ యుగంలో, అందుబాటులోకి వచ్చిన టెక్నాలజీని అందిపుచ్చుకొని సమాచార రంగంలో ప్రజలకు అత్యంత తక్కువ సమయంలో అత్యంత ఎక్కువ ప్రజలకు చేరువైన డిజిటల్ మీడియానే ప్రజలు ఆదరిస్తున్నారని,భవిష్యత్తు అంతా డిజిటల్ మీడియా దేనని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కందుకూరి యాదగిరి తెలిపారు. హుజూర్నగర్ కు చెందిన జర్నలిస్టు చిలక సైదులు ఆధ్వర్యంలో రూపొందించిన మెగా డిజిటల్



దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను సూర్యాపేట జిల్లా కేంద్రంలో గల కార్యాలయంలో అసోసియేషన్ నాయకులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలంతోపాటు సమాచార వ్యవస్థ అందులో కొనసాగుతున్న జర్నలిస్టులు ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలని సూచించారు. ప్రజల ఆకాంక్షల మేరకు సమాచారం కూడా అందించే విధంగా జర్నలిస్టులు తమ వార్తలను అందించే విధంగా ఉండాలని తెలిపారు. సమాజమంతా కొత్త కొత్త ఆలోచనలతో ముందుకు నడుస్తున్న నేపథ్యంలో తమ ఇంకా పాత పద్ధతుల ద్వారానే ప్రజలకు సమాచారాన్ని అందిస్తాము అని ఆలోచన చేస్తున్న వారు కొత్తగా ఆలోచన చేసి ప్రజల అభిమానాన్ని పొందుకోవాలని సూచించారు. మీడియా రంగంలోకి నూతనంగా వస్తున్న వారిని పాతతరం వారు ప్రోత్సహించి ముందుకు నడిపించాలని కోరారు.సందర్భంగా క్యాలెండర్ రూపొందించిన జర్నలిస్టు చిలక సైదులును అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ దుర్గం బాలు,సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శి తిరుపతి శ్రీనివాస్,సూర్యపేట నియోజకవర్గ అసోసియేషన్ నాయకులు వంశీకృష్ణ శర్మ, కొండ రవి, కుంచం రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## మునిసిపాలిటీలకు సంబంధించిన బిజెపి ముఖ్య నాయకులతో సమావేశం...

**భారతీయ వెలుగు న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

స్థానిక వివేరా హోటల్ నందు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ గారి అధ్యక్షతన నాలుగు మునిసిపాలిటీలకు సంబంధించిన నాయకుల తో సమావేశం నిర్వహించడం జరిగింది నాయకులకు ముఖ్య అతిథి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ మరియు జిల్లా ఇన్చార్జ్ శ్రీ వర్ధన్ రెడ్డి , రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేయడానికి దిశా నిర్దేశం చేశారు .ఈ కార్యక్రమంలో సంసద్ ఖేల్ మహోత్సవం 2026 ముఖ్యఅతిథి చేతుల మీదుగా కేలో ఇండియా టీ షర్టు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, పోతంశెట్టి రవీందర్, పడమటి జగన్మోహన్ రెడ్డి, పడాల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు కాదూరి అచ్చయ్య చంద మహేందర్,



సీనియర్ నాయకులు నల్ల నర్సింగ్ రావు , విజయ భాస్కర్ రెడ్డి, సుర్వి శ్రీనివాస్, రంగారెడ్డి, పంచద్దుల బలరాం, భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్, దయ్యాల కుమార్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## దత్తాత్రయ కాలనీ ప్రజా సమస్యలపై పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**భారతీయ వెలుగు న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి డిసెంబర్ 20**

124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని దత్తాత్రయ కాలనీ లో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి మరియు చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనుల పై డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎమ్.సి అధికారులు మరియు కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా కాలనీలో ఉన్న పెండింగ్ అభివృద్ధి పనులకు సంబంధించిన వినతి పత్రాలను కాలనీ వాసులు కార్పొరేటర్ కి అందించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దత్తాత్రయ కాలనీలో దాదాపు తొంబై శాతం అభివృద్ధి పనులు పూర్తైనట్లు కాలనీ వాసులే చెప్పడం సంతోషంచదగ్గ విషయం అని అన్నారు. డివిజన్ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, దశల వారిగా అభివృద్ధి పనులు చేపడుతామని, కాలనీలో పెండింగ్లో ఉండి అసంపూర్తిగా మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కాలనీ వాసులు తన



దృష్టికి తీసుకువచ్చిన రోడ్లు, డ్రైనేజీ, త్రాగు నీరు, వీధి దీపాలు, పారిశుద్యం వంటి పెండింగ్ ఉన్న సమస్యలను శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరెకపూడి గాంధీ దృష్టికి మరియు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని అన్నారు. అదేవిధంగా కాలనీ వాసులు అందరూ కలిసి కాలనీ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని, కాలనీ వాసులందరి సమిష్టి కృషి తో ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దుతామని కార్పొరేటర్ తెలియచేసారు. కాలనీలోని ఒక గల్లీలో మంజీరా నీటిలో డ్రైనేజీ నీరు కలిసి త్రాగునీరు కలుషితం అవ్వుతుందని కాలనీ మహిళలు సమస్యను కార్పొరేటర్ దృష్టికి తీసుకురగా కార్పొరేటర్ వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించి సమస్యను త్వరలో పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా త్రాగునీరు అందించాలని అన్నారు.
కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, గోపాల్, జగదీష్, సత్యనారాయణ, వెంకటేష్ గౌడ్, వీరేషం, అశోక్, నాగభూషణం, కృపాకర్ గౌడ్, లింగం, సత్తయ్య, ఎమ్.డి మోసిన్, హరి, శ్రీకాంత్, లక్ష్మణ్ రావు, రామకృష్ణ, యాదగిరి.
జి.ఎచ్.ఎమ్.సి అధికారులు వాటర్ వర్క్స్ మేనేజర్ ఝాన్సీ, ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, సూపర్వైజర్ శివ తదితరులు పాల్గొన్నారు.

## శివదీక్ష స్వాములకు అన్న ప్రసాదం

**భారతీయ వెలుగు న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి**

కూకట్పల్లి కెపిహెచ్బి రోడ్ నెంబర్ 3 లో ఉన్న శ్రీ కామాక్ష సమేత ఏకాంబేశ్వర ఆలయంలో కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రత్యేక పూజలు చేశారు. మాఘమాసం మొదటిరోజు శివదీక్ష స్వాములకు అన్నప్రసాద కార్యక్రమం టిఆర్ఎస్ నాయకుడు పులి మురళి సహాయ సహకారాలతో ప్రారంభమైంది. అన్న ప్రసాద కార్యక్రమం సందర్భంగా ఆలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రత్యేక పూజలు చేసి శివదీక్ష భక్తులకు అన్న ప్రసాదం ప్రారంభించారు. ఈ



పూజా కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు , బిల్డర్ పులి మురళి, బిఆర్ఎస్ యువ నాయకులు పాతూరి గోపి సాయి శ్రీనివాస్ రాజేష్ రాయ్ వట్టి ఉపేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి నాగిరెడ్డి శివదీక్ష

## రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహణ

- సురక్షతంగా గమ్యం చేరాలి నినాదంతో ప్రచారం

**చింతపల్లి జనవరి 19 భారతీయ వెలుగున్యూస్**

చింతపల్లి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో 2026 రోడ్డు భద్రతా ప్రచార కార్యక్రమంలో భాగంగా సురక్షతంగా గమ్యం చేరాలి అనే నినాదంతో విస్తృత అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై ముత్యాల రామ్మూర్తి మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. ముఖ్యంగా ద్విచక్ర





వాహనదారులు హెల్మెట్ ధరించడం, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ వినియోగం తప్పనిసరి అని వివరించారు. అతివేగం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం ప్రమాదాలకు ప్రధాన కారణమని, ఒక చిన్న తప్పిదం కుటుంబాలను రోడ్డున పడేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతను తమ వ్యక్తిగత బాధ్యతగా తీసుకుని, తమతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, వాహనదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన పొందారు. ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం కలిగించడమే ఈ

## 48 వ సారి రక్త దానం చేసిన సుల్తానాబాద్ చిన్న బొంకురు వాసి చిరంజీవి అభిమాని

**భారతీయ వెలుగు న్యూస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా జనవరి 19**

పెద్దపల్లి జిల్లా,సుల్తానాబాద్ మండలం చిన్నబొంకురు గ్రామస్తులు,సోషల్ యాక్టివిటీ ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు చిరంజీవి సీనియర్ అభిమాని కరీంనగర్లోని ముకుంద ప్రవేటు ఆసుపత్రి లో డెలివరీ నిమిత్తము అత్యవసర సమయములో మమత మహిళకి ఏ నెగటివ్ అవసరం కాగా రిప్లేస్మెంట్ తన బి పాస్టివ్ రక్తాన్ని 48వ సారి దానం చేసారు. ఈ రక్త దాన కార్యక్రమం లో సోషల్ ఆక్తివేటిస్ ప్రముఖ రక్తదాత గాలిపెల్లి కుమార్ పాల్గొని వరికిల్ల దినేష్ ని అభినందించారు.గత 15 సం" ల గా అత్యవసర సమయంలో రక్త దానం చేసి విలువైన ప్రాణాలను



కాపాడుతున్నందుకు చాలా సంతోషకరం అని దినేష్ హర్షం వ్యక్తం చేశారు. అలాగే ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజు పెళ్లిరోజు మరియు వివిధ శుభకార్యాలు రోజులలో రక్తదానం చేసి విలువైన ప్రాణాలను కాపాడాలని దినేష్ కోరారు.

## బాల్య వివాహాలు -సామాజిక రుగ్మతలు అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ వి రాజు కృష్ణ :

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**భారతీయ వెలుగు న్యూస్ జనవరి 19**

మహబూబాబాద్ పట్టణంలో
బాల్య వివాహాల నిర్మూలనకై జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నిర్వహిస్తున్నటువంటి “బాల్య వివాహ రహిత భారతదేశం” 100 రోజుల విస్తృత ప్రచారంలో భాగంగా మహబూబాబాద్ మండలం పర్వతగిరి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.రాజ్ కృష్ణ మాట్లాడుతూ.. బాల్య





వివాహాలు సాంఘిక దురాచారాలని అన్నారు. 18 ఏళ్లు నిండకుండా అమ్మాయికి 21 ఏళ్ళు నిండకుండా అబ్బాయికి పెళ్లి చేయడం చట్టరీత్యా నేరం అన్నారు. బాల్య వివాహరహిత భారత దేశ లక్ష్య సాధనలో పిల్లలు కూడా భాగస్వాములు కావాలన్నారు. తాము ఎదుర్కొనే సమస్యలే కాకుండా వారి దృష్టికి వచ్చిన బాలల సమస్యలపై ఫిర్యాదు చేయడానికి చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 సంప్రదించాలన్నారు. అనంతరం మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ బాల్యవివాహాల పై రూపొందించినటువంటి లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.


## పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కౌన్సిలింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలి

**- సమస్యలు ఏవైనా పరిష్కారాలు ఆత్మహత్యలు కాదు**

**స.హ చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ**

**భారతీయ వెలుగు న్యూస్ : జనవరి 19 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**

జీవితంలో వచ్చే సమస్యలకు, కష్టాలకు , బాధలకు ఆత్మహత్యలు పరిష్కారం కాదని జీవితంపై ఆశతో జీవించాలని పెద్దపల్లి జిల్లాకు చెందిన సహ చట్టం కార్యకర్తల వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ అన్నారు. గత ఏడాది 2025 వ సంవత్సరంలో జిల్లాలో 381 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని వారికి ఉన్న వివిధ సమస్యల వలన చనిపోవడం పరిష్కారంగా భావిస్తూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ , ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో లేదా ప్రత్యేకంగానైనా ఒక కౌన్సిలింగ్ సెంటర్ ఏర్పాటుచేసి మానసిక వైద్య నిపుణుడి ద్వారా కౌన్సెలింగ్ సేవలు నిర్వహించి మానసికంగా బాధపడే వారికి కష్టాలను ఎదుర్కొని జీవితంపై ఆశ కలిగేలా



మానవ వనరులను కాపాడాలని బొబ్బిలి సత్యనారాయణ సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి.వేణుకి దరఖాస్తు ఇచ్చారు.

# రాష్ట్రప్రజలతో మమేకమై ప్రజాసేవ చేస్తాం,

- అభివృద్ధి ధ్యేయంగా, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది
- తెలంగాణరాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద,రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు





**భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 19, 2026: తెలంగాణ**

రాష్ట్రంలో ప్రజలతో మమేకమై రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. సోమవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో చేపట్టిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ లతో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకానంద, మాట్లాడుతూ ప్రజలతో మమేకమై ప్రజా సేవ చేస్తున్నామని, ప్రజల సంక్షమం, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తున్నామని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో 47 కోట్ల 11 లక్షల రూపాయలతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను మంజూరు చేసి నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. వృత్తి విద్యా కోర్సులలో నైపుణ్య శిక్షణను అందించి యువతకు ఉపాధి కల్పించడం కొరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో 40 కోట్ల రూపాయలతో అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టడం జరిగిందని, సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా అందని రేషన్ కార్డులను అర్హులకు అందించి ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ సోమనపల్లి ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టి కొనసాగుతున్నాయని తెలిపారు. విదేశీ విద్యను అభ్యసించే విద్యార్థులకు విదేశీ విద్యా పథకం ద్వారా 20 లక్షల రూపాయలను అందించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ ప్రాంత ప్రజల సంక్షమం కోసం 100 పడకలతో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఈ ప్రాంతంలోని కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం డయాలసిస్ సెంటర్ ఏర్పాటుచేసి సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల రూపాయల పరిమితికి పెంచడంతో పాటు అర్హులైన బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం జరుగుతుందని తెలిపారు. జైపూర్ పవర్ ప్లాంట్ ను విస్తరిస్తూ మరొక ప్లాంట్ నిర్మాణం చేపట్టడం జరిగిందని, తద్వారా ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు 9 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించడం జరుగుతుందని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు అన్ని రంగాలలో రాణించేందుకు ఆర్థిక చేయూత అందించి ప్రోత్సహించడం జరుగుతుందని, క్యాంటీన్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫాములు తయారు చేయడం, ఇతర వ్యాపారాలను నిర్వహించే విధంగా తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ లో మహిళా సంఘాలకు పెట్రోల్ బంకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంతంలో ఇసుక మాఫియా పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వ మన ఇసుక వాహనం ద్వారా తక్కువ ధరకు వినియోగదారులకు ఇసుకను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అమృత్ పథకం క్రింద చెన్నూర్ మున్సిపాలిటీ కి 30 కోట్ల రూపాయలు మంజూరు చేసి నీటి ట్యాంకులు, పైప్ లైన్ల నిర్మాణం చేపట్టి ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని నిరంతరం అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని తెలిపారు. ఉమ్మడిజిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, మాట్లాడుతూ ఎంతో మంది తెలంగాణ ప్రజల ప్రాణ త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజల సంక్షమం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. రైతు సంక్షమంలో భాగంగా దాదాపు 20 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందని, రైతు భరోసా, రైతు భీమా పకడ్బందీగా అమలు చేయడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, ప్రజల సంక్షమం దిశగా కృషి చేస్తామని తెలిపారు. అర్హులైన పేదలకు రేషన్ కార్డులు అందించి సన్న బియ్యం ప్రతినెల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజా సంక్షమం దిశగా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. మంచిర్యాజిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ చెన్నూరు పట్టణంలో ప్రభుత్వం చేపట్టిన అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ ద్వారా సమీప ప్రాంతాలలోని నిరుద్యోగ యువతకు అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ అందించి స్వయం ఉపాధి పొందేలా తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పనులను వేగవంతం చేసి వచ్చే విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు తీసుకునే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆదాయం చేకూరేలా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.. మహిళల సంక్షమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డుల జారీ వంటి అనేక కార్యక్రమాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు.అనంతరం చెన్నూర్ పరిధిలోని 214 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 76 లక్షల 65 వేల 430 రూపాయల చెక్కును అందజేశారు. చెన్నూర్ పట్టణంలోని 16వ వార్డు కొత్తగూడెం కాలనీలో 50 లక్షల రూపాయల సి. ఎస్. ఆర్. నిధులతో ముదిరాజ్ భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. 8వ వార్డులో 1 కోటి 40 లక్షల రూపాయల డి ఎం ఎఫ్ టి నిధులతో బైపాస్ సి సి రోడ్డు నిర్మాణం, 9వ వార్డులో 18 లక్షల 50 వేల రూపాయలతో సి సి రోడ్డు పనులు, 15వ వార్డులో 20 లక్షల రూపాయల ఎస్ బి ఎం నిధులతో నూతన ఆస్పిరేషన్ టాయిలెట్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్వరాజ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పరిపాలన సాగించాలి,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,





**భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 19, 2026:**

గ్రామ స్వరాజ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు పరిపాలన సాగించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్లా లో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో నూతన సర్పంచ్ లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేస్తూ పంచాయతీ వ్యవస్థను మరింత సమర్ధవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రజల ఆశయాలను నెరవేర్చే బాధ్యత సర్పంచ్ లదే అని, ప్రభుత్వ పథకాలు, ఆర్థిక వ్యవస్థ, పాలన విధానాలు, నిబంధనలు, నిర్వహణ అంశాలలో పూర్తి పరిజ్ఞానం కలిగి ఉండడం అవసరమని తెలిపారు. శిక్షణలో గ్రామ పంచాయతీ విధులు, అధికారాలు, గ్రామ అభివృద్ధి ప్రణాళిక తయారీ విధానం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు -- అమలు విధానం, ఆర్థిక నిర్వహణ, బడ్జెట్ తయారీ, ఖాతాల నిర్వహణ, గ్రామ పంచాయతీ రికార్డులు, రిజిస్టర్లు, డిజిటల్ సర్వీసులు, ప్రజాసేవలో పారదర్శకత, బాధ్య, మహిళా సాధికారత, సామాజిక న్యాయం, సమానత్వం, స్వచ్ఛ భారత్, హరిత హారం, పరిశుభ్రత కార్యక్రమాలు, ప్రజలతో సంబంధాలు -- వినతులు, ఫిర్యాదుల పరిష్కారం, గ్రామస్థాయిలో నాయకత్వ లక్షణాలు వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. గ్రామస్థాయిలో పరిపాలన సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన నైపుణ్యం, జ్ఞానం అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పాలనలో నూతన దృక్పథంతో ముందుకు సాగేందుకు శిక్షణ తోడ్పడుతుందని, సంబంధిత మండలాలకు చెందిన సర్పంచ్ లు నిర్ణీత తేదీ, సమయం, స్థలం లో తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమం గ్రామాభివృద్ధికి అత్యంత కీలకమైనదని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్, చెన్నూర్, హాజీపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మోహన్, సాయి వెంకట రెడ్డి, మండల పంచాయతీ అధికారులు శ్రీపతి బాపురావు, అనిల్, శ్రీనివాస్, పి. వెంకటేష్, మహేష్, పంచాయితీ కార్యదర్శులు, డి. పి. ఎం. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట మున్సిపాలిటీలో అభివృద్ధి పరుగులు..

- ఒకే రోజు 9.52 కోట్ల వ్యయం తో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మురళీ నాయక్ ,డీసీసీ అధ్యక్షరాలు ఉమా నాయక్ శంకుస్థాపన..
- రికార్డు సృష్టించిన ఎమ్మెల్యే మురళీ నాయక్..
- అభివృద్ధికి కేరాఫ్ కాంగ్రెస్..



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి భారతీయ వెలుగు న్యూస్ జనవరి 19**

మానుకోట మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పరుగులు పెట్టనుంది. ఒకే రోజు రూ.9.50 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి ఎమ్మెల్యే మురళీ నాయక్ రికార్డు సృష్టించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మానుకోట పట్టణం అభివృద్ధిలో దూసుకుపోతోందని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీటి సరఫరా, మౌలిక వసతుల అభివృద్ధి లక్ష్యంగా చేపట్టిన పలు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ, మానుకోటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ, కేటాయించిన ప్రతి రూపాయిని ప్రజల మేలు కోసం వినియోగిస్తామని హామీ ఇచ్చారు. గత 10 ఏండ్ల లలో రోడ్డు ,కాలువలు కూడా మున్సిపల్ పరిధిలో వేయలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని,బీఆర్ ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లో లేరని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# వడ్డీ లేని రుణాల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి,





- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లుభట్టి విక్రమార్క ,

**భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 19, 2026:**

మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక పథకాల ద్వారా చేయూత అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో వడ్డీ లేని రుణాల పథకంలో భాగంగా పట్టణ మహిళా సంఘాల సభ్యులకు రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సి ఈ ఓ దివ్య దేవరాజన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, మెప్మా అధికారులు, బ్యాంకు అధికారులతో వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క, మాట్లాడుతూ పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, అర్హులైన స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మహిళ సంఘాలలో సభ్యులుగా లేని వారిని రేషన్ కార్డు ఆధారంగా గుర్తించాలని, పంపిణీ కార్యక్రమంలో రద్దీ లేకుండా చూడాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ చేపడతామని, అధికారుల సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాలుగో మహాసభ ను విజయవంతం చేయండి...

- పాల్వాయి జానయ్య జిల్లా కమిటీ కన్వీనర్



**జనవరి 20 భారతీయ వెలుగు న్యూస్ తుంగతుర్తి**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో జరిగిన టిడబ్ల్యూ జేఎఫ్ సూర్యాపేట జిల్లా అడ హక్ కమిటీ ఆధ్వర్యంలో ముమ్మరంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తుంగతుర్తి మండలానికి విచ్చేసిన జిల్లా కమిటీ కన్వీనర్ పాల్వాయి జానయ్య మాట్లాడుతూ.......... సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా టి డబ్ల్యూ జేఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. అదేవిధంగా ఈనెల 23న జరగబోయే సూర్యాపేట జిల్లా నాలుగో మహాసభను జర్నలిస్టులందరూ విజయవంతం చేయాలని కోరారు. అంతేకాకుండా జర్నలిస్టులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించాలని సూచించారు. అదేవిధంగా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు , హెల్త్ కార్డుల మంజూరి విషయంలో ప్రభుత్వం తక్షణమే చర్య తీసుకోవలసినదిగా కోరారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా ఉంటున్న వర్కింగ్ జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసుల ను వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో...... సూర్యాపేట జిల్లా అడ హాక్ కమిటీ సభ్యులు మూషం హరిప్రసాద్, లింగాల సాయిబాబు గౌడ్ , శ్రీరాముల కృష్ణ, వంగాల వెంకన్న, తుంగతుర్తి మండల విలేకరులు ఎండి నజీర్, ఓరుగంటి శ్రీనివాస్, గుండ గాని రామకృష్ణ , తడకమల్ల సురేష్ , తడకమల్ల రమేష్, షేక్ జానీ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కవ్వాల్ పులుల అభయారణ్యం లోనీ జన్నారం డివిజన్లో జాతీయ పులుల గణన ప్రారంభం





**ఖానాపూర్ నియోజకవర్గం భారతీయ వెలుగు న్యూస్ జనవరి 19**

కవాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో తేది: 20-01-2026 నుండి 25-01-2026 వరకు (మొత్తం 06 రోజులు) జన్నారం అటవీ డివిజన్ పరిధిలోని ఇంధన్ పెల్లి, జన్నారం, తాళ్ళపేట గల మొత్తం నలభై (40) -2026 అఖిలభారత పులుల గణన నిర్వహించబడనుంది.అని జన్నారం ఎఫ్డిఓ రామ్మోహన్రావు తెలిపారు. జన్నారం అటవీ డివిజన్లు పరిధిలో గల

ఆటవీ రేంజీలు:

1. ఇందనపల్లి
2. జన్నారం
3. తాళ్లపేట

ఈ అఖిల భారత పులుల గణన 2026 కార్యక్రమంలో సంబంధిత అటవీ సిబ్బంది అయిన అటవీ రేంజ్ అధికారులు. ఎఫ్ ఆర్ వో లు ఉప అటవీ రేంజ్ అధికారులు, డిప్యూటీ రేంజ్ అధికారులు, అటవీ సెక్షన్ అధికారులు ఎఫ్ ఎస్ ఓ లు, అటవీ బీట్ అధికారులు ఎఫ్ బి ఓ లు, అనిమల్ టైగర్ ట్రాకర్లు వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది.

ఇందులో భాగంగా పులుల గణనతో పాటు ఇతర మాంసాహార జంతువులు, శాఖాహార జంతువుల గణన, చెట్లు, పొదలు, గుల్మాలు, గడ్డి జాతుల వివరాలను నమోదు చేస్తారు. మరియు శాఖాహార జంతువులైన జింకలు, దుప్పులను 2 కిలో మీటర్ల సరళ రేఖీయంగా 3 రోజుల్లో 6 సార్లు 12 కిలోమీటర్లు నడిచి లెక్కిస్తారు. మాంసాహార జంతువులను ప్రతీ బీటులో 15 కిలోమీటర్లు నడిచి వాటి పాద ముద్రలు, సులాన్ని గుర్తించడం ద్వారా వాటి ఉనికిని, సంఖ్యను రికార్డు చేస్తారు. రాబందులు, ఇతర పక్ష జాతులను కూడా గుర్తిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ నగరం సహా వివిధ నగరాలు ప్రాంతాల నుండి వచ్చిన పర్యావరణ వన్యప్రాణి ప్రేమికులు స్వచ్ఛంద వాలంటీర్లుగా పాల్గొనుచున్నారు. వారిని అవసరానుసారం వివిధ రేంజీలకు కేటాయించడం జరిగిందని ఎఫ్డిఓ రామ్మోహన్ రావు తెలిపారు.

# పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో మహిళా శక్తి సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఎమ్మెల్యే కూనంనేని

**భారతీయ వెలుగు న్యూస్ జనవరి:19**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా కొత్తగూడెం క్లబ్ వేదికగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 864 మహిళా శక్తి సంఘాలకు 2,88,35,977 రూపాయల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



Publishers Gunnala lavanya Printers VASISTA PRINTERS Pothuganti Rajanna, 18-97#306, 3rd Floor, Rajini gandha Complex , kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Aditar Gunnala Anilreddy Phone 9642844456, 9705043131